Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విజయవాడ VIJAYAWADA | సంపుటి : 14 Vol.No : 14 | సంచిక : 298 Issue No : 298 | బుధవారం Wednesday | మార్చి 25, 2026 25 MARCH 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## మిట్టల్ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్రకు వరం

- ఇక్కడి పారిశ్రామిక అభివృద్ధిలో కీలకం
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

న్యూఢిల్లీ : అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ఏపీ పారిశ్రామిక రంగంలో చారిత్రాత్మక ఘట్టమని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర తలరాతను మార్చనున్న మెగా స్టీల్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఇదని పేర్కొన్నారు.దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌గా ఏపీ ప్రాజెక్ట్ రికార్డు సృష్టించనుందని తెలిపారు.

- మిగతా 2లో..

# విద్యుత్ భారం కాకుడదు..



### విద్యుత్ సంస్థల రుణాలు తీరేలా ప్రణాళిక

- ఆవిష్కరణల కోసం ఇంక్యుబేషన్ ఫండ్
- ప్రజలపై విద్యుత్ భారం తగ్గేలా సంస్కరణలు
- విద్యుత్ కొనుగోలు ధర యూనిట్ రూ. 4కు తగ్గాలి
- పీఎం సూర్య ఘర్ పథకం మరింత చేరువవ్వాలి
- విద్యుత్ సంస్థల సమర్థ నిర్వహణతో రూ. 339 కోట్లు ఆదా
- విద్యుత్ శాఖ పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : విద్యుత్ కొనుగోలు ఛార్జీలను తగ్గించే అంశంపై అధికారులు పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఇప్పటికే ఈ దిశగా చేపడుతున్న చర్యలను మరింత ముమ్మరం చేయాలన్నారు. ప్రభుత్వం చేపట్టే విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్ కు రూ. 4కు తగ్గించటంతో పాటు ప్రజలపై భారం వేయకుండా విద్యుత్ సంస్థల రుణాలు తీర్చేందుకు కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో జరిగిన విద్యుత్ శాఖ సమీక్షలో సీఎం కీలక సూచనలు చేశారు. 2028-29 నాటికి విద్యుత్ కొనుగోళ్ల ఖర్చును తగ్గించేందుకు చేపట్టిన ప్రణాళికలను విద్యుత్ శాఖ అధికారులు సీఎం చంద్రబాబు ముందుంచారు.

2 పేజీలో..

విద్యుత్ రంగంలోని వివిధ విభాగాల ద్వారా సంస్కరణలు చేపడితే మొత్తంగా యూనిట్ కు రూ.1.32 చొప్పున విద్యుత్ కొనుగోలు భారాన్ని తగ్గించవచ్చని సీఎంకు వివరించారు. 2028-29 నాటికి యూనిట్ కొనుగోలు ధరను రూ.4.10కు తెచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు వివరించారు. రూ.4కు ఈ కొనుగోలు ధరను తగ్గించేలా చూడాలని సీఎం ఆదేశించారు. నూతన టెక్నాలజీని, ఇన్నోవేషన్లను వినియోగించుకుని విద్యుత్ పొదుపు చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. విద్యుత్ సంస్థల సమర్థ నిర్వహణతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సుమారు రూ.339 కోట్ల మేర ఆదా చేశామని...

## పశ్చిమాసియా ఘర్షణలు

### చర్చల ద్వారా శాంతి నెలకొల్పాలి : మోడీ



న్యూఢిల్లీ : పశ్చిమాసియా ఘర్షణలు వాణిజ్యానికి, ఇంధన సరఫరాలకు అంతరాయం కలిగిస్తుంది. ఈ నేపథ్యంలో గల్ఫ్‌లోని లక్షలాది మంది భారతీయుల భద్రత నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా శాంతి, సంభాషణలను ప్రోత్సహించేందుకు ఐక్యంగా గళం విప్పాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు.

పశ్చిమాసియా పరిస్థితులపై నేడు ప్రధాని మోడీ రాజ్యసభలో మాట్లాడుతూ.. పశ్చిమాసియాలో యుద్ధం మొదలై.. మూడు వారాలు దాటింది. ఈ యుద్ధం వల్ల తీవ్రమైన ఇంధన సంక్షోభం ఏర్పడింది. భారతదేశానికి కూడా ఈ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. యుద్ధం మన వాణిజ్య మార్గాలపై ప్రభావం చూపింది. పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఎరువుల సాధారణ సరఫరాకు అంతరాయమేర్పడింది అని అన్నారు. కాగా, సుమారు కోటిమంది గల్ఫ్ దేశాలలో నివసిస్తూ పనిచేస్తున్నారు.


2 పేజీలో..



### ఇది ప్రమాదమా...కుట్రనా..

## నిప్పుపై నిగ్గు తేల్చండి

- పనులు వేగంగా జరుగుతున్న వేళ వరుస ఘటనలేంటి..
- కారణాలు వెలికి తీయండి
- ముఖ్యమంత్రి చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి: రాజధాని అమరావతిలో నిప్పుపై నిగ్గు తేల్చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాద ఘటనలు నిజంగా ప్రమాదాలా, లేక దాని వెనుక కుట్ర కోణం ఉందా అనేది వెలికి తీయాలని సిఎం ఆదేశించారు. వరుస ఘటనలు, అవి జరుగుతున్న తీరు చూస్తుంటే కుట్ర కోణం ఉందనే అనుమానం వస్తోందని..

2 పేజీలో..



### వరుసగా ఐదవసారి జెడి(యు) అధ్యక్షుడిగా

## నితీష్ కుమార్

పాట్నా : బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జెడి(యు) అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జెడి(యు) అధ్యక్షుడిగా నితీష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికవడం వరుసగా ఇది ఐదవసారి. ఈ వివరాలను రాజ్యసభ మాజీ ఎంపి, రిటర్నింగ్ అధికారి అనిల్ ప్రసాద్ హెగ్డే మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్ ఝా, కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్‌సింగ్ అలియాస్ లలన్ సింగ్‌లు నితీష్‌కు ఎన్నిక ధ్రువ పత్రాన్ని అందించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నితీష్ కుమార్ రాజ్యసభకు ఎన్నికైన సంగతి తెలిసిందే.

## అమరావతిలో వరుస అగ్నిప్రమాదాలు

### కుట్రకోణంపై దర్యాప్తు : హోంమంత్రి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రాజధాని అమరావతిపై ఎవరు కుట్రలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. అమరావతిలో వరుసగా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోవడం.. అది కూడా ఒకే తరహాలో జరుగుతుండటంపై విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. మంగళవారం రాజధాని అమరావతిలో మంత్రి అనిత విలేకర్లతో మాట్లాడుతూ.. అమరావతిలోని రాయపూడి సమీపంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శుల బంగ్లాల వద్ద గత అర్ధరాత్రి జరిగిన భారీ అగ్నిప్రమాదాన్ని.. ఐదు అగ్నిమాపక శకటాలతో చాలా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చినట్లు వివరించారు.



అమరావతిలో ఇటీవల జిల్లా కలెక్టర్ల సదస్సు నిర్వహించారన్నారు. ఆ రోజు సైతం జరిగిన అగ్నిప్రమాదం కూడా ఉద్దేశపూర్వకంగా జరిగిందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. అమరావతి ప్రాంతంలో గత కొద్ది రోజులుగా వర్షం కురిసినందున ఈ తరహా ఘటనలు జరగటానికి అవకాశాలు చాలా స్వల్పమని మంత్రి అనిత అభిప్రాయపడ్డారు.

2 లో



### కొండంత రాగం తీసి కూసింత

## పాట పాడినట్లుగా ఈ జాబ్ క్యాలెండర్ ఉంది

### ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నాడు విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కొండంత రాగం తీసి కూసింత పాట పాడినట్లుగా ఈ క్యాలెండర్ ఉందని, ఇది యువతను మోసం చేయడమేనని ఆమె ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను నిరాశపరిచారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.80 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే, కేవలం 10 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం యువతకు అన్యాయం చేయడమేనని షర్మిల పేర్కొన్నారు.

- మిగతా 2లో..

## ప్రతీ ఇంటికీ సురక్షిత తాగునీరు



### ప్రాజెక్టు అమలు, నిర్వహణపై కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఒప్పందం

- గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థ బలోపేతం అవుతుందన్న సీఎం చంద్రబాబు
- మహిళల నీటి కష్టాలు తీరతాయన్న కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్
- జేజేఎం 2.0 ఒప్పంద కార్యక్రమంలోవర్చువల్ గా పాల్గొన్న ముఖ్యమంత్రి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : హర్ ఘర్ జల్ కార్యక్రమంలో భాగంగా ప్రతీ పల్లెకు, ప్రతీ ఇంటికీ సురక్షిత తాగునీటిని నిరంతరాయంగా అందించే లక్ష్యంతో పనిచేస్తున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. జల్ జీవన్ మిషన్ 2.0 కింద 2028 నాటికి రాష్ట్రంలోని ప్రతీ ఇంటికీ తాగునీటి కుళాయి లక్ష్యాన్ని సాకారం చేస్తామని ఆయన వెల్లడించారు.

2 పేజీలో..

## గడువులోగా పనులు పూర్తి

- జలవనరులశాఖ అధికారులకు మంత్రి నిమ్మల ఆదేశం
- సీజన్‌లోపే అనకాపల్లికి నీరు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : జలవనరులకు సంబంధించిన పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు.

2 లో..



## రికార్డు స్థాయిలో చికెన్ ధరలు..!

### మాంసప్రియులకు భారీ షాక్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండుతోన్న వేళ..మాంసప్రియులకు భారీ షాక్ తగిలింది. చికెన్ ధరలు రికార్డు స్థాయికి చేరింది. అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణలో గత కొన్ని రోజులుగా చికెన్ రేట్లు సామాన్యులకు అందనంత ఎత్తుకు చేరుకున్నాయి. మార్చి 24, 2026 నాటి తాజా నివేదికల ప్రకారం.... ఉత్పత్తి తగ్గడం, డిమాండ్ పెరగడం వల్ల మార్కెట్లో కోడి మాంసం ధరలు పెరిగాయి. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, గ్యాస్ ధరల పెరుగుదలతో సతమతమవుతున్న సామాన్య ప్రజలకు చికెన్ భారం మరింత ఆందోళన కలిగిస్తోంది.

భాగ్యనగరంలో..భాగ్యనగరం హైదరాబాద్‌లో చికెన్ ధరలు ప్రస్తుతం పీక్ స్టేజ్‌లో ఉన్నాయి. ఇక్కడ లైవ్ కోడి కిలో రూ.230 నుంచి రూ.250 వరకు పలుకుతుండగా, స్కిన్‌తో కూడిన చికెన్ రూ.340 నుంచి రూ.360 కి చేరింది. ఇక స్కిన్‌లెస్ చికెన్ ప్రియులు కిలోకు రూ.360 నుంచి రూ.380 వరకు చెల్లించాల్సి వస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో కూడా పరిస్థితి దాదాపు ఇలాగే ఉంది. అక్కడ స్కిన్‌లెస్ చికెన్ ధర రూ.400 మార్కును తాకుతోంది. విశాఖపట్నం, వరంగల్ వంటి నగరాల్లో కూడా చికెన్ రేట్లు సగటున రూ.350 పైనే ఉన్నాయి.

2 పేజీలో..

## సంపాదకీయం

### సీట్లు పెరిగితే రాజకీయ
# పార్టీలకు పండగే !

రాజకీయ పార్టీలు కోరుకున్నట్లు గానేడిలీ మిటేషన్‌కు రంగం సిద్ధం అవుతోంది. దీంతో పార్లమెంట్ సీట్లు, అసెంబ్లీ సీట్లు పెరగడం ద్వారా రాజకీయ పార్టీలకు బహుళ ప్రయోజనం కలుగనుంది. ఆయా పార్టీలకు మరికొందరు ఎంపిలు, ఎమ్మెల్యేలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే పునర్విభజన జరితే బాగా ఆనందించేది రాజకీయ పార్టీలు తప్ప ప్రజలు కాదు. ఈ విభజన ద్వారా సీట్లు పెకిగితే ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రాజకీయ నాయకుల్లో రిజర్వేషన్లు పెట్టాలి. గతంలో ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన వారు మరోమారు ఆ పదవులకు అనర్హులుగా ప్రకటించాలి. ఈ బిల్లులో అలాటి ప్రతిపాదన ఏదైనా పెడితే మంచిది. కేవలం రెండు టర్మ్‌లే పదవి అన్న రూల్ రావాలి. కానీ ఈ చట్టం తెస్తున్నవారు, తేవాలని కోరుకుంటున్న వారంతా పదవులకు అతుక్కుపోయిన వారే. అందువల్ల ఇప్పట్లో ఇది సాధ్యం కాదు. ఎంపిలు, ఎమ్మెల్యేలు పెరిగితే దేశం మీద మరింత ఆర్థిక భారం పడనుంది. వారి జీతభత్యాలు, పెన్షన్లు తడిసి మోపెడు అవుతాయి. ఇదంతా ప్రజలు కట్టే పన్నలనుంచే చెల్లిస్తారు. కనీసం ప్రజాప్రతినిధులకు జీతభత్యాలు, పెన్షన్లు లేకుండా చేసినా మంచిదే. రెండేసి పెనషన్లు ముందుగా ఎత్తేయాలి. అదికూడా చేస్తారని అనుకోవడానికి లేదు. దేశం ఏమయినా ఫర్వాలేదు..వీరికి జీతాలు, పెన్షన్లు రావాల్సిందే. అయితే మహిళా రిజర్వేషన్ల వల్ల వారి సీట్లు పెరగడం, వారి ప్ఆరతినిధ్యం పెరగడం ఒక్కటే ఆనందించదగ్గ విషయం. ఇకపోతే దేశంలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనను 2011 జనాభా లెక్కల ఆధారంగా జరిపించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే.. లోక్‌సభలో, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం కోటా కల్పించే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని కూడా 2011 జనాభా లెక్కల ఆధారంగా అమలు చేసేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే ఈ మేరకు రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ఈ బిల్లుల ఆమోదం కోసం శని, ఆదివారాలు కూడా పార్లమెంట్ సమావేశాలు జరిపించాలని, అవసరమైతే సమావేశాలను ఏప్రిల్ 2 నుంచి మరో వారం వరకు పొడిగించాలని ప్రభుత్వం భావిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపును వ్యతిరేకించడంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీని ప్రకారం ప్రతి రాష్ట్రంలోనూ ఇప్పుడున్న నియోజకవర్గాల్లో 50 శాతం అదనంగా నియోజకవర్గాలు చేరే అవకాశాలున్నాయి. ఫలితంగా లోక్‌సభ సభ్యుల సంఖ్య 816కు చేరే అవకాశం ఉంది. 816 సీట్లయితే.. అందులో 273 సీట్లు మహిళలకు రిజర్వు అవుతాయి. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. తెలంగాణలో లోక్‌సభ సీట్లు 25 లేదా 26కు, అసెంబ్లీ సీట్లు 178 లేదా 179కి పెరిగే అవకాశాలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఉన్న 25 నుంచి 37-38కి, అసెంబ్లీ సీట్లు 262-263కు పెరగొచ్చు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దీనిపై తెలుగుదేశం, బిజూ జనతాదళ్, వైసీపీ, శివసేన (యూబీటీ), మజ్లిస్ తదితర పార్టీలతో చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో డిలిమిటేషన్ కూడా ఉంది. తెలుగు రాష్ట్రాల రాజకీయ నేతలు ఎంతో కాలంగా డీలిమిటేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజన, సీట్ల పెంపు అన్నీ కూడా 2029 సాధారణ ఎన్నికల నుండి అమలులోకి రానున్నాయి. ఈ పరిణామంతో ఇరు రాష్ట్రాల్లోని ప్రధాన రాజకీయ పార్టీల్లో నూతనోత్సాహం నెలకొంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అప్పడే లెక్కలు వేసుకుంటున్నారు. నాయకులు కూడా ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటారు. బిజెపి కూడా యా రాష్ట్రాల్లో సీట్లు పెరగాలని, తమ ప్రాతినిధ్యం కూడా పెరగాలని కోరుకుంటోంది. ఇటీవల ఢిల్లీలో కేంద్ర మంత్రులు అమిత్ షా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘవాల్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా లోక్‌సభ మరియు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను 50 శాతం మేర పెంచాలని కేంద్రం భావిస్తోంది. దీనికి సంబంధించిన బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టేలా పావులు కదుపుతోంది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా లోక్‌సభ స్థానాలు 543 నుండి 816కి పెరుగుతాయి. అన్ని రాష్ట్రాల్లోని మొత్తం అసెంబ్లీ స్థానాలు 4,123 నుండి 6,185కి చేరుతాయి. ఇకప ఎపిలో ప్రస్తుతం ఉన్న 175 నుండి 263కి పెరుగుతాయి.ప్రస్తుతం ఉన్న 25 ఎంపి స్థానాలు 38కి పెరుగుతాయి. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 119 నుండి 179కి పెరుగుతాయి. లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఉన్న 17 నుండి 26కి పెరుగుతాయి. నియోజకవర్గాల పునర్విభజనకు 2011 లేదా 2027 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకునే అవకాశం ఉంది. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశవ్యాప్తంగా జనగణన ప్రక్రియ పూర్తి కానుంది. ఆ నివేదిక రాగానే పునర్విభజన పనులను వేగవంతం చేయాలని అధికారులు భావిస్తున్నారు. సాధారణంగా జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల పెంపులో అన్యాయం జరుగుతుందనే ఆందోళన ఉంది. అయితే, అన్ని రాష్ట్రాల్లోనూ సమానంగా 50 శాతం సీట్లు పెంచడం ద్వారా ఈ వ్యత్యాసాన్ని తగ్గించవచ్చని కేంద్రం అంచనా వేస్తోంది. ఈ ప్రతిపాదనపై ప్రతిపక్ష కాంగ్రెస్ మరియు ఇతర మిత్రపక్షాల స్పందన ఎలా ఉంటుందనేది ఇప్పడు ఆసక్తికరంగా మారింది. అయితే పెంపుదల అందరూ కోరుకుంటున్నదే కనుక ఇందులో ఏకాభిప్రాయం తప్పకుండా వస్తుంది. మిగా విషయాల్లో కానరాదు.

## మిట్టల్ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్రకు వరం

ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. లక్షలాదిమందికి పైగా నిరుద్యోగులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనుందని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. ఏటా 17 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ ముందుకు సాగనుందని వివరించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఈ ప్రాజెక్ట్ కీలక మైలురాయని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషితో ఈ భారీ ప్రాజెక్ట్ సాకారమైందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఆర్సెలార్ మిట్టల్ - నిప్పన్ స్టీల్ ఇండియా ప్లాంట్ ఇంజిన్‌గా మారనుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## అమరావతిలో వరుస అగ్నిప్రమాదాలు




రిళిమవారం అనకాపల్లి జిల్లాలో ఆర్సెల్లార్ మిట్టల్ ఉక్కు పరిశ్రమకు భూమి పూజ ఘనంగా జరిగిందని.. దీన్ని చూసి ఓర్వలేక రాజధానిలో పైపులకు నిప్పు పెట్టారా? అనే అనుమానాలు రేకెత్తుతున్నాయని మంత్రి అనిత సందేహం వ్యక్తం చేశారు. గతంలో రాజధాని అమరావతి నిర్మాణాన్ని ఓర్వలేక అరటితోటకు నిప్పు పెట్టిన ఉదాహరణలు ఉన్నాయని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఈ ప్రమాదంపై పోలీసు శాఖ అన్ని కోణాల్లో విచారణ చేస్తోందని మంత్రి అనిత వివరించారు.


## కొండంత రాగం తీసి కూసింత పాట పాడినట్లుగా ఈ జాబ్ క్యాలెండర్ ఉంది

ప్రభుత్వం విడుదల చేసిన క్యాలెండర్ చూసి అంతా తుస్సుమనిపించిందని వ్యాఖ్యానించారు.ఈ నేపథ్యంలో, రాష్ట్రంలోని ఉద్యోగాల భర్తీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. వాస్తవ ఖాళీలు ఎన్ని, వాటిని ఎప్పటిలోగా భర్తీ చేస్తారో స్పష్టత ఇవ్వాలని కోరారు. దీంతోపాటు, గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల వయోపరిమితిని 47 ఏళ్లకు పెంచాలని కూడా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ భారం కాకుడదు...

మొదటి పేజీ తరువాయి

ఈ తరహా పొదుపు చర్యలను మరింతగా తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...”
ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలను తెచ్చాం. దీని ఫలితాలు ప్రజలకు అందుతున్నాయి. ప్రజలకు మేలు చేయడానికి రిస్క్ తీసుకుని మరీ విద్యుత్ సంస్కరణలు అమలు చేశాం. ఎనర్జీ ఆడిటింగ్ అనే విధానాన్ని ఉమ్మడి రాష్ట్రంలోనే దేశంలో తొలిసారిగా చేపట్టాం. ఇప్పుడు విద్యుత్ రంగంలో అనేక మార్పులు వస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ వైపు అడుగులు పడుతున్నాయి. రాబోయే రోజుల్లో ఎనర్జీ రంగం గేమ్ ఛేంజర్ కానుంది. తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి, పర్యావరణ హిత విద్యుత్ ఉత్పత్తి వంటి అంశాలపై ప్రపంచ దేశాలు మొగ్గు చూపుతున్నాయి. వీటిని రాష్ట్ర ప్రభుత్వం అందిపుచ్చుకుంది కాబట్టే కీలకమైన పరిశ్రమలు ఏపీకి వచ్చాయి. గూగుల్ వంటి సంస్థలు డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాయి. రాష్ట్రంలో



సోలార్ రూఫ్ టాప్ ద్వారా విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి పెట్టాలి. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలి. వ్యవసాయ పంపు సెట్లకు పీఎం కుసుమ్ పథకం వినియోగించుకునేలా రైతుల్లో అవగాహన కల్పించాలి. సోలార్ విద్యుత్ ఉత్పత్తి విషయంలో దక్షిణ భారత దేశంలో ఏపీనే ముందు వరుసలో ఉంది. దేశంలోనే మొదటి స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాలి. వీటితో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు, విండ్ ఎనర్జీ ప్రాజెక్టులు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం వంటి వాటిని ఇంటిగ్రేట్ చేసుకోవాలి.”అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఎనర్జీ యూనివర్శిటీని ఏర్పాటు చేయండి**

“ఎనర్జీ రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండండి. ఇతర దేశాల్లో విద్యుత్ రంగంలో జరుగుతున్న పరిణామాల్ని అధ్యయనం చేయండి. టెక్నాలజీని అందిపుచ్చుకునేలా ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. విద్యుత్ రంగంలోని టెక్నాలజీలను.. ఇన్నోవేషన్లను ప్రోత్సహించేలా ఎనర్జీ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలి. విద్యుత్ రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించాలి. మంచి ఆలోచనలతో వచ్చే స్టార్టప్ కంపెనీలకు అవసరమైన మేరకు మార్జిన్ మనీ సమకూర్చేలా విద్యుత్ సంస్థలు చర్యలు తీసుకోవాలి. దీని కోసం ప్రత్యేకంగా ఇంక్యుబేషన్ ఫండ్ ఏర్పాటు చేసి స్టార్టప్ కంపెనీలకు ఆర్థికంగా చేయూత అందించాలి. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే విద్యుత్ రంగంలో ఏపీ చాలా ముందుంది. ఇతర రాష్ట్రాలకు సంస్థలకు కన్సల్టెన్సీ సేవలు అందించేలా ఏపీ విద్యుత్ సంస్థలు ఎదగాలి. విద్యుత్ సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలి. విద్యుత్ సంస్థలకు అప్పులు పెను భారంగా మారాయి. ఛార్జీలు పెంచకుండా...విద్యుత్ సంస్థలకు ఉన్న అప్పులను తీర్చేలా ప్రణాళికలు రూపొందించండి. భూగర్భజలాలు పెంచుకుని విద్యుత్ ఆదా చేస్తున్నాం. ఇప్పటికే ట్రూ అప్ భారాన్ని ప్రజలపై వేయకుండా చర్యలు తీసుకున్నాం. విద్యుత్ ఛార్జీల్లో 13 పైసల మేర ట్రూడౌన్ చేశాం. కొనుగోలు భారాన్ని కూడా తగ్గించగలిగితే.. ప్రజలకు మరింత మేలు చేయవచ్చు.” అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటికీ సురక్షిత తాగునీరు

మంగళవారం జల్ జీవన్ మిషన్ 2.0 పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఢిల్లీలో కుదిరిన ఎంఓయూ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాంప్ కార్యాలయం నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థ ఆపరేషన్, మెయింటెనెన్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం పేర్కొన్నారు. దీనికి సంబంధించి 2025 సెప్టెంబర్‌లోనే సమగ్ర విధానాన్ని ప్రకటించినట్టు గుర్తు చేశారు. తాగునీటి సరఫరా వ్యవస్థల నిర్వహణ బాధ్యతను పంచాయతీలకు అప్పగించామని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జల్ జీవన్ మిషన్ అమలు విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. జల్ జీవన్ మిషన్ 2028 వరకు కొనసాగిస్తూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టును గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, దీనికి కేంద్రం సహకరించాలని ఈ సందర్భంగా సీఆర్ పాటిల్‌ను సీఎం కోరారు. జల్ జీవన్ మిషన్ 2.0 ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం అనంతరం సీఆర్ పాటిల్ మాట్లాడారు. వివిధ రాష్ట్రాల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు జల్ జీవన్ మిషన్ 2.0కు అనుమతులు ఇచ్చామని చెప్పారు. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోదీతో ఈ విషయంపై సంప్రదించారని, ఈ మిషన్ పొడిగింపు కోసం ప్రతిపాదించడంపై పాటిల్ ధన్యవాదాలు తెలిపారు.

**డ్వాక్రా సభ్యులకు నీటి నాణ్యత పరీక్ష బాధ్యత**

‘జల్ జీవన్ మిషన్ కార్యక్రమం మొదటి దశలో 16 కోట్ల మంది గృహాలకు కుళాయిలు ఇచ్చాం. ప్రాజెక్టులో జరిగిన కొన్ని లోపాలను సవరించి నిర్వహణ కూడా చేపడుతున్నాం. మరో 3 కోట్ల ఇళ్లకు సురక్షితమైన తాగు నీటిని అందించాల్సి ఉంది. ఏపీలో నీటి నాణ్యత ను పరీక్షించేందుకు డ్వాక్రా మహిళల సేవల్ని వినియోగించుకోవాలని కోరుతున్నా. జల్ జీవన్ మిషన్ ద్వారా వివిధ ప్రాంతాల్లో 9 కోట్ల మంది మహిళలకు దూరం నుంచి నీరు తెచ్చుకునే కష్టాలు తప్పుతాయి. జేజెఎం 2.0 ద్వారా ఏపీలో ప్రతీ ఇంటికి



కుళాయి అనే లక్ష్యం నెరవేరుతుందని ఆశిస్తున్నాను. 2047 వికసిత్ భారత్ లక్ష్యం నెరవేరాలంటే ప్రతీ ఇంటికీ సురక్షిత తాగునీరు చేరటం ముఖ్యం. సాగు కోసం కూడా రైతులకు రెండు సార్లు నీరందితే వారు కూడా సంతోషంగా ఉంటారు. జేజేఎం 2.0 పై త్వరలో ఏపీలో జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ మీటింగ్ ఏర్పాటు చేస్తే ప్రాజెక్టు లక్ష్యాలను నిర్దేశించు కుందాం. పీఎం జన్ మన్, పీఎం జన్ భాగీదారీ మిషన్‌లో భాగంగానూ సురక్షిత నీటిని మారుమూల ప్రాంతాలకు అందించేందుకు నిధులు వినియోగించుకోవాలని కోరుతున్నా. జల్ జీవన్ మిషన్ సాకారం అయ్యేందుకు కేంద్రం నుంచి పూర్తి సహకారం అందిస్తాం. ఏపీ పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి.’ అని పాటిల్ చెప్పారు.

**2028 డిసెంబర్ నాటికి ‘హర్ ఘర్ జల్’**

ఢిల్లీలోని కేంద్ర జలవనరుల మంత్రిత్వశాఖ కార్యాలయంలో జేజేఎం 2.0 పై కేంద్ర– రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సంతకాలు చేశారు. తాజా ఎంఓయూతో మౌలిక సదుపాయాల కల్పన, పంచాయతీల ఆధ్వర్యంలో కుళాయిల నిర్వహణ వ్యవస్థను బలోపేతం కానుంది. 2028 డిసెంబర్ నాటికి ‘హర్ ఘర్ జల్’ సాకారం చేయాలనేది లక్ష్యం. ఢిల్లీలో ఎంఓయూ కార్యక్రమానికి కేంద్ర జల్ శక్తి కార్యదర్శి అశోక్ కుమార్ మీనా, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ తదితర ఉన్నతాధికారులు హాజరుకాగా, అమరావతి నుంచి వర్చువల్‌గా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు.

### ఇది ప్రమాదమా...కుట్రనా..
# నిప్పుపై నిగ్గు తేల్చండి

ఆ దిశగా మరింత లోతుగా అన్నికోణాల్లోనూ విచారణ జరపాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. గతంలో జరిగిన కొన్ని ఘటనలు... ఇప్పుడు రాజధాని ప్రాంతంలో జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని కుట్ర కోణం ఉందా అనే విషయం కూడా విశ్లేషించి వాస్తవాలు బయటకు తీయాలన్నారు. రాయపూడిలో హెచ్‌వోడీ టవర్ల నిర్మాణం వద్ద నిర్మాణ సంస్థకు చెందిన పైపులు గత రాత్రి దగ్ధం అయిన ఘటనపై సచివాలయంలోని తన చాంబర్‌లో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్, ఇంటలిజెన్స్ చీఫ్ మహేష్ కుమార్ లడ్డాలతో సిఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రమద ఘటన గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏ సమయంలో ప్రమాదం జరిగింది... ఎన్నింటికి అగ్నిప్రమాదంపై ఫైరింజన్‌కు కాల్ వచ్చింది అనే విషయాలను సిఎం అడిగి తెలుసుకున్నారు. ప్రమాద స్థలంలో అంత త్వరగా మంటలు వ్యాపించడానికి కారణాలు ఏంటని అడిగి తెలుసుకున్నారు. ఫోరెన్సిక్ ఎవిడెన్స్ ద్వారా ఘటనకు కారణాలను కనిపెట్టాలని సిఎం సూచించారు.

**సిసి కెమేరాలు పెట్టాలి... పెట్రోలింగ్ పెంచాలి**

“రాజధానిలో పెద్దఎత్తున నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కోట్ల విలువైన సామగ్రి రాజధాని ప్రాంతంలో నిల్వచేసి పెట్టారు. పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి... ఇలాంటి సమయంలో జరుగుతున్న ఘటన వల్ల అనవసరమైన అడ్డంకులు ఏర్పడతాయి. ఈ నేపథ్యంలో పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రాజధాని ప్రాంతంలో,



పనులు జరుగతున్న దగ్గర అదనపు పెట్రోలింగ్ నిర్వహించాలి. ప్రతి నిర్మాణ సంస్థ తమ సామగ్రి నిల్వ చేసుకునే యార్డులో సిసి కెమేరాలు తప్పక ఏర్పాటు చేయాలి. అదే విధంగా సామగ్రి నిల్వ కేంద్రాల వద్ద వ్యక్తిగత భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలి. డ్రోన్ కెమేరాలు ద్వారా ఆయా ప్రాంతాల్లో భద్రతను పర్యవేక్షించాలి. తమ సామగ్రి ఉన్న యార్డుల వద్ద తగిన భద్రత ఏర్పాటు చేసుకోవడంతో పాటు, భద్రతా చర్యలు చేపట్టడంపై కూడా నిర్మాణ సంస్థలు దృష్టి పెట్టాలి. అలాగే అనుమానితుల కదలికలపై నిఘా పెట్టాలి. వారి రాకపోకలను కూడా గమనించాలి. అనుమానితులు ఉంటే ప్రశ్నించాలి” అని ముఖ్యమంత్రి సూచించారు. వరుస ఘటనలో అలజడి సృష్టించాలని ఎవరైనా ప్రయత్నిస్తున్నట్టు తేలితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించ వద్దని... కఠిన చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు.

### రికార్డు స్థాయిలో
# చికెన్ ధరలు ..!

ఇక నాటు కోడి విషయానికి వస్తే, దీని ధర అక్షరాలా రూ.700 నుంచి రూ.900 వరకు ఉండటం గమనార్హం.

**వేసవి తాపమే కారణం..** చికెన్ ధరలు ఇంతలా పెరగడానికి ప్రధాన కారణం వేసవి తాపమేనని పౌల్ట్రీ యజమానులు చెబుతున్నారు. ఎండల తీవ్రతకు కోళ్ల ఫారాల్లో వేలాది కోళ్లు మఅత్యువాత పడుతున్నాయి. దీనివల్ల ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. మరోవైపు, ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ నడుస్తుండటంతో ఫంక్షన్ల కోసం చికెన్ వినియోగం విపరీతంగా పెరిగింది. సరఫరా తక్కువగా ఉండి, డిమాండ్ ఎక్కువగా ఉండటంతో సహజంగానే ధరలు పెరిగాయి. కోళ్లు త్వరగా పెరగకపోవడం, ఉన్న కోళ్లను కాపాడుకోవడానికి పౌల్ట్రీ ఫారాల్లో అదనపు ఖర్చులు (కూలర్లు, ప్రత్యేక ఆహారం) పెరగడం కూడా రేట్లపై ప్రభావం చూపుతోంది.


**అంతర్జాతీయ ఉద్రిక్తతలు, యుద్ధ ప్రభావం..** కేవలం ఎండలే కాకుండా, అంతర్జాతీయ ఉద్రిక్తతలు, యుద్ధ ప్రభావం వల్ల రవాణా వ్యవస్థపై పెను ప్రభావం పడింది. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల రవాణా ఖర్చులు రెట్టింపయ్యాయి. దీనికి తోడు కోళ్ల దాణా ధరలు కూడా పెరగడం డీలర్లకు భారంగా మారింది. ఈ భారమంతా చివరికి వినియోగదారుడిపైనే పడుతోంది. గ్యాస్ సిలిండర్ ధరలు ఇప్పటికే మండుతుండటంతో, ఇప్పుడు చికెన్ వండుకోవాలన్నా సామాన్యుడు పదిసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాబోయే మే నెలలో ఎండలు మరింత పెరిగితే ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

### గడువులోగా
# పనులు పూర్తి

కూటమి ప్రభుత్వం ఇప్పటికే దీనిపై సర్వశక్తులూ ఒడ్డుతోందని తెలిపారు. అధికారులు, పనులు చేయాల్సిన ఏజెన్సీలు సంయుక్తంగా దీనిపై దృష్టి సారించాలన్నారు.
వెలిగొండ, పోలవరం ఎడమ ప్రధాన కాలువ అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వెలిగొండలో టన్నెల్ లైనింగ్ పనులు షెడ్యూల్ ప్రకారం పూర్తిచేయకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి వారం సమీక్ష చేస్తున్నా ఎప్పటికప్పుడు మెరుగుచేసుకుంటామని చెప్పడంలో అర్థం లేదని అన్నారు. జాప్యానికి కారకులైన వారు అమరావతికి వచ్చి సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పోలవరం, హంద్రీనీవా తరువాత పోలవరం ఎడమ కాలువకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. సీజన్ మొదలయ్యేలోగా గోదావరి జలాలను అనకాపల్లికి తీసుకెళ్లాలని తెలిపారు. పునరావాసులకు త్వరలోనే పరిహారం అందిస్తామని వివరించారు. జూన్ నాటికి నల్లమలసాగర్‌ను నింపేలా వెలిగొండ పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి తెలిపారని, దానికి అనుగుణంగా పనులు జరగాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జలవనరులశాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఇఎన్‌సిలు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమాసియా ఘర్షణలు

వారి ప్రాణాలకు జీవనోపాధికి భద్రత కల్పించడం భారత్‌కి ఆందోళన కలిగించే విషయం. హర్మోజ్‌లో ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు చెందిన నౌలు చిక్కుకుపోయాయి. వాటిల్లో పెద్ద సంఖ్యలో భారతీయ నౌకలు, సిబ్బంది ఉండడం ఆందోళన కలిగించే విషయం. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో భారత పార్లమెంటు ఎగువ సభ అయిన రాజ్యసభ నుండి శాంతి, సంప్రదింపుల కోసం ఐక్య స్వరం యావత్ ప్రపంచానికి వినిపించడం ఆవశ్యకం. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి నేను పశ్చిమాసియాలోని చాలా దేశాల అధినేతలతో రెండు విడతలుగా ఫోన్ సంభాషణలు జరిపాను. మేము అన్ని గల్ఫ్ దేశాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాము. అలాగే ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికాతో కూడా సంబంధాలు కొనసాగిస్తున్నాము అని అన్నారు. పశ్చిమాసియా సంఘర్షణల సమయంలో భారతదేశం తన పౌరుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తోంది. ఇప్పటివరకు ఇరాన్ నుండి వెయ్యిమందికి పైగా భారత్‌కు సురక్షితంగా తిరిగి వచ్చారు. వీరిలో 700 మంది



మెడిసిన్ విద్యార్థులున్నారు. మొత్తంగా 3,75,000 మందికిపైగా భారతీయులు స్వదేశానికి వచ్చారు అని మోడీ అన్నారు. యుద్ధ పరిస్థితుల్లో కూడా దేశ నౌకల్ని సురక్షితంగా తెచ్చేందుకే భారత్ ప్రయత్నిస్తోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి భారత్ చర్చల ద్వారా పరిష్కారాన్ని ఎంచుకుంది అని మోడీ చెప్పారు.

## బందరు ఆర్టీవో కార్యాలయంలో

# ఏసీబీ అధికారుల ముమ్మర దాడి.!

**ఉద్యోగుల వెన్నులో వణుకు**
**ఏసీబీ సెర్చ్ వారెంట్ లైసెన్సుల వెనుక లక్షల దందా..**
**రవాణా శాఖలో అవినీతి తిమింగలాలపై ఏసీబీ పంజా**

మచిలీపట్నం ప్రజాభూమి జిల్లా బ్యూరో

అవినీతికి నిలయంగా మారిన కృష్ణా జిల్లా రవాణా శాఖ కార్యాలయంపై ఏసీబీ అధి కారు లు ఉక్కుపాదం మోపారు. పక్కా సమాచా రం తో రంగంలోకి దిగిన గుంటూరు ఏసీబీ పరిశీలకులు అంబటి మన్మధరావు బృందం, మచిలీ పట్నం మోటారు వాహనాల తనిఖీ అధికారి (ఎం వి ఐ) పి. లోకనాథ ప్రసాద్ అక్రమ సామ్రాజ్యాన్ని బట్టబయలు చేసింది. ఆదాయానికి మించిన అధికంగా ఆస్తులు కూడబెట్టారనే అభియోగంపై మంగళవారం ఉదయం నుండే విజయవాడలోని ఆయన నివాసం, బందరులోని కార్యాలయంపై ఏకకాలంలో దాడులు నిర్వహించి కలకలం సృష్టించారు.

**అవినీతి కి 'బ్రేక్' పడిందిలా..!**

చాలా కాలంగా మచిలీపట్నం రవాణా శాఖ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై ఏసీబీ నిఘా పెట్టింది. ముఖ్యంగా లైసెన్సుల జారీ, వాహనాల ఫిట్‌నెస్, ఆకస్మిక తనిఖీల పేరుతో వాహనదారుల నుండి అందినకాడికి దండుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్టీవో శ్రీనివాసు, బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్ నాయక్, సోనీ ప్రియా, నారాయణస్వామిల పనితీరుపై కూడా ఆరోపణలు ఉన్నప్పటికీ, ప్రధానంగా లోకనాథ ప్రసాద్‌పై వచ్చిన పక్కా ఫిర్యాదులతో అధికారులు గురిపెట్టారు.

**విజయవాడలో నివాసం, బందరులో వసూళ్లు!**

విజయవాడలో నివాసం ఉంటూ ప్రతిరోజు బందరు డ్యూటీకి వచ్చే లోక్ నాథ్ తన పదవిని అడ్డం పెట్టుకొని అక్రమార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నట్లుగా ఏసీబీ ప్రాథమిక విచారణలో బహిర్గతమైనట్లుగా సమాచారం. డ్యూటీలో ఉండగానే అధికారులు ఆయన్ని అదుపులోకి తీసుకోవడం విశేషం. ఆయన సంపాదనకు, ఆస్తులకు అస్సలు పొంతన లేకుండా ఉందని సమాచారం. ఆయన దగ్గర నుండి కీలక పత్రాలను స్వాధీనం చేసుకుని ఏసీబీ అధికారులు కేసును ముమ్మరం చేశారు. కార్యాలయంలో విధులు నిర్వహిస్తుండగానే ఏసీబీ, ఎంట్రీ ఇవ్వడంతో మిగిలిన సిబ్బంది హడలెత్తిపోయారు. రికార్డులను జల్లెడ పట్టారు. లైసెన్సుల జారీలో జరిగిన అవకతవకలు, ఏజెంట్ల ప్రమేయంపై అధికారులు ఆరా తీస్తున్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టి అక్రమాలకు పాల్పడే ఏ అధికారిని వదిలే ప్రసక్తే లేదని ఏసీబీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

**జిల్లావ్యాప్తంగా వణుకు!**

ఒక్క లోకనాథ్ దెబ్బతో జిల్లాలోని ఇతర విభాగాల్లో ఉన్న అవినీతి అధికారుల వెన్నులో వణుకు మొదలైంది. ముఖ్యంగా రవాణా శాఖలో పాతుకుపోయిన ఏజెంట్లు, వారికి సహకరిస్తున్న ఇతర బ్రేక్ ఇన్‌స్పెక్టర్ల గుట్టు కూడా త్వరలో రచ్చకెక్కే అవకాశం ఉంది. ఈ దాడులు ఇంకా కొనసాగుతుండటంతో మరిన్ని అక్రమ ఆస్తుల వివరాలు బయటకు వచ్చే అవకాశం ఉందని భోగట్ట. మచిలీపట్నం కృష్ణా జిల్లా రవాణా శాఖ కార్యాలయం పై చాలా రోజుల నుండి ఎన్నో అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఈ కార్యాల యంలో ఆర్టీవో గా శ్రీనివాస్, బ్రేక్ ఇన్స్పెక్టర్లుగా శ్రీనివాస్ నాయక్ సోనీ ప్రియ, నారాయణ స్వామి, లోకనాథ్ తదితరులు పనిచేస్తున్నారు. ఈ కార్యాలయంలో లైసెన్సులు ఇవ్వడంలో కానీఆకస్మిక తనిఖీల్లో చేతివాటం బాగా ఎక్కువైందని, అనేక ఆరోప ణలు ఉన్నాయి. ఆర్టీవో కార్యాలయంలో చెయ్యి తడపనిదే పనులు అవ్వవని ప్రజలు గగ్గోలు పెడతారు. ఈ నేపథ్యంలో బ్రేక్ ఇన్స్పెక్టర్ లోక్ నాథ్ పై ఎక్కువ ఆరోపణలు ఉన్నాయి. ఆయన విజయవాడలో నివాసం ఉంటూ మచిలీపట్నంలో ఉద్యోగం చేస్తున్నారు. రోజూ విజయవాడ నుండి మచిలీపట్నం డ్యూటీకి వస్తుంటారని చెబుతారు.బందరు ఆర్టీవో కార్యాలయంలో ఏసీబీ సెర్చ్ వారెంట్ లైసెన్సులు వెనుక లక్షల దందా నడుస్తోందని వినికిడి. రవాణా శాఖ కార్యాలయంలో మూల స్తంభాలపై పాతుకుపోయిన అవినీతి తిమింగలాలపై ఏసీబీ పంజా విసిరింది. అవినీతికి నిలయంగా మారిన కృష్ణాజిల్లా రవాణా శాఖ పై ఏసీబీ అధికారులు ఉక్కు పాదం మోపారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన గుంటూరు ఏసీబీ పరిశీలకులు అంబటి మన్మధరావు బృందం, మచిలీపట్నం మోటార్ వాహనాల తనిఖీ అధికారి పి. లోకనాథ ప్రసాద్ అక్రమ సామ్రాజ్యాన్ని బట్టబయలు చేసింది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే అభియోగంపై ఏసీబీ అధికారులు మంగళవారం ఉదయం నుండే విజయవాడలోని ఆయన నివాసంలోనూ, మచిలీపట్నంలోని కార్యాలయం పై ఏకకాలంలో దాడులు నిర్వహించి కలకలం సృష్టించారు.






## వారధిలా కూటమి ప్రభుత్వం ఖరీఫ్ సాగుకు చివరి ఎకరా వరకు నీరే లక్ష్యం

**-ఖరీఫ్ రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తాం**

**- గోపు సత్యనారాయణ**

మచిలీపట్నం,ప్రజాభూమి రూరల్

రానున్న ఖరీఫ్ సీజన్‌లో సాగునీటి ఎద్దడి లేకుండా, ప్రతి రైతుకూ సమృద్ధిగా నీరు అందించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు, మంగళవారం మచిలీపట్నం నియోజకవర్గ కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని గారల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పంట కాలువలు, డ్రైనేజీల నిర్వహణపై ఏఈ (AE), డిఈ (DE)లతో సుదీర్ఘంగా చర్చించారు.

సమావేశంలోని కీలక అంశాలు:

పూడికతీత పనులే ప్రాధాన్యం:

నియోజకవర్గంలోని పంట కాలువల్లో పేరుకుపోయిన పూడికను యుద్ధప్రాతిపదికన తొలగించాలని అధికారులను ఆదేశించారు. నీటి ప్రవాహానికి ఆటంకం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో పొలాలు ముంపునకు గురికాకుండా డ్రైనేజీల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.చివరి ఎకరా వరకు సాగునీరు చేరాలి అనే మంత్రి కొల్లు రవీంద్ర గారి ఆకాంక్షను నెరవేర్చడానికి యంత్రాంగం సిద్ధంగా ఉండాలని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల దెబ్బతిన్న సాగునీటి వ్యవస్థను కూటమి ప్రభుత్వం ప్రక్షాళన చేస్తోందన్నారు. రైతులకు అవసరమైన నీటిని సకాలంలో అందించి, ఖరీఫ్ పంటను లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం ముందడుగు వేస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జులు లంకె శేషగిరి, తలారి సోమశేఖర్, వక్కపట్ల శ్రీను, డిసి (DC) చైర్మన్ పోతన స్వామి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాటం మధు మరియు వివిధ నీటి సంఘాల అధ్యక్షులు, సాగునీటి శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కలలు కనండి. వాటిని సాకారం చేసుకోండి

**- కెయూ ఉపకులపతి ఆచార్య కె. రాంజీ**

**- జెవివి ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ సదస్సు**

**- దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు**

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

భవిష్యత్ కు బంగారు బాట వేసుకునేందుకు విద్యార్థులు కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునేందుకు కష్టపడాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాంజీ పేర్కొ న్నారు. మంగళవారం కృష్ణా విశ్వవిద్యాలయం, జన విజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యములో కెరీర్ గైడెన్స్, పోటీ పరీక్షలకు సన్నద్ధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో తరగతి గదిలో నేర్చుకునే పాఠాలతో బాటు వ్యక్తిగత నైపుణ్యాన్ని పెంచుకుంటేనే పుష్కలంగా అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ శక్తి సామర్థ్యాలు తెలుసుకుని ఆ మేరకు ప్రయత్నించాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలండర్ ద్వారా తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలన్నారు. డిగ్రీ విద్యార్హత తో గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగాలకు దరఖాస్తుచేసుకుని, ప్రణాళికా బద్ధంగా సిద్ధపడితే విజయం సాధించవచ్చున్నారు. జిల్లా స్థాయి పోస్టులు, మండల స్థాయి పోస్టులు సాధిస్తే పేద ప్రజలకు ఎంతో సేవచేయవచ్చున్నారు.విశ్వవిద్యాలయ ట్రైనింగ్, ప్లేస్మెంట్ విభాగం డైరెక్టర్ డాక్టర్ కిషోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి. బసవేశ్వరరావు, ట్రైనింగ్, ప్లేస్మెంట్ విభాగం సమన్వయకర్త ఆచార్య వైకె సుందరకృష్ణ, ఎస్ ఎఫ్ ఐ నేతలు రవి, పూజితలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## అధికారులు పచ్చ చొక్కాలు వేసుకున్న కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారు


**జగన్ ఫ్లెక్సీలు తొలగించడంపై కౌన్సిల్లో వైసిపి కౌన్సిలర్ వట్టెం మనోహర్ ఆగ్రహం**

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి



అధికారులు పచ్చ చో క్కలు వేసుకున్న తెలుగుదేశం కార్యకర్తల వ్యవహరిస్తున్నారంటూ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్ సభ్యులు వట్టెం మనోహర్ కౌన్సిల్ సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి నేతల ఫ్లెక్సీలను ఉంచి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెందిన ఫ్లెక్సీలను తొలగించడం పై కౌన్సిల్ సమావేశంలో మనోహర్ అధికారులను నిలదీశారు.జగ్గయ్యపేట పురపాలక సంఘం సాధారణ కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ మాట్లాడుతూ... మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా దుయ్యబట్టారు .ముఖ్యంగా అక్రమ లేఔట్లు పైన చర్యలు లేవని మరియు ఫ్లెక్సీ బ్యానర్ల విషయంలో వివక్షత చూపుతున్నారని 15 రోజుల క్రితం పాత మున్సిపల్ కార్యాలయ ప్రహరీ గోడకి ఉన్న మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫ్లెక్సీ బ్యానర్ను టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది తొలగించారని అదే సమయంలో అక్కడ ఉన్న కూటమినేతల ఫ్లెక్సీలను తొలగించలేదని దీని విషయమై ఫోన్లో అడిగినా కూడా సమాధానం చెప్పకుండా మాకు ఒత్తిళ్లు ఉన్నాయని చెప్పడం జరిగింది అన్నారు. ఈ విషయమై కౌన్సిల్లో వట్టె మనోహర్ మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి ఐదు సంవత్సరాల ముఖ్యమంత్రిగా సంక్షేమ పథకాలు అందించినటువంటి ప్రియతమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఫ్లెక్సీలు చూసి భయపడుతున్నారా అని ప్రశ్నించారు. టౌన్ ప్లానింగ్ అధికారి జగన్మోహన్ రెడ్డి ఫోటోని తొలగించడం మిగిలిన కూటమినేతల పార్టీల ఫ్లెక్సీ బ్యానర్లు ఊరి నిండా ఉన్నా కూడా పట్టించుకోకపోవడంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు .డిపిఓ గా మీరు ప్రభుత్వ అధికారిగా ఉద్యోగం మానేసి పసుపు చొక్కా వేసుకొని తెలుగుదేశం కార్యకర్తలా వ్యవహరిస్తున్నట్టు ఉందంటూ నిలదీశారు.భవిష్యత్తులో ఇటువంటి నిర్ణయాలు తీసుకునే అధికారుల మీద మా నాయకుడికి ఫిర్యాదు చేస్తామని ఉన్నతాధికారులకి డిపిఓ పనితీరుపై ఫిర్యాదు చేసినట్లుగా వివరించారు . కోదాడ రోడ్డులో ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ వేసే రోడ్డు విషయంలో పలు సందేహాలను మనోహర్ వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆర్ అండ్ బి, మున్సిపల్ ,కౌన్సిల్ సభ్యులతో ఒక సమావేశం ఏర్పాటు చేస్తామని చైర్మన్ రాఘవేంద్ర తెలిపారు. 100 కోట్ల నిధులు వచ్చాయని ప్రచారం చేస్తున్నారని ఈ కౌన్సిల్కు 8 నెలల సమయమే ఉందని టెండర్లు పిలవడం పనులు చేయించడం మాటలకే పరిమితం కాకుండా చూడాలని మనోహర్ అన్నారు. ఎర్ర కాలువ యాపల వాగుల అభివృద్ధికి ఏ చర్యలు తీసుకుంటున్నారు అంటూ ప్రశ్నించారు.

## వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మచిలీపట్నం పర్యటన



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

వడ్డెర స్థితిగతులను, సమస్యలను తెలుసుకోవడానికి రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆంధ్ర రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు, డైరెక్టర్లతో కలిసి మంగళవారం మచిలీపట్నం పర్య టిం చారు. వడ్డెర అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లకు మచిలీపట్నం వడ్డెర సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. మూడు స్తంభాల సెంటర్ నుంచి బలరాం పేట వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భారీగా వడ్డెర సామాజిక ప్రజలు పాల్గొన్నారు. కృష్ణాజిల్లా వ్యాప్తంగా వడ్డెరలు ఎదుర్కొం టున్న సమస్యలను తెలుసుకోవడానికి వడ్డెర నాయకులు మచిలీపట్నం వచ్చారు. బలరామునిపేట సెంటర్లో స్థానికులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాతి, మట్టి పని చేసే వడ్డెరలు రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు. వీరి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పలు పథకాలను తీసుకువచ్చిందని ఈ పథకాలను లబ్ధిదారులకు అందేలా చూస్తామని నాయకులు తెలిపారు.

సందర్భంగా వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ వడ్డెర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,నారా లోకేష్ లు కట్టుబడి ఉన్నారని తెలిపా రు. వడ్డెరలు ఎప్పటినుంచో ఎస్టీ జాబితాలో చేర్చాలని అనేక ఉద్యమాలు చేశారని, కూటమి ప్రభుత్వం వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి సిద్ధంగా ఉందన్నారు. గతంలో ఆదరణ 1, 2 పథకాలను తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిందని అదేవిధంగా ఆదరణ 3 పథకంను వడ్డెర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ కోరారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ డైరెక్టర్ మహాలక్ష్మి, మచిలీపట్నం వడ్డెర సంఘ నాయకులు బత్తుల దుర్గాప్రసాద్, వేముల దుర్గారావు, శివరాత్రి నాగరాజు, వేముల దుర్గాప్రసాద్, బోసు దుర్గారావు, గుంజ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.






## క్షయ రహిత సమాజమే మన లక్ష్యం..!

**డీఎంహెచ్వో యుగంధర్**

మచిలీపట్నం ప్రజాభూమి జిల్లా బ్యూరో

క్షయరహిత సమాజమే మన లక్ష్యం అని కృష్ణా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పి యుగంధర్ అన్నారు. జిల్లా లెప్రసీ ఎయిడ్స్ టీబి నియంత్రణకు మనమంతా సమిష్టిగా పాటుపడదామని యుగంధర్ పిలుపు నిచ్చారు. టిబి ముక్తభారత్ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 100 రోజుల ప్రత్యేక అభియాన్ ను మార్చి 2025 నుండి దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలకు, ఈ కార్యక్ర మాన్ని విస్తరించడం జరిగిందని చెప్పారు. మంగళవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్స వం సందర్భంగా మరో వంద రోజులు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యక్ర మాల్ని రూపొందించిందన్నారు. టీబీ లక్షణాలు లేకపోయినా ప్రమాదంలో ఉన్న ప్రజలకు ముందస్తు స్క్రీనింగ్ , ఏఐ ఆధారిత గుర్తింపు, హ్యాండ్ హెల్డ్ ఎక్స్ రే తదితర పరికరాల వినియో గంతో టీవీ కేసులను త్వరగా గుర్తించనున్నమని చెప్పారు. మొబైల్ మెడికల్ యూనిట్లు నిక్షయ వాహనాలతో గ్రామీణ ప్రాంతంలో విస్తృతంగా సేవలు అందిస్తున్నట్లుగా తెలిపారు. అదేవిధంగా ఆరోగ్య శిబిరాల ద్వారా వివిధ పరీక్షలు నిర్వహించడం, నిశ్చయమిత్ర ద్వారా పోషకాహార సహా యం అందించడం, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం వల్ల టీబి నిర్మూలనను వేగవంతం చేయాలని ప్రభుత్వం కృత నిశ్చయముగ ఉందని తెలిపారు. ప్రస్తుతం సిబి నాట్, ట్రూ నాట్, వంటి ఆధునిక పరీక్షలతో వేగంగా టీవీ నిర్ధారణ జరుగుతోందన్నారు. నిక్షయ్ పోర్టల్ ద్వారా ప్రతి రోగిని ట్రాక్ చేస్తూ నిక్షయ్ పోషణ యోజన కింద పోషకాహార సహాయం అందిస్తున్నామన్నారు. జిల్లాలో టీబీ కేసులు నియంత్రణలో ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో కొత్త కేసులు నమోదు అవుతున్నాయని డి ఎం హెచ్ ఓ ఆవేదన వ్యక్తం చేశారు. టీబి ముక్తభారత్ లక్ష్యంతో టీబీ నియంత్రణ చికిత్స నివారణ చర్యలపై సిబ్బందితో కలిసి అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ టి బి రోగులను వివక్షకు గురి చేయకుండా మానసికంగా వారిలో దృఢత్వాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచాలన్నారు. ప్రతి ఒక్కరూ టీబి నిర్మూలన లో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రేమ్ చంద్, వైద్యాధికారులు, అసిస్టెంట్ సర్జన్ గోపాలకృష్ణ, రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ హరికృష్ణ, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




## రహదారుల నిర్మాణం వేగవంతం

**-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**

చల్లపల్లి ప్రజాభూమి ప్రతినిధి



కూటమి ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గంలో రహదారుల నిర్మాణం వేగవంతం చేసినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ రామానగరంలో ఓ.ఆర్.సీ క్లబ్ పక్కన రూ.45లక్షలతో చల్లపల్లి- మచిలీపట్నం ఆర్ అండ్ బీ రోడ్డు వద్ద నుంచి హైవే వరకూ నిర్మిస్తున్న హైవే కనెక్టివిటీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా మంజూరు చేసిన ఉపాధి హామీ పథకం నిధులతో పాటు, సాస్కి నిధులతో నియోజకవర్గంలో గ్రామీణ రహదారులు అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రహదారి నిర్మాణం నాణ్యతా ప్రమాణాలతో సకాలంలో పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్ బాబుకు సూచించారు.

## పచ్చదనం వ్యాప్తికి స్వచ్ఛ సుందర చల్లపల్లి పాత్ర కీలకం

**-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**



ప్రజాభూమి ప్రతినిధి చల్లపల్లి: చల్లపల్లిలో పచ్చదనం పరివ్యాప్తికి స్వచ్ఛ సుందర చల్లపల్లి పాత్ర కీలకంగా నిలుస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం చల్లపల్లిలో జాతీయ రహదారి-216 పక్కన చల్లని వాతావరణం కల్పించేందుకు స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే విచ్చేసి ఆరు అడుగుల ఎత్తు కలిగిన చింత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ గత పదేళ్లకు పైగా గ్రామంలో పచ్చ దన పరివ్యాప్తికి డాక్టర్ డీ.ఆర్.కే.ప్రసాద్ - డాక్టర్ తరిగోపుల పద్మావతి దంపతులు అనేక వ్యయ ప్రయాసలను కోర్చి వేలాది మొక్కలు నాటి సంరక్షిస్తున్నారని తెలిపారు. గ్రామస్థులు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సజ్జా చలపతిరావు, మంగళాపురం సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, డాక్టర్ డీ.ఆర్.కే.ప్రసాద్, డ్రైనేజీ శాఖ డీఈఈ బాబూ నాయక్, ప్రాతూరి ఉదయ శంకర శాస్త్రి పాల్గొన్నారు.

## కోడూరులో ఘనంగా మండలి వెంకటకృష్ణారావు శత జయంతి ఉత్సవాలు

**నివాళులర్పించిన ఆటో యూనియన్ వర్కర్స్**

అవనిగడ్డ/ కోడూరు ప్రజాభూమి ప్రతినిధి

ఈరోజు కోడూరు ప్రధాన సెంటర్లో ఎం వి కృష్ణారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఆటో యూనియన్ వర్కర్స్, బడే వీరబాబు, కడవకొల్లు రెడ్డమ్మ, చిట్టిప్రోలు శ్రీనివాసరావు, వేమూరి శ్రీనివాస్, దోనేపూడి కోటేశ్వరావు, శీలంశెట్టి రమణ, రంగం కోటేశ్వరావు, బొంతు శేషగిరి, విసంశెట్టి సాయిబాబు. మండలి వెంకటకృష్ణారావు శత జయంతి ఉత్సవాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో కోడూరు జనసేన పార్టీ మరియు కూటమి నాయకులు మండలి అభిమానులు పాల్గొన్నారు..



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

బుధవారం 25, మార్చి 2026

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మొదటి సంస్మరణ సభ



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

స్థానిక కర్రల వంతెన వద్ద అంతర్జాతీయ క్రైస్తవ ప్రసంగీకుడు పగడాల ప్రవీణ్‌కుమార్ సంస్మరణ సభ పాస్టర్ జాన్ మోజెస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్‌పీఐ (అంబేద్కర్) పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మత్తే బాబి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట ప్రవీణ్‌కుమార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాస్టర్ జాన్ మోజెస్ మాట్లాడుతూ బైబిల్, ఖురాన్, భగవద్గీత వంటి గ్రంథాలను అధ్యయనం చేసి ప్రజలకు సత్యాలను తెలియజేసిన ప్రవీణ్ పగడాల కొందరి మతోన్మాదుల కుట్రలకు బలయ్యారని అన్నారు. మత్తే బాబి మాట్లాడుతూ క్రైస్తవ మిషనరీ సంస్థలపై, మత బోధకులపై దాడులు ఆగాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్జా రవికుమార్, మత్తే కుమార్, డోలా శాంతి, మేరుగు రాజు, సోదిమెల్ల క్రాంతి, అభిరామ్ రంగబాబు, నంబూరు రత్నకుమార్ పాల్గొని నివాళులు అర్పించారు.

### పలు అభివృద్ధి పనులకు మంత్రి పార్థసారథి శ్రీకారం

ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి



రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి బుధవారం ఆగిరిపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్ర మాలలో పాల్గొననున్నారు. సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవాలతో పాటు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సీతారామపురం గ్రామంలో ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో కూడా మంత్రి పాల్గొంటారు. అనంతరం అన్నదాత సుఖీభవ వారోత్సవా ల్లో హాజరవుతారు. కార్యక్రమాలకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

### సత్యవోలు గ్రామంలో ఘంటా రంగారావు, అచ్చమాంబ విగ్రహావిష్కరణ



ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

పెదపాడు మండలం సత్యవోలు గ్రామంలో బీసీ నాయకులు ఘంటా ప్రసాద్ రావు, తల్లి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ అత్తగారైన ఘంటా అచ్చమాంబ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘంటా రంగారావు, అచ్చమాంబ విగ్రహాలను ఘనంగా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏలూరు ఆయుష్ హాస్పిటల్ వారి సహకారంతో సాధారణ వైద్య శిబిరం, డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య బృందం గ్రామ ప్రజలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరాలకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సేవలను వినియోగించుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీసీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, వైద్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### అభయ ఆంజనేయ స్వామి అన్నదానానికి త్వరలో ట్రస్ట్ ఏర్పాటు.

ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు



హనుమాన్ జంక్షన్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి దేవస్థానం పాలకమండలి ఒక ట్రస్ట్ ను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేపట్టింది .అన్నదాన కార్యక్రమం నిర్వహణ నిరంతరం వారం వారం కొనసాగేలాగా దాతలు సాకారంతో పాటు అత్యవసర సమయంలో ట్రస్టు ద్వారా కూడా నిర్వహించడానికి అవసరమైన నిధి సేకరణకు పాలకమండలి పూనుకున్నట్లు ట్రస్ట్ బోర్డు చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు తెలిపారు. రూ. 50 లక్షల నిధిని ఏర్పాటు చేసి దానిని ఫిక్స్ రూపంలో డిపాజిట్ చేసి దాని ద్వారా వచ్చే వడ్డీ ఫల సాయాన్ని అన్నదాన కార్యక్రమాలకు వినియోగించేలాగా ప్రణాళికను తయారు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు దాదాపు రూ 19 లక్షల రూపాయలు అన్నదానం ట్రస్ట్ కు విరాళాల రూపంలో అందినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం పట్ల దాతల్లో విశేష స్పందన కనిపిస్తుందని చెప్పారు. ఆసక్తి ఉన్న దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించి అభయ ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

గర్భిణి యువతులకు ప్రసవ సమయంలో...

# ప్రాణాపాయంగా మారిన అధిక రక్తస్రావం సమస్య

- గర్భిణి యువతులను వెంటాడుతున్న అధిక రక్తస్రావం భయం
- అవసరమైన ముందస్తు రక్త పరీక్షలు ద్వారా ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చు: డాక్టర్ మాధురి

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



ఏపీ, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా ప్రస్తుతం గర్భిణీ యువతులను ప్రసవ సమయంలో అధిక రక్తస్రావం సమస్య భయం వెంటాడుతోంది. 8 నుంచి 10 శాతం వరకు సమాజంలో గర్భం దాల్చిన మహిళలు వుంటారు అని అంచనా . వీరందరూ కూడా ప్రసవ సమయం వరకు బాగానే జీవితం గడుపుతుంటారు. అయితే ప్రసవ సమయం దగ్గర పడేసరికి వీరందరికీ డెలివరీ సమయంలో జరిగే అధిక రక్తస్రావం గురించి భయాందోళన చెందుతున్నారు. ఇటీవల కాలంలో డెలివరీ తర్వాత బిడ్డ పుట్టిన తర్వాత కూడా రక్తస్రావం ఎంతకు కట్టు పడకపోవడంతో కొందరు మహిళలు ఎన్నో ప్రైవేట్ ఆస్పత్రుల్లో కూడా మరణిస్తున్న విషయం తెలిసిందే. ఈ సంఘటనను చూస్తున్న గర్భిణీ మహిళలు తమకు ఎలాంటి పరిస్థితి వస్తుందోనని భయాందోళనలతో నే డెలివరీ కోసం ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలో జాయిన్ అవుతున్నారు. కొందరు క్షేమంగా డెలివరీ అయ్యే వరకు భయం గుప్పెట్లోనే కాలం వెళ్లదీస్తున్నారు. పూర్వకాలంలో అయితే గుర్రపు వాతం వల్ల ఇలా జరుగుతుందని అనేవారు. కొన్ని కేసుల్లో అయితే లక్షలాది రూపాయలు ఖర్చు చేసినా బిడ్డలు క్షేమంగానే ఉన్నప్పటికీ, తల్లులు మాత్రం మరణించడం జరుగుతున్న విషయం కూడా విధితమే. కొన్ని కేసుల్లో సిజేరియన్ ఆపరేషన్లు, నార్మల్ డెలివరీ తర్వాత కూడా అధిక రక్తస్రావం ఆగక గర్భిణీ స్త్రీలు మరణిస్తున్న విషయం తెలిసిందే. దీంతో రక్తస్రావం సమస్య గర్భిణీ మహిళల పట్ల శాపంగా మారిందని పలువురు గర్భిణీ మహిళలతో పాటు వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అవసరమైన ముందస్తు రక్త పరీక్షలు ద్వారా ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చు: డాక్టర్ మాధురి**

గర్భిణీ స్త్రీల ప్రసవ సమయం లో అధిక రక్తస్రావం ఎక్కువగా ఓ పాజిటివ్, ఓ నెగటివ్ రక్తం గ్రూపు గల మహిళలు ఎక్కువగా అధిక రక్తస్రావం బారిన పడుతుంటారని పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు ఏరియా హాస్పిటల్ చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ యర్రా మాధురి తెలిపారు. ఇలాంటి కేసులు విషయమై ఆమె మాట్లాడారు. గర్భిణీ మహిళలు అధిక రక్తస్రావం బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యగా గర్భిణీ మహిళల పిటి, ఎ పి టి టి, ఐ ఎన్ ఆర్ రక్త పరీక్షలు ముఖ్యంగా చేయించాలని



డాక్టర్ మాధురి తెలిపారు. ఈ పరీక్షల ద్వారా సర్జరీలు సమయంలోను, డెలివరీ సమయంలోను రక్తం గడ్డకట్టే పరిస్థితిని అంచనా వేసుకోవచ్చు అని, తద్వారా ముందు జాగ్రత్తలు తీసుకుని, ప్రాణాపాయ పరిస్థితికి చేరుకోకుండా చర్యలు తీసుకోవచ్చునని డాక్టర్ మాధురి వివరించారు. ఒక గర్భిణీ స్త్రీలకే కాకుండా స్త్రీ పురుషులలో ఎవరైనాప్పటికీ ప్రమాదాల బారిన పడినపుడు, ఆపరేషన్లు చేసేటప్పుడు రక్తం గడ్డకట్టే పరిస్థితిని అంచనా వేసుకునేందుకు పైన చెప్పిన రక్త పరీక్షలు చేసి వైద్య చికిత్సలు అందజేస్తే రోగికి ప్రాణాపాయం నుంచి తప్పించ వచ్చని డాక్టర్ మాధురి తెలిపారు.

## శ్రీరామనవమి ఉత్సవాలకు ముమ్మరంగా ఏర్పాట్లు

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన శబరి గోదావరి సంఘము తీరంలో మండలంలోని శ్రీరామగిరి గ్రామం వద్ద కొండపై వెలసి ఉన్న శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామనవమి ఉత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఎండోమెంట్ అధికారులు, ఆలయ చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు కమిటీ నెంబర్లు, స్థానిక పంచాయతీ అధికారులు ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. భక్తుల సౌకర్యార్థం గ్రామంలోనూ కళ్యాణ మండపం వద్ద చలువ పందిళ్లను ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా ఆలయానికి, మెట్లకు, గాలిగోపురానికి, ఆర్చి కి, కళ్యాణ మండపానికి వెల్లలు, రంగులు వేసి అందంగా



తీర్చిదిద్దుతున్నారు. అదేవిధంగా గ్రామంలోనూ ఆలయం వద్ద కళ్యాణ మండపం వద్ద విద్యుత్ దీపాలంకరణలను కూడా ఏర్పాటు చేస్తున్నారు.

అలాగే గ్రామంలో శానిటేషన్ పనులను కూడా పంచాయతీ సిబ్బంది చురుకుగా సాగిస్తుంది. ఎక్కడ తుప్పలు పొదలు గాని, బురద నీటి గుంటలు గాని అన్ని శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లి సిద్ధం చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం ఈ రాములోరు, ఈ శ్రీరాముని దర్శించుకొని ఏదైనా పనిమీద బయలుదేరితే ఆపని అవుతుందని విశ్వసిస్తారు. ఈ ఆలయంవద్ద జరిగే సీతారాముల కల్యాణంను తిలకించేందుకు, వేలేరుపాడు, కూనవరం, చింతూరు మండలాల నుంచే కాకుండా, చత్తీస్గఢ్ రాష్ట్రంలోని కుంట, ఒరిస్సా రాష్ట్రం లోని మోటు తదితర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుని, స్వామివారి కల్యాణాన్ని తిలకించి పునీతులవుతారు.

**ఈ ఏడాది రాముల వారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహిస్తాం.**

ఈ ఏడాది రాములవారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని ఆలయ చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు అన్నారు. 27వ తారీకు జరగబోయే రాముల వారి కళ్యాణానికి నవమి ఉత్సవాల కోసం గుడికి సంబంధించిన పనులను శరవేగంగా చేపిస్తున్నామని గత ఏడాది కంటే ఈ ఏడాది ఇంకా వైభవంగా శ్రీరామనవమిని జరిపేందుకు మా సాయి శక్తులకు కృషి చేస్తున్నామని అన్నారు.

## టీబీ వ్యాధి సోకిందని భయం వద్దు

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

టీబీ (క్షయ) వ్యాధి సోకిందని భయ పడవద్దు అని, చికిత్స పొందితే పూర్తిగా నయం అవుతుందనీ రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాల వైద్యురాలు నీలు ఫర్ అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ నీలు ఫర్ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం టీబీ దే ర్యాలీ, మానవ హారం చేసి, టీబీ ప్రార్థన చేయటం నినాదాలు చేసి, చేయి చేయి కలుపుదాం టీబీ ని తరిమికోడదాం అని నినాదాలు చేశారు. రెండు వారలు మించిన దగ్గ టీబీ కావొచ్చు, టీబీ ఓడిపోతుంది దేశం గెలుస్తుంది, టీబీ అంటే భయం వద్దు చికిత్స ముద్దు, మనందరి పంతం టీబీ అంతం అని నినాదాలు చేశారు. ఈసందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ క్షయవ్యాధి తీవ్రంగా ఉన్న రోగులు ఇతరులతో సంభాషించడాన్ని పరిమితం చేసుకోవాలనీ, నవ్వేటప్పుడు, తుమ్మేటప్పుడు లేదా దగ్గేటప్పుడు నోరు కప్పుకోవడం చాలా ముఖ్యమని రోగి ఇతర వ్యక్తుల చుట్టూ ఉన్నప్పుడు ముఖ్యంగా చికిత్స యొక్క మొదటి కొన్ని వారాలలో సర్జికల్ మాస్క్ ధరించాలనీ అన్నారు. క్షయవ్యాధి నివారణ మరియు నియంత్రణకు బాసిల్లస్ కాల్మెట్-గ్వెరిన్ (బి సి జి) అనేది క్షయవ్యాధిని నిరోధించే 1921లో



ప్రవేశపెట్టబడిన లైవ్ అటెన్యూయేటెడ్ మైకో బాక్టీరియం బోవిస్ వ్యాక్సిన్ అని ఇది నవజాత శిశువులకు అత్యంత సాధారణ టీకా. బి సి జి టీకా కుష్టు వ్యాధి మరియు బురులి అల్సర్ నుండి కూడా రక్షిస్తుందనీ తెలిపారు. ఈకార్యక్రమంలో స్వర్ణలత ఆయుర్వేదిక్ డాక్టర్, పీ హెచ్ ఎన్ భద్రకాళి, హెచ్ఏ లు శ్రీనివాస్, సతీష్, సత్యనారాయణ, రత్తయ్య, ఏఎన్ఎం లు చంద్రమ్మ, మల్లేశ్వరి,మహేశ్వరీ, లక్ష్మి, పార్వతి, కనక, సిహెచ్ఓ లు పవన్, అనూష, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.18.97లక్షలు




ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా , పాలకొల్లు మండలం మరియు పట్టణంలో గల శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఈ రోజు హుండీలు తెరిచి లెక్కించగా 105 రోజులకు గాను రూ. 18,97,247/- వచ్చియున్నది. సదరు హుండీలు లెక్కింపు శ్రీ క్షీరపుర అన్నదాన సమాజం కార్యనిర్వహణాధికారి ఎన్. రంగరాజన్, శ్రీ సలాది వారి సత్రం కార్యనిర్వహణాధికారిని వి. నాగ జ్యోతి మరియు చినగోపురం కార్యనిర్వహణాధికారి బి.వి.వి.ఎస్. శంకర్ పర్యవేక్షణ లో ఆలయ కార్యనిర్వహణాధికారి ముచ్చెర్ల శ్రీనివాస రావు మరియు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ మీసాల రామచంద్ర రావు , ధర్మకర్తలు సమక్షంలో జరిగినది. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు, హుండీ కౌంటింగ్ సేవకులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి సన్నిధిలో ఎమ్మెల్సీలు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామివారిదేవస్థానమునందు మంగళవారం ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ కమిటీ చైర్మన్ కాంట్రాక్టర్ కాంట్రాక్టర్ ఇసాక్ భాష ఎమ్మెల్సీ నంద్యాల మరియు కౌరు శ్రీనివాస్ ఎమ్మెల్సీ కౌన్సిల్ కమిటీ మెంబర్ కొనితివాడ, ఎన్.వి.రామచంద్ర రెడ్డి ఎమ్మెల్సీ కౌన్సిల్ నెంబర్ కడప శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. వీరిని ప్రధాన అర్చకులు అనిల్ కిష్టప్ప ఆశీర్వచనం చేసి శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేసినారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రీజినల్ జాయింట్ కమిషనర్ వెంద్ర త్రినాథ్ పశ్చిమగోదావరి జిల్లా డిఈఓ హరి సూరి ప్రకాష్ ఆలయ కార్యనిర్వాహణ అధికారి



ముచ్చర్ల శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ మీసాల రామచంద్ర రావు మరియు ధర్మకర్తలు పాల్గొన్నారు.

### విశ్వగురు అవార్డ్ గ్రహీత పెద్దింటి కృష్ణవంశీకి ఎమ్మెల్యే బండారు అభినందనలు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట. మైక్రో ఆర్టిస్టుగా గుర్తింపు పొందుతూ 20 ప్రపంచ రికార్డులు సాధించి, అనంతరం సినీరంగంలోకి అడుగుపెట్టిన కొత్తపేటకు చెందిన సినీనటుడు పెద్దింటి కృష్ణవంశీకి విశ్వ గురు ఉగాది పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని విశాఖపట్నంలోని దస్పల్లా ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో



అందుకున్నారు. ఈ సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృష్ణవంశీ ని అభినందిస్తూ, ఆయన సాధించిన విజయాలు యువతకు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాలూరి సత్యానందరావు, కంఠం శెట్టి శ్రీను, పెద్దింటి రామం తదితరులు పాల్గొన్నారు.

## వ్యసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న మీ కోసం..

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం



ఏలేశ్వరం మండల కేంద్రం లో మండల వ్యవసాయ అధికారి ఏ.వి.రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం రైతన్నా మీకోసం వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ టి డి పి నాయకులు బొదిరెడ్డి గోపి, మూది నారాయణ స్వామి హాజరైయ్యారు . అర్బన్ నాయకులతో కలిసి రైతుల ఇంటి వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులను రాబోయే ఐదు సంవత్సరాలలో రైతునే రాజుగా చేయడానికి సంకల్పం చేసుకున్నారని దానిలో భాగంగా ఐదు ప్రధాన అంశాలను గూర్చి ఈ రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని వ్యవసాయ శాఖధికారి ఏ వి రాజేష్ తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు,అగ్రిటెక్, ఫుడ్ ప్రోసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా రైతులకు సబ్సిడీపై విత్తనాలు, యంత్ర పరికరాలు, డ్రోన్స్, సూక్ష్మ నీటి పారుదలకు సంబంధించి డ్రిప్, స్ప్రింకర్ పైపులను అందజేయడం జరుగుతుందని అదేవిధంగా రైతుల కోసం ఏపీ ఎయిమ్స్ రైతు యాప్ ను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని రైతులు ఈ యాప్ నందు రిజిస్ట్రేషన్ అవ్వడం ద్వారా ప్రస్తుత వాతావరణ పరిస్థితి, మార్కెట్ కి సంబంధించిన ధరలు, ముందస్తు చీడపీడల పరిస్థితి, పంట నమోదు వివరాలు, పంట నష్టం వివరాలు రియల్ టైంలో తెలుసుకోవచ్చని మరియు ఇతర వ్యవసాయ ఆధారిత వీడియోలు వీక్షించవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు దృష్టి పెట్టాలని తద్వారా తమ పంటలకు నాణ్యమైన దిగుబడితో పాటుగా ఇంటర్నేషనల్ స్థాయి గుర్తింపు రావడంతో ఆర్థికంగా మరింత బలపడవచ్చని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు సామంతుల గోపి , సామంతుల రాంబాబు , సామంతుల నీలంబరావు సామంతుల తమ్మారావు ,సామంతుల అప్పల స్వామి ,సామంతుల సత్యనారాయణ కర్రోతు గాంధీ కోరాడ అప్పల స్వామి , శంకన బాబ్జీ ,కోరాడ కృష్ణ మోహన్ గూనపు వీరఘువ , బొడ్డుకుండ సత్యనారాయణ బొడ్డుకుండ అచ్చి రాజు , గండేటి రామచంద్రరావు ,వి ఏ ఏ బి.మనోహర్,ఎం పీఈ ఓ డి.దివ్య చక్ర ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,గ్రామ కూటమి నాయకులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొనడం జరిగింది.

### జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన పై అవగాహన ర్యాలీ.

-డాక్టర్. తేజశ్వని

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం లోతట్టు గ్రామ పంచాయతీ అయిన మర్రివీడు గ్రామంలో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమము ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో చేపట్టిన ఈ కార్యక్రమము లో గ్రామ ప్రజలకు క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన (టీబీ) వ్యాది పై పోరాటం, డాట్ చికిత్స పై అవగహన కల్పించారు. మనమంతా టీ. బి అంతం అను నినాదముతో అవగాహన చేశామని డాక్టర్ తేజశ్వని తెలిపారు. ప్రజలందరూ( టీ.బి) క్షయ తదితరు వ్యాదుల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. మన సమాజాన్ని వ్యాధి నిరోధక దిశగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్విని తో పాటు స్కూలు ప్రధానో పాధ్యాయులు సన్యాసిరెడ్డి, ఉపాధ్యాయులు బోజి రెడ్డి, తదితరులు పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల అరికట్టే దిశగా కట్టుదిట్టమైన చర్యలు



ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా నూజివీడులో మంగళవారం డివిజనల్ స్థాయి సీఎంపీఓఎస్ (చైల్డ్ మ్యారేజ్ ప్రొహిబిషన్ ఆఫీసర్స్) సమీక్షా సమావేశం సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి డివిజన్, మండల స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, ఎంఆర్వోలు, మున్సిపల్ కమిషనర్, పోలీస్ మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా చైల్డ్ మ్యారేజ్ ప్రొహిబిషన్ యాక్ట్ అమలుపై సమగ్రంగా చర్చించారు. గత సమావేశం నుంచి ఇప్పటివరకు జరిగిన బాల్య వివాహాల పరిస్థితి, వాటిని అడ్డుకున్న చర్యలు, శాఖల సమన్వయంతో చేపట్టిన చర్యలను సమీక్షించారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, సమావేశాల నిర్వహణపై అధికారులు సూచనలు చేశారు. అదేవిధంగా వరకట్న నిషేధ చట్టంపై కూడా మార్గదర్శకాలు ఇచ్చారు. డివిజనల్ స్థాయిలో తొలిసారిగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించి, సంబంధిత మండలాల్లో కమిటీలను ఏర్పాటు చేశారు. లింగపాలెం, చింతలపూడి ప్రాంతాల్లో కూడా ఈ కేంద్రాలు ప్రారంభించనున్నారు.

ఈ సమావేశంలో నూజివీడు సిడిపిఓ విజయ కుమారి, నూజివీడు గ్రామీణ సీఐ కే. రామకృష్ణ, , ఆగిరిపల్లి ఎమ్మార్వో పి ఎన్ వి ప్రసాద్, ఏపీఎం దయాల రాజశేఖర్, ఎంఈఓ 1 హేబేలు, ఆగిరిపల్లి ఎంపీడీవో అబ్దుల్ సలాం, గుర్రం రాగమయి తదితరులు ఆగిరిపల్లి మండలం నుండి హాజరయ్యారు. అలాగే సీడీపీఓలు, డొమెస్టిక్ వైలెన్స్ విభాగం కౌన్సిలర్లు మరియు ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేయాలి



ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

పేదల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి బేతి కిశోర్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల పేదలకు 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలను మంజూరు చేసి, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించి, నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీగా ఇచ్చిన నిరుద్యోగ భృతి రూ. 3 వేలు, ప్రతి మహిళకు నెలకు రూ. 1500 ఆర్థిక సహాయం చేయించాలని డిమాండ్ చేశారు. వంట గ్యాస్ కొరత లేకుండా సరఫరా చేయాలని, బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్న వంట గ్యాస్ ను నియంత్రించాలని కోరారు. గ్యాస్ కొరత వలన హోటళ్లు తదితర వ్యాపారాలు మూతబడి హోటళ్ల కార్మికులు, యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక సంక్షోభంతో పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలను, చిరు వ్యాపారస్తులను ప్రభుత్వ ఆదుకోవాలని ఆయన అయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ తన వంతు బాధ్యతగా సిపిఐ నిరంతర పోరాటాలను సాగిస్తుందని చెప్పారు. పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ఎస్ రాధాకృష్ణ కు అందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పదం దుర్గారావు, మడకం దుర్గారావు, సరియం దుర్గమ్మ, సిహెచ్ రమణ, తెల్లం మునీశ్వరరావు, ఎం మల్లేశ్వరరావు, రత్నకుమారి, సంసోను, బి శ్రీనివాసరావు, బత్తిన సింగారమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితుల విషయంలో నిర్లక్ష్యం వీడండి

### ఎన్నికల హామీలను నెరవేర్చాలి – సిపిఐ

ప్రజాభూమి ప్రతినిధి–వేలేరుపాడు

పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులుగా మారే కుటుంబాలకు న్యాయం చేసే విషయంలో పాలకులు నిర్లక్ష్యం వీడాలని,కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వేలేరుపాడు నుండి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అన్ని ప్రాంతాలలో ర్యాలీ కార్యక్రమం చేపడుతున్నట్లు నాయకులు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త పించన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకి నెలకు 1500 రూపాయిలు ఇవ్వాలని, పెంచిన గ్యాస్, పెట్రోల్., డీజిల్ నిత్యావసర వస్తువుల ధరలు వెంటనే తగ్గించాలని, ఉపాధి హామి పథకానికి నాలుగు లక్షల కోట్లు నిధులు విడుదల చేయాలని, అర్హులైన ప్రతీ పేదవాడికి ఇంటి స్థలం, ఇల్లు తక్షణమే మంజూరు చేయాలని, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని,పెద్దవాగు ప్రాజెక్టు నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్స్ లో పేర్కొన్నారు. ర్యాలీ అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు కారం దారయ్య , జిల్లా కార్యవర్గ సభ్యులు పిట్టా



ప్రసాద్, మండల కార్యదర్శి బాడిశ రాము, నాయకులు బంధం నాగేశ్వరావు, మడివి కామయ్య, పిట్టా వీరయ్య, కరటం వెంకటేశ్వర్లు, బుడిబుటి జానుబాబు, బంధం రమాదేవి, మడకం విజయ్, గడుపుల భీమరాజు, కాకా ముత్యాలరావు, పిట్ట జయ, బంధం సుక్కమ్మ, బంధం జ్యోతి, సోడే చినమ్మి పెడకం వెంకటేశ్వరావు, మడకం దుర్గారావు, కుంజా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పరుగుల వీరుడు....

### నాగబాబును అభినందించిన జిల్లా కలెక్టర్!



ప్రజాభూమి ప్రతినిధి–కాకినాడ

ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు చండీఘర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సెక్టార్ బి7 హర్యానా రాష్ట్రంలో జరిగిన 5వ ఖేల్ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్ షిప్ లో పాల్గొని పరుగు పందెం లో 3 పతకాలు సాధించిన సామర్లకోట వాసి యాతం నాగబాబు ను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అభినందించారు. స్థానిక కలెక్టరేట్ లో మంగళవారం యాతం నాగబాబు జిల్లా కలెక్టర్ వారిని మర్యాదపూర్వకంగా కలిసారు. భీమవరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా ఉప మలేరియా అధికారిగా పనిచేస్తున్న యాతం శ్రీనివాస రావు, స్వస్థలం కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం, జల్లూరు రాపర్తి గ్రామానికి చెందినవారు. చండీఘర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సెక్టార్ బి7 హర్యానా రాష్ట్రంలో నిర్వహించిన 5వ ఖేల్ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్ షిప్ లో దేశంలోని 18 రాష్ట్రాలకు చెందిన 1400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాతం నాగబాబు 800, 400 మీటర్స్ పరుగు పందెంలో రెండు బంగారు పతకాలు, 1500 మీటర్స్ పరుగు పందెంలో కాంస్య పతకం పొందారు.

## క్షయ వ్యాధి వ్యాప్తి, నివారణ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం.



ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం.

క్షయ వ్యాధి వ్యాప్తి, నివారణ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్ అన్నారు. స్థానిక సామాజిక ఆసుపత్రి వద్ద వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం నిర్వహించారు. వ్యాధిపై ప్రజలలో అవగాహన కల్పించే దిశగా విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నెహ్రూ బొమ్మ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి, క్షయవ్యాధి వ్యాప్తి, నివారణ పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కరాటం సాయి చంద్రమోహన్ మాట్లాడుతూ ఒకరి నుండి ఒకరికి వ్యాప్తి చెందుతుందని, వ్యాధిగ్రస్తుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంచి ఆహారం, వైద్యుల పర్యవేక్షణలో మందుల వాడకం, తగిన వ్యాయామంతో వ్యాధి నుండి రక్షణ పొందవచ్చని అన్నారు. వ్యాధిగ్రస్తుల నుండి క్షయ వ్యాధి అంటువ్యాధిగా ఇతరులకు త్వరగా వ్యాపించే అవకాశం ఉంది కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వాసుపత్రులలో క్షయ వ్యాధికి ఉచితంగా మందులు అందిస్తారని, మందులను క్రమం తప్పకుండా వాడికి క్షయ వ్యాధి నుండి రక్షణ పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ కొండేపాటి రామకృష్ణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కరిమికొండ శివాజీ, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ బి. వసుంధర, ఎల్ టి లు సారధి, రవిరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో సూర్యఘర్ పథకం ప్రారంభం

- ఎస్సీ, ఎస్టీలు సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని ఏలూరు ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షులు బడేటి చంటి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూర్యఘర్ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సూర్యఘర్ పథకంలో భాగంగా జిల్లాలోనే ప్రప్రథమంగా ఏలూరు సత్రంపాడు ప్రాంతంలోని ఎమ్మార్సీ కాలనీ అంబేద్కర్ నగర్‌లో నివసిస్తున్న దేవా మోషే గృహంపై సౌర విద్యుత్ ఫలకాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బడేటి చంటి, లబ్ధిదారుడు మోషే చేతుల మీదుగా సౌర విద్యుత్ ఫలకాల వ్యవస్థను ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతి పథకం ప్రజలకు ఎంతో మేలు చేస్తోందన్నారు. సూర్యఘర్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ గృహాలపై రెండు కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్ ఫలకాలను ఉచితంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా నెలకు సుమారు 240 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని చెప్పారు.

ఇందులో 200 యూనిట్ల వరకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుండగా, మిగిలిన 40 యూనిట్ల విద్యుత్తును విద్యుత్ శాఖ కొనుగోలు చేసి లబ్ధిదారునికి చెల్లింపులు చేస్తుందని వివరించారు. అలాగే ఇతరులు కూడా తమ గృహాలపై సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు



చేసుకోవాలనుకుంటే ప్రభుత్వం రూ.78 వేల వరకు సబ్సిడీ అందిస్తుందని పేర్కొన్నారు. ఆర్టీసీ విజయవాడ జోన్–2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వారికి వెసులుబాటు కల్పించే పథకాలకు ప్రభుత్వాలు శ్రీకారం చుట్టాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ సౌర విద్యుత్తును వినియోగిస్తే విద్యుత్ ఖర్చులు తగ్గించుకోవచ్చని అన్నారు.

ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ఈ సాల్మన్ రాజు మాట్లాడుతూ జిల్లాలో తొలిసారిగా సూర్యఘర్ పథకం కింద ఏలూరులోని ఎస్సీ లబ్ధిదారుడి గృహంపై సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, చోడే వెంకటరత్నం, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు, క్లస్టర్ కో ఇన్‌చార్జ్ ఆర్ఎన్ఆర్ రాజేశ్వరరావు, డివిజన్ ఇన్‌చార్జిలు కొండే రాణి నిర్మల కుమారి, అట్లూరి రామకృష్ణ, డివిజన్ కో ఇన్‌చార్జిలు మద్దు ప్రసాద్, కేతినిడి కిషోర్, బిఎస్ఎన్ఎల్ అడ్వైజరీ బోర్డ్ డైరెక్టర్ లంకపల్లి మాణిక్యాలరావు, టిడిపి స్థానిక నాయకులు ముళ్ళపూడి అశోక్, వేల్పుల అరుణ, సతీష్, చందు, జనసేన నాయకులు వీరంకి పండు, బీజేపీ నాయకులు నడపన భాస్కరరావు, ఏపీ ఈపీడీసీఎల్ ఈఈ అంబేద్కర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## క్షయంపై జాగ్రత్తే జీవరక్ష - అవగాహనతోనే నియంత్రణ

ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని ఆగిరిపల్లి, సగ్గూరు, ఈదర ప్రాథమిక వైద్య శాలలో మంగళవారం ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ చేపట్టి గ్రామస్తులు, రోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ జగన్ మోహన్ రావు, డాక్టర్ మంజులా దేవి, డాక్టర్ సునందలు టీబీ (క్షయ వ్యాధి) గాలి ద్వారా వ్యాపించే అంటువ్యాధి అని, దగ్గు తుమ్ముల ద్వారా బాక్టీరియా ఇతరులకు చేరుతుందని తెలిపారు. ముందుగానే గుర్తించి వైద్యుల సూచనల మేరకు పూర్తిస్థాయి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందని, శుభ్రత, పోషకాహారం, రోగనిరోధక శక్తి పెంపుతో ఈ వ్యాధిని నివారించవచ్చని వివరించారు. అవగాహన ర్యాలీలో హాస్పిటల్ సిబ్బంది ఆశాలు ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడలో టౌన్ ప్లానింగ్ కార్యకలాపాలపై సమీక్ష

ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ

కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో అమలవుతున్న లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్' తో పాటు ఇతర టౌన్ ప్లానింగ్ కార్యకలాపాల పురోగతిపై మంగళవారం సమగ్ర సమీక్షా నిర్వహించారు. కాకినాడ స్మార్ట్ సిటీ సమావేశ మందిరంలో డిసిపి కెవి కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి టౌన్ ప్లానింగ్ రీజినల్ డైరెక్టర్ సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రస్తుత పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ సిబ్బంది, ఎల్టిపిఎస్ అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు. సమావేశంలో ముఖ్యంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం, పెండింగ్ కేసుల క్లియరెన్స్, ఫీల్డ్ స్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, ప్రజలకు అందుతున్న సేవల వేగం వంటి అంశాలపై సవివరంగా చర్చించారు. దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత పాటించాలని,




నిర్దేశిత కాలపరిమితిలో పరిష్కారం ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనధికార నిర్మాణాల నియంత్రణ, పట్టణ ప్రణాళికా నిబంధనల అమలు, భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలపై కూడా దృష్టి సారించారు. నగర అభివృద్ధి దిశగా సమన్వయంతో పని చేయాలని నగర పాలక, కవుడా అధికారులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ రీజినల్ డైరెక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం టీపీ కార్యకలాపాలను వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అధికారులకు ఆదేశించడం జరిగిందని పేర్కొన్నారు. సమావేశంలో అధికారులు తమ విభాగాల పనితీరుపై వివరాలు అందించగా, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించడం జరిగిందన్నారు. నగర అభివృద్ధికి టౌన్ ప్లానింగ్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది కాకుండా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లొల్లలో రూ.3.80 కోట్లతో నిర్మించనున్న బ్రిడ్జికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే వాడపల్లి వెళ్లే భక్తులకు మరింత సౌకర్యం.

వాడపల్లి అభివృద్ధికి నిరంతరం కృషి.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పల్లెల్లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. లొల్ల – వాడపల్లి మార్గంలో రూ. 3.80 కోట్లతో నిర్మించనున్న బ్రిడ్జికి ఆయన మంగళవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే లొల్ల మీద నుంచి వాడపల్లి వెళ్ళే భక్తులకు మరింత సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. వేగంగా పనులు పూర్తి చేసి వీలైనంత త్వరగా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. కోనసీమ తిరుమల వాడపల్లి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఉచ్చిలి గ్రామంలో ముదునూరి వీరబాబు స్వంత నిధులు రూ.5లక్షలతో నిర్మించిన మంచి నీటి కుళాయిని ప్రారంభించారు. వేసవిలో తాగునీటి కొరత రాకుండా ఈ కుళాయి ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ముదునూరి వీరబాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,ముదునూరి వెంకటరాజు, కంఠంశెట్టి శ్రీనివాస్, కాయల జగన్నాథం, కొసంపూడి రామకృష్ణరాజు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొదుపు సంఘాల మహిళా వ్యాపార అభివృద్ధికి సంపన్నకారి పథకం వరం లాంటిది

### జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

ప్రజాభూమి ప్రతినిధి–కాకినాడ

స్వయం సహాయక సంఘ సభ్యులతో అనుసంధానమైన మహిళా వ్యాపార అభివృద్ధికి కొరకు రూపొందించబడిన ప్రత్యేకమైన “ సంపన్న కారి “ కార్యాక్రమం ఒక వరం లాంటిదని జిల్లా కలక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు . స్థానిక కలెక్టరేట్ లో మంగళవారం సంపన్న కారి కార్యక్రమానికి సంబందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆవిష్కరించారు.





ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాల వ్యాపారాలు ఒక స్థాయి తర్వాత మరింత అభివృద్ధి చెందడానికి సరైన మార్గదర్శకం, వ్యాపార ప్రణాళికలు , మార్కెట్ అంశాలపై అవగాహన లేకపోవడం , పెట్టుబడికి వనరులు లేకపోతే ఆ వ్యాపారాన్ని విస్తరించడం కష్టం గా మారుతుందన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి రూపొందించిన కార్యక్రమమే “ సంపన్న కారి “ కార్యక్రమమని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎంపికైన స్వయం సహాయక సంఘ మహిళా వ్యాపార వేత్తలు అనగా 12 లక్షలు పైబడి టర్నోవర్ చేయుచున్న (సర్వీస్ సెక్టర్ మరియు మ్యానిఫాక్చరింగ్ సెక్టార్ ) మహిళా సంఘ సభ్యురాలికి ఒక పద్దతిగా రూపొందించిన ఇంక్యుబేషన్ సహాయం పూర్తిగా ఉచితంగా అందిస్తామన్నారు . తద్వారా వ్యాపారాలను మార్కెట్ అనుగుణంగా మరింత ఆదాయం పెంచుకోవచ్చన్నారు . ఈ కార్యక్రమం ద్వారా ఎంపికైన వారికి కనీసం 18 నెలలు ఇంక్యుబేషన్ సహాయం అందించడంతో పాటూ లక్ష వరకు గ్రాంట్ లేదా నాలుగు లక్షల వరకు సున్నా వడ్డీ సదుపాయం మరియు వ్యాపార పరంగా శిక్షణ , మార్కెట్ అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు . కాకినాడ జిల్లాలో కూడా ఇందుకు అర్హత కలిగిన సంఘ సభ్యులు ఏప్రిల్ 15 వ తేదీలోగా సంబంధిత వెలుగు మండల మహిళా సమాఖ్య ఆఫీస్ లో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు జి.శ్రీనివాసరావు,అదనపు పథక సంచాలకులు జిలానీ మరియు సిబ్బంది పాల్గొన్నారు .

## రెడ్డిపల్లి సర్పంచ్‌కు అభినందనల వెల్లువ

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కి టిబి.యుక్త పంచాయతీ గా ఎన్నిక కాబడిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ కు జిల్లా జాయింట్ కలెక్టర్ జె.సి.నిశాంతి తదితరులు



అవార్డు అందిదించి ఘనంగా సత్కరించారు. గత అయిదు సంవత్సరాలుగా రెడ్డిపల్లి గ్రామ అభివృద్ధిలో భాగ స్వామ్యమవుతూ నిరంతరం గ్రామం కోసం పాటుపడ్డారని అన్నారు. ఈ కార్యాక్రమం లో జ్యోతి, వీరవేణి, డి.ఎం.హెచ్.ఓ దుర్గారావు,దొర,భరతలక్ష్మి ,తదితరులు పాల్గున్నారు, కార్యదర్శి గణపతి పద్మజ సతీష్, దొరబాబు, శివ,మహేష్ కుమార్ సచివాలయ ఉద్యోగులు గ్రామ ప్రజలు మంత్రి వాశంశెట్టి సుబాష్, ఎంఎల్ఏ ఆనందరావు, ఎంపి జి. హరీష్ అభినందనాలు తెలియజేసారు.

## పిఆర్సీ కమిషన్ ను నియమించాలి

### -యూటిఎఫ్ రణభేరిలో జిల్లా ఉపాధ్యక్షులు జిహెచ్ బాబు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని యూటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జిహెచ్ బాబు కోరారు. స్థానిక రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో యూటిఎఫ్ ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. జరపడం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా పిఆర్సీ కమిషన్ ను నియమించాలని, పిఆర్సీ కమిషన్ ను నియమించే వరకు 29% ఐఆర్ ప్రకటించాలన్నారు. సిపిఎస్ రద్దు చేయాలని, డిఏ బకాయలు వెంటనే విడుదల చేయాలని కోరారు. దీనికి తోడు పిఎఫ్ రుణాలు, మెడికల్ రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మెమో నెంబర్ 57 వర్తింపచేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించాలని

## 'బెల్టు' జోరు- పెడదారి పడుతున్న యువత

ప్రజాభూమి ,ఎన్ పి కుంట

మండల పరిధిలోని పలు గ్రామాల్లో బెల్ట్‌షాపుల దందా జోరుగా సాగుతోంది. మారుమూల గ్రామాలు మత్తులో తూలుతున్నాయి. గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా యాదేచ్ఛగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. అనేక మంది బెల్టుషాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కాపురాలు వీధి పాలవుతున్నాయి. ఈ విషయంలో మహిళల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. అటు ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బెల్ట్ షాపులు ద్వారా మద్యం అమ్మకాలు లక్షల రూపాయల్లో జరుగుతున్నాయి. ఎక్సైజ్ అధికారుల అండదండలతోనే మండల వ్యాప్తంగా ఊరూరా బెల్టుషాపులు నడుస్తున్నాయి. ఈ షాపులన్నీ ఎక్స్చేంజ్ శాఖ కనుసన్నల లోనే నడుస్తున్నాయని స్థానిక మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడమే ఓటమి ప్రభుత్వ ధ్యేయమని టిడిపి నేతలు పేర్కొన్నారు. మంగళవారం హిందూపురం రూరల్ మండలం చలివెందుల పంచాయతిలో రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ, రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ ధరలతో అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా రైతుకు ఆవసరమైన ఎరువులు, విత్తనాలను సబ్సిడీ ధరలతో అందిస్తున్నట్లు చెప్పారు. రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను అర్హత ఉన్న రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు అందించిన సందర్భంగా ఇంటింటి వెళ్లి కరపత్రాలను రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, హిందూపురం మండలం టీడీపీ కన్వీనర్ హెచ్.ఎన్.రాము, సింగిల్ విండో అధ్యక్షులు శంకర్, మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి, వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్, నాయకులు రామచంద్ర, విజిరెడ్డి, కుమార్, రమేష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఆర్డీటీ (ఆర్ డి టి) కి అనుమతులు లభించడం ఆనందదాయకం

### --- ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



ప్రజాభూమి, పుట్లూరు.

రాయలసీమ ప్రజల తరపున మంత్రి నారా లోకేష్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరిపి రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ( ఆర్డీటీ ) సేవలు కొనసాగేందుకు శాశ్వత పరిష్కారం తీసుకురావడం నిజంగా అభినందనీయం. యువగళం పాదయాత్రలో అనంతపురం జిల్లాలో పర్యటించిన సమయంలోనే ఆర్డిటి సేవలు యథావిధిగా కొనసాగాలని నారా లోకేష్ హామీ ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే. ఆ హామీని నిలబెట్టుకుంటూ అధికారంలోకి వచ్చిన వెంటనే ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాని కలిసి ఈ సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లడం ద్వారా పరిష్కారం సాధించడం గొప్ప విషయం.1969 నుండి లక్షలాది మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ అనంతపురం జిల్లాకు ఒక వరంలాంటిది. విద్య, వైద్యం, సంక్షేమం, గ్రామీణాభివృద్ధి వంటి అనేక రంగాల్లో ఈ సంస్థ అందిస్తున్న సేవలు అపారమైనవి. ముఖ్యంగా పేదలు, దళితులు, ఆదివాసీల అభివృద్ధికి ఈ సంస్థ చేస్తున్న కృషి ప్రశంసనీయం. గతంలో ఎఫ్‌సీఆర్ఏ రీన్యువల్ విషయంలో కేంద్రం నిర్లక్ష్యం చూపినప్పటికీ, అప్పటి ప్రభుత్వం దానిపై సమర్థంగా స్పందించలేకపోయింది. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆర్డీటీ సేవలు నిలిచిపోకుండా చూసేందుకు చొరవ తీసుకోవడం అభినందనీయం. పేదల సంక్షేమం కోసం దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఈ సంస్థ సేవలు మరింత విస్తరించేందుకు కూటమి ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా నిలుస్తుంది. నారా లోకేష్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ చొరవ అనంతపురం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది" అని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు.


## మెగా ఉచిత కంటి వైద్య శిబిరం మరియు హార్ట్ చెకప్ క్యాంప్ ను సద్వినియోపరుచుకోండి

ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల పట్టణ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం 26 న గాంధీ బొమ్మ సమీపానగల పంచాయతీ కార్యాలయం ఆవరణలో శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కంటి విభాగం వారు మెగా ఉచిత కంటి వైద్య శిబిరం మరియు హార్ట్ చెకప్ క్యాంప్ ఈసీజి ఏర్పాటు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి పరీక్షలు చేసి కంటి శుక్లము మరియు కంటి పై పొర ఉన్నవారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించెదరు. పోరుమామిళ్ల పట్టణ చుట్టుపక్కల పరిసర ప్రాంతాల వారు ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో చికిత్స చేయించుకుని సద్వినియోగపరచుకో గలరు. క్యాంపు శిబిరంలో పరీక్ష చేయించుకున్న వారికి ఆపరేషన్ కొరకు రానుపోను ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది. ఆపరేషన్ అవసరమైన వారు ఒరిజినల్ ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్ కార్డు, తమ సెల్ నెంబరు, రెండు జతలు బట్టలు, దుప్పటి తీర్చుకోగలరు అని తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం గురువారం రోజున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సర్పంచ్ యనమల సుధాకర్ ఆధ్వర్యంలో పంచాయతీ ఆఫీస్ నందు నిర్వహించెదరు.

# ప్రజల పక్షాన నిలిచిన రాష్ట్ర ప్రభుత్వం - ఆర్డిటి సమస్యకు శాశ్వత పరిష్కారం.

- లక్షలాది పేదలకు ఊరట -- ఆర్ డి టి కార్యకలాపాలకు మళ్లీ మార్గం సుగమం..!
- పేదల జీవితాల్లో మళ్లీ వెలుగు -- ఆర్డిటి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ అనుమతుల పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- సీఎం నారా చంద్రబాబు నాయుడు చొరవతో అనంతపురానికి ఊరట
- రాష్ట్ర ప్రభుత్వ చొరవతో అనంతపురం గ్రామీణ అభివృద్ధికి కొత్త ఊపిరి.





ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం జిల్లాలో లక్షలాది పేద కుటుంబాల జీవితాలకు ఆధారంగా నిలిచిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కు సంబంధించిన సమస్యలు పూర్తిగా పరిష్కారమవడం పట్ల అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సంతోషం వ్యక్తం చేశారు. కరువు, పేదరికం, వెనుకబడిన పరిస్థితుల్లో జీవిస్తున్న అనంతపురం ప్రజలకు ఆర్ డి టి అనేది ఒక ఆశాకిరణం అని అన్నారు. దశాబ్దాలుగా ఈ సంస్థ విద్య, వైద్యం, ఉపాధి, మహిళా సాధికారత రంగాల్లో వేలాది గ్రామాలకు సేవలు అందిస్తూ లక్షలాది కుటుంబాలకు బలంగా నిలిచిందన్నారు. అయితే విదేశీ విరాళాల నియంత్రణ చట్టం ఎఫ్ సి ఆర్ ఏ అనుమతుల్లో ఏర్పడిన అడ్డంకులు, విదేశీ నిధుల ప్రవాహంలో వచ్చిన అంతరాయం కారణంగా ఈ సంస్థ కార్యకలాపాలు మందగించి, గ్రామీణ అభివృద్ధి పనులు ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనివల్ల అనేక పేద కుటుంబాల్లో అనిశ్చితి, ఆందోళన నెలకొంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర టెలికమ్యూనికేషన్ల శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఉమ్మడి అనంతపురం జిల్లా మంత్రులు, శాసనసభ్యులు కేంద్ర ప్రభుత్వంతో అనేక చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి విశేష కృషి చేశారన్నారు. ఈ సమస్య తీవ్రతను గుర్తించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పార్లమెంట్‌లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, అనంతపురం ప్రజల ఆవేదనను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాప్రతినిధుల సమన్వయంతో జరిగిన నిరంతర ప్రయత్నాలు ఫలించి, కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అన్ని అడ్డంకులను తొలగించడం ద్వారా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కార్యకలాపాలకు మళ్లీ మార్గం సుగమం అయిందన్నారు. ఈ సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, అలగే సహకరించిన ఎన్డీఏ కూటమి లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు అనంతపురం ప్రజల తరపున ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్డీటీ సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నియమింపబడిన కమిటీలోని తన తోటి కమిటీ సభ్యులు సానా సతీష్ కి, టీడీపీ పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణ దేవరాయలుకి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అందరి సమన్వయ సహకారంతో ఈ సమస్య త్వరితగతిన పరిష్కారం పొందిందన్నారు. జిల్లా ప్రజల ఆకాంక్ష నెరవేరిందన్నారు. ఈ నిర్ణయం కేవలం ఒక సంస్థ పునరుద్ధరణ మాత్రమే కాదు, ఇది అనంతపురం జిల్లాలోని లక్షలాది పేద ప్రజల జీవితాల్లో మళ్లీ ఆశలు నింపిన చారిత్రాత్మక నిర్ణయం. ఇకపై ఆర్ డి టి సేవలు మరింత వేగంగా కొనసాగి, గ్రామీణ అభివృద్ధికి కొత్త ఊపిరి పోస్తాయని, అనంతపురం అభివృద్ధికి ఇది ఒక కీలక మలుపుగా నిలుస్తుందని ఎంపీ అంబిక ఆశాభావం వ్యక్తం చేశారు.

# అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

డ్రగ్స్, గంజాయి సమస్యను అరికట్టడంలో అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలని, జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మాదకద్రవ్యాలు, గంజాయి నియంత్రణ చర్యలు -- అవగాహన కార్యక్రమాల సమీక్షకు సంబంధించి ఎన్కోఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్, ఎన్ సి ఓ ఆర్ డి జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో డీ-అడిక్షన్ సెంటర్‌కు సంబంధించి మెడికల్ ఆఫీసర్ మరియు స్టాఫ్ ఖాళీలు ఇప్పటికే ఎంపిక ప్రక్రియ పూర్తయినప్పటికీ నియామకాలు జరగలేదని, ఈ ప్రక్రియను 3 రోజుల్లో పూర్తి చేయాలని, డీ-అడిక్షన్ సెంటర్ పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలని ఆదేశించారు. ప్రిజన్ వార్డ్ కు అవసరమైన మరమ్మతులు చేయాలన్నారు. విద్యార్థులకు అక్రమంగా టొబాకో ఉత్పత్తులు సరఫరా చేస్తున్న వారిపై టాక్స్, ఫుడ్ సేఫ్టీ, పోలీస్, ఈగల్ మరియు ఇతర శాఖలు కలిసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కర్ణాటక సరిహద్దు మండలాల్లో కొంతమంది పశువుల ఆరోగ్య కారణాల పేరుతో గంజాయి మొక్కలను సాగు చేస్తున్నట్లు గుర్తించడం జరగగా, వ్యవసాయ శాఖ మరియు స్థానిక పోలీసులు కలిసి చట్టం యొక్క తీవ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇలాంటి కార్యకలాపాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖలు తమ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే సమయంలో ఈగల్ టీమ్ మరియు పోలీస్ శాఖను కూడా కలుపుకొని, నార్కోటిక్స్ అంశాలు,ఎన్ సి ఓఆర్డి సమావేశం ప్రాముఖ్యతపై వివరించి, కఠిన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. అన్ని విద్యాసంస్థల్లో కేవలం ప్రసంగాలు మాత్రమే కాకుండా డ్రాయింగ్, ఎస్సే రైటింగ్ వంటి కార్యక్రమాలను కూడా నిరంతరం నిర్వహించాలని డిఈఓ మరియు విద్యాసంస్థల యాజమాన్యాలను ఆదేశాలు జారీ చేశారు. నశా ముక్త్ భారత్ కార్యక్రమాలను చేపట్టాలని, ప్రతి హాస్టల్ లలో డ్రగ్స్ మరియు గంజాయిపై అవగహన కల్పించాలని, పోస్టర్ లను ఏర్పాటు చేయాలన్నారు. కళాశాలల్లో నోడల్ అధికారిని నియమించాలని, ప్రతి పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు ఏదైనా డ్రగ్స్ సంబంధిత సమాచారం ఉన్నచో పోలీస్ శాఖకు లేదా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. డ్రగ్ డిపార్ట్మెంట్‌కు సంబంధించి, ఎన్ ఆర్ ఎక్స్ డ్రగ్స్ అక్రమ విక్రయాలను పూర్తిగా నియంత్రించేందుకు, ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆన్‌లైన్ ద్వారా అక్రమంగా ఎన్ ఆర్ ఎక్స్ మెడిసిన్స్ ఆర్డర్ చేసి విక్రయిస్తున్న మెడికల్ షాపులపై ప్రత్యేక దృష్టి పెట్టి, తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "దేశాన్ని ప్రేమించే ఏ వ్యక్తి డ్రగ్స్ ముట్టుకోరు" అని ఐజిపి చెప్పిన విషయాన్ని తెలియజేశారు. అన్ని శాఖలు సమన్వయంతో అనంతపురం జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చాలన్నారు. గ్రామాల్లో గంజాయి సాగుపై కింది స్థాయి అధికారులకు, ఫారెస్ట్ బీట్ అధికారులకు, ఈగల్ అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972పై అవగాహన మరింత పెంచాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి, జిల్లా క్రైమ్ రికార్డు బ్యూరో (డిసిఆర్బి) సిఐ వలిభాష, జిల్లా అటవీ అధికారి శివరాం, గుంతకల్లు రైల్వే ఎస్పి వెంకటేశులు, ఎక్సైజ్ ఏఈఎస్ రేవతి, ఎపిఎస్ఆర్టిసి డిఎం శ్రీకాంత్, డివిఈఓ గురువయ్యశెట్టి, జిజిహెచ్ సూపరింటెండెంట్ మల్లీశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారి ఎం.రవి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిసి వీర్రాజు, ఇంటెలిజెన్స్ బ్యూరో డిఎస్పీ రాజగోపాలన్, జిల్లా సిరికల్చర్ ఏడిఎస్ విజయ్ కుమార్, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, డ్రగ్స్ ఎడి ఓవి.కుమార్ రెడ్డి, లేబర్ అసిస్టెంట్ కమిషనర్ లావణ్య, ఈగల్ సెల్ అధికారి హనుమంతు, కమర్షియల్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్డిటి సేవలకు గుర్తింపు... ఎఫ్సిఆర్ఏ పునరుద్ధరణ - నేతల చిత్రపటాలకు పాలాభిషేకం



ప్రజాభూమి, ముదిగుబ్బ :

గ్రామీణాభివృద్ధి, పేదల సంక్షేమం కోసం దశాబ్దాలుగా సేవలందిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి)కు విదేశీ నిధుల నియంత్రణ చట్టం (ఎఫ్సిఆర్ఏ) అనుమతి పునరుద్ధరణ కావడంతో ముదిగుబ్బ మండలంలో మంగళవారం ఉత్సవ వాతావరణం నెలకొంది. ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచు ఫెర్రర్ విషయాన్ని అధికారికంగా ప్రకటించడంతో ప్రజలు, కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్థానిక కూటమి నాయకులు మాట్లాడుతూ, ఈ అనుమతి పునరుద్ధరణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం కీలకమైందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో ఈ విజయాన్ని సాధించామని తెలిపారు.ఆనందోత్సవాల భాగంగా ముదిగుబ్బలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ తుమ్మల మనోహర్, జనసేన నాయకుడు రెడ్డప్పతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల మనోహర్ మాట్లాడుతూ, ఆర్డిటి సంస్థ గత ఎన్నో ఏళ్లుగా విద్య, వైద్యం, భూసంస్కరణ, వృక్షారోపణ, పేదలకు గృహనిర్మాణం, భూగర్భ జలాల పెంపు వంటి రంగాల్లో విశేష సేవలు అందిస్తున్నదని కొనియాడారు. గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలనలో ఆర్డిటి పాత్ర అపూర్వమని పేర్కొన్నారు. ఎఫ్సిఆర్ఏ అనుమతి పునరుద్ధరణతో ఆర్డిటి చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని, మరిన్ని గ్రామాలకు సేవలు విస్తరించే అవకాశం ఉందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజాప్రతినిధులు, పలు సామాజిక సంస్థలు, జిల్లా వాసులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కూచు సోము, గోనుగుంట్ల సూరి, గ్రామాధ్యక్షులు రఫీ, ఉత్తమ నాయుడు, ఆనందు, చరణ్, నామ వినయ్, గుత్తా సూరి, గుత్తా కార్తీక్, బాలచంద్ర, రంగనాయకులు, ఐటీడీపీ గురు, ఎన్ఎస్పి కొట్టాల చంద్ర, బాలరాజు, అమరేశ్వర్ రెడ్డి, గొర్తి నందా, కొలసాని చంద్ర, నరసింహులు, జేబిఉల్లా, స్టూడియో అశోక్, బాలకృష్ణ, చిన్న ఉత్తప్ప, గాండ్ల చలపతి, హరి, ఏబిపల్లి సీనానాయక్, దొరిగిల్లు శంకర్, కుల్లాయప్ప, నాయక్, పెద్ద నారాయణస్వామి, మల్లెల నారాయణస్వామి, సానే వారి పల్లి బాబ్జాన్, చిలమకూరి రవి, నరేంద్ర, రామ్మోహన తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలి

### -రెవెన్యూ కార్యాలయం ముందు సిపిఐ నిరసన




ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం ప్రాంతంలో అర్హత కలిగిన పేదలందరికీ ఇంటి పట్టాల మంజూరు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. పేదలందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నిరసన వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. పేదలకు ఇంటి పట్టాల మంజూరు చేయాలని,శ అలాగే ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ప్రభుత్వం ఇవ్వాలని, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. అలాగే గత ప్రభుత్వం పేదలకు పట్టణాల్లో ఒక సెంటు, గ్రామీణ ప్రాంతాల్లో ఒకటిన్నర సెంటు ఇచ్చారని, ప్రస్తుత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాన్ని మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు.ప్రజలకు ఇల్లు అనేది ప్రాథమిక హక్కుల భాగమేనని రాజ్యాంగం చెబుతోందని, వెంటనే వాటిని ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు డీ.బాబు, సహాయ కార్యదర్శి మారుతి రెడ్డి, కార్యవర్గ సభ్యులు చాంద్ బాషా, శ్రీనివాసులు ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కమల్ భాష, కార్యవర్గ సభ్యులు అనూష, ముంతాజ్, మాబజాన్, కస్తూరి, నాగేంద్ర, కిషోర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘాల్లో పెరగనున్న వార్డులు

### -జనాభా ప్రాతిపదికన పెంపుకు ప్రభుత్వం ఉత్తర్వులు

### -గరిష్టంగా 52, కనిష్టంగా 23 వార్డులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికలకు వార్డుల సంఖ్య పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతమున్న వార్డులకు తోడు అదనంగా మరికొన్ని వార్డులు పెరగనున్నాయి. నగర పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ఈ ప్రక్రియ చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కనిష్టంగా ప్రతి మున్సిపాలిటీలో 23 వార్డులు ఉండేలా గరిష్టంగా 52 వార్డులుగా విభజించుకునేలా ప్రభుత్వం పేర్కొంది. ఎన్నికల నోటిఫికేషన్ కు ముందుగానే ఈ ప్రక్రియను పూర్తిచేసేలా పురపాలక సంఘాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లకు ఉత్తర్వులు జారీ చేసినట్టు సమాచారం. ప్రజలకు మరింత మెరుగైన సేవలు తక్షణమే అందించాలన్న ఉద్దేశంతో వార్డుల పునర్విభజనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం కార్పొరేషన్ తో పాటు హిందూపురం, తాడిపత్రి, ధర్మవరం, కదిరి, రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుంతకల్లు, గుత్తి, పామిడి, మడకశిర, పెనుకొండ వంటి పురపాలక సంఘాలు, నగర పంచాయతీలు ఉన్నాయి. జనాభా ప్రాతిపదిగిన ఆయా మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో వార్డుల సంఖ్య గణనీయంగా పెరగనున్నాయి. ప్రత్యేక హోదా కలిగిన హిందూపురం మున్సిపాలిటీలో ఇప్పటికే 38 వార్డులు ఉండగా జనాభా ప్రాతిపదికన ఆ వార్డుల సంఖ్య 52 కు పెరిగే అవకాశాలు ఉన్నాయి. దీని ద్వారా కౌన్సిల్ లో ఆయా పార్టీల ప్రాబల్యం కూడా పెరగనుంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రతి మున్సిపాలిటీ, నగర పంచాయతీలో కూడా వార్డుల సంఖ్య పెరగనున్నాయి.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య


# వ్యవసాయ సంక్షేమ పై రైతులకు విస్తృత అవగాహన - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

## మదనపల్లి అంకిశెట్టిపల్లి గ్రామంలో "రైతన్నా మీకోసం"కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్



ప్రజా భూమి బ్యూరో మదనపల్లి

జిల్లాలో అమలవుతున్న వ్యవసాయ సంక్షేమ కార్యక్రమాలపై రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం మదనపల్లి మండలం అంకిశెట్టిపల్లి గ్రామంలో నిర్వహించిన "రైతన్నా మీకోసం" కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని రైతులతో ప్రత్యక్షంగా ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను స్వయంగా తెలుసుకుని, కార్యక్రమం ద్వారా రైతులకు కలుగుతున్న ప్రయోజనాలపై అధికారులను ప్రశ్నించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతులకు సమగ్ర ప్రోత్సాహం అందించేందుకు పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. "రైతన్నా మీకోసం" కార్యక్రమాన్ని ప్రతి మండలంలో పకడ్బందీగా నిర్వహించి, ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ విధానాలు, పంటల ఎంపిక, ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపేందుకు వ్యవసాయం మరియు అనుబంధ రంగాల్లో వార్షికంగా కనీసం 15 శాతం వృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతును ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఐదు దశల్లో కార్యాచరణ అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు భూమి రికార్డులు, ఈ-క్రాప్ నమోదు లోపాలు, సర్వే నంబర్ల మార్పులు, బ్యాంకు రుణాల మంజూరు సమస్యలు, ఉమ్మడి ఖాతాల కారణంగా పాస్ పుస్తకాల జారీ ఆలస్యం వంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై స్పందించిన కలెక్టర్.. భూమి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా నిర్వహిస్తున్న "రెవిన్యూ క్లినిక్స్" ద్వారా ఇప్పటికే అనేక సంవత్సరాలుగా దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించామని తెలిపారు.రైతులు తెలిపిన తాజా సమస్యలను కూడా త్వరితగతిన పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ , జిల్లా మండల అభివృద్ధి అధికారి, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారిగా జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ



ప్రజా భూమి బ్యూరో మదనపల్లి

మదనపల్లి మున్సిపల్ కౌన్సిల్‌కు సంబంధించిన ఐదేళ్ల పదవీకాలం 2021 మార్చి 18 నుండి 2026 మార్చి 17 సాయంకాలం వరకు కొనసాగి, నిర్ణీత గడువు నాటికి పూర్తయినది. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ సంస్థలలో ఎన్నికైన ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసిన దృష్ట్యా, పరిపాలనలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలలో పరిపాలన బాధ్యతలను తాత్కాలికంగా ప్రత్యేక అధికారుల ద్వారా నిర్వహించనున్నది. ఈ క్రమంలో మదనపల్లి మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారిగా జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ నియమితులయ్యారు. మంగళవారం సాయంత్రం మదనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు మదనపల్లి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు అందుతున్న సేవలను మరింత మెరుగుపరచడానికి కట్టుబడి ఉన్నామని రోడ్లు,తాగునీటి సరఫరా, పారిశుధ్యం, కాలువల శుభ్రత, చెత్త నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ వంటి మౌలిక సేవలలో ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని, అలాగే నగర అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ పనులను వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అలాగే, ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనులు మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ వేగవంతంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు తమ సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేయాలని, వాటిని నిర్ణీత గడువులోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మున్సిపల్ పరిపాలన పారదర్శకంగా, సమర్థవంతంగా కొనసాగుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా మదనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ కు మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ సిబ్బంది, అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో గ్యాస్ కోసం ఆగని వినియోగదారుల కష్టాలు

- గ్యాస్ కోసం అర్ధ కిలోమీటర్లు క్యూలో పెట్టిన గ్యాస్ సిలిండర్లు
- ఎండను సైతం లెక్కచేయక క్యూలో నిలుచున్న వినియోగదారులు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని కడప రోడ్డు సమీపంలో ఉన్న హరిప్రియ గ్యాస్ గోదాం వద్ద మంగళవారం గ్యాస్ వినియోగదారులు గ్యాస్ కోసం ఆర్థిక కిలోమీటర్ పైన సిలిండర్ లో లైన్లో పెట్టి నిలబడా ల్సిన పరిస్థితి నెలకొంది. ఒకప్పుడు నీటి కరువులో నీటి కోసం బిందెలు ఏ విధంగా క్యూలో పెట్టి నీళ్ల కోసం వేచి చూస్తున్నాము ఇప్పుడు అదే విధంగా గ్యాస్ సిలిండర్లు క్యూలో పెట్టి గ్యాస్ కోసం ఎదురుచూస్తున్నామని వినియోగదారులు వాపోతున్నారు. గ్యాస్ బుక్ చేసి పది రోజులు పైన అవుతున్న ఓటిపి వచ్చిందే గాని మాకు గ్యాస్ ఇచ్చిన పాపాన పోలేదని వారు అంటున్నారు. అధికారులేమో గ్యాస్ వద్దకు వచ్చి మీరు ఎవరు ఇక్కడికి రావద్దు మీ ఇంటి వద్దకే గ్యాస్ వస్తుందని మాయమాటలు చెబుతున్నారు తప్ప గ్యాస్ వచ్చిన పాపాన పోలేదని వారు వాపోతున్నారు. గ్యాస్ బుక్ చేసి 20 రోజులైనా వాళ్ళు కూడా ఉన్నారని వాళ్లకు ఓటిపి నంబర్లు గ్యాస్ డెలివరీ చేసినట్టు చూపిస్తుందని వారు అంటున్నారు. మా గ్యాస్ ఎక్కడ పోయిందని ప్రశ్నిస్తే వాళ్ళు సమాధా నమే చెప్పడం లేదని వారు అంటున్నారు. రెవెన్యూ అధికారులు అక్కడికి వచ్చి తూతూ మంత్రంగా వారితో మతనాలు జరిపి వెళ్లిపోతున్నారు తప్ప గ్యాస్ వినియోదారులకు ఇప్పించిన పాపాన పోలేదని వారు అంటున్నారు. పట్టణంలో ఎక్కడ చూసినా హోటల్లో,గ్యాస్ సిలిండర్లు దర్శనమిస్తు న్నాయి తప్ప వినియోగదారులకు ఇవ్వకపోవడాని కి గల కారణమేమిటి అని వారంటున్నారు. రావలసిన గ్యాస్ ను బ్లాక్ మార్కెట్ కు తరలించి ఉంటారని వారు వాపోతున్నారు. మా గ్యాస్ బుక్ చేసినప్పటికీ ఎందుకు ఇవ్వడం లేదని అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని వారు ప్రశ్నిస్తున్నా రు. ఈ గ్యాస్ కష్టాలు ఎన్ని రోజులు ఈ విధంగా ఎండకు ఎన్ని రోజులు వేచి ఉండాలని పరిస్థితి నెలకొనిందని వారు అంటున్నారు. ఓ పక్క అధికారులు వినియోగదారులకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలని గ్యాస్ ఏజెన్సీ వారికి చెప్పినప్ప టికీ వారు అధికారుల మాటలను లెక్కచేయకుండా కనీసం మంచినీళ్లు కూడా పెట్టలేదని సేమియానా లు కూడా ఏర్పాటు చేయలేదని ఎండకు తట్టుకో లేక ఉన్నామని వారు అంటున్నారు. పట్టణంలో రెవెన్యూ అధికారులు తూతూ మంత్రంగా దాడులు నిర్వహించి కొన్ని గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకొని వారి మీద నెపం లేకుండా చేసుకునేందు కు ప్రయత్నం కొనసాగించాలని వారు అంటున్నా రు. అవి కూడా కొంతమందికి సంబంధించిన గ్యాస్ హోటళ్లపై దాడులు నిర్వహించడం మిగిలిన వారిపై దాడులు నిర్వహించకపోవడం ఏంటని కొంతమంది ప్రజలు గుసగుసలాడుతున్నారు. కొంతమంది హోటల్ యజమానులు అధికారులు దాడులు నిర్వహిస్తున్నారని హోటలను మూసి వేయడం జరిగిందని వారు ఏ విధంగా మూసివేశారు అర్థం కాలేదని దీని వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని వారు అంటున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికా రులు ఉన్నతాధికారులు స్పందించి పులివెందుల లో పట్టిపీడిస్తున్న గ్యాస్ కష్టాలను కడతేర్చాలని వారు కోరుతున్నారు.

# లయోలా లో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ రోవర్స్ యూనిట్ ప్రారంభించిన ఫాదర్ జోజిరెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

స్థానిక పులివెందుల పట్టణం లోని లయోలా డిగ్రీ కళాశాలలో నేడు ప్రిన్సిపాల్ ఫాదర్ జోజిరెడ్డి , కళాశాల స్కౌట్ ఇంచార్జి సాయి నరేంద్ర కుమార్ రెడ్డి ఆధ్వర్యం లో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ రోవర్స్ యూనిట్ ను ప్రారంభించడం జరిగినది. ఇందుకుగాను ముఖ్య అతిథులుగా కడప జిల్లా భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ సభ్యు లు అసిస్టెంట్ సెక్రటరీ ఖాదర్ భాష, సంయుక్త కార్యదర్శి వెంకట సుబ్బయ్య, అసిస్టెంట్ కమిషనర్ అమర్నాథ్ బాబు, రోవర్స్ యూనిట్ లీడర్ అహమ్మద్ విచ్చేసి, రోవర్సు కు స్కార్ఫ్, ఓగళ్ వేసి ఆహ్వాన పలికారు. అనంతరం స్కౌట్స్ అండ్ గైడ్స్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించి, భవిష్యత్‌లో వీటివల్ల వచ్చే ఉపయోగాలు,కొన్ని విషయాలను తెలియచేసారు. కార్యక్రమంలో కళాశాల రోవర్స్, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు

# టీబి వ్యాధి పట్ల శ్రద్ధ వహించండి

## -ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీ




ప్రజాభూమి,పులివెందుల

టీబీ వ్యాధి పట్ల శ్రద్ధ వహించాలి అని అర్బన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం టీబి యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా పాత ప్రభుత్వ ఆసుపత్రి నుంచి గాంధీ సర్కిల్ వరకు టీబీ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎస్సై మధుసూదన్ రెడ్డి,వైద్యులు శాంతి కుమార్, ప్రత్యూష, ప్రథమ చికిత్స కేంద్రం సూపర్వైజర్ సతీష్ కుమార్, మల్టీపర్పస్ హెల్త్ సూపర్వైజర్ కృష్ణవేణి,నాగ్ల నాయక్ లు టీబీ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి లు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం వారు మాట్లాడుతూ ప్రారంభ దశలోనే క్షయ వ్యాధిని నివారించుకోవచ్చు అని వారు తెలిపారు. అధిక దగ్గు, బరువు తగ్గడం తదితర లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రిలో టీబీ పరీక్ష చేయించు కోవచ్చు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో టిబి సంబంధించిన సూది మందులు ఉచితంగా వేయ డం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ దగ్గు ఎక్కువగా వచ్చేటప్పుడు పరీక్షలు చేయించుకోక నిర్లక్ష్యం చేయకూడదన్నారు. నిర్లక్ష్యం చేస్తే ప్రమాదానికి దారితీస్తుందన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, వెంకటసుబ్బయ్య. టీబీ సూపర్ వైజర్ సుమ,భాగ్యలక్ష్మి, వలి, ల్యాబ్ టెక్నీషియన్ రాధాదేవి ఏఎన్ఎంలు ,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందుండాలి

## జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి

## ఓ టీ ఎఫ్ వారి క్రీడా సామగ్రి పంపిణీ చేసిన ఉషారాణి







ప్రజాభూమి,పులివెందుల

ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందుండాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్ పర్సన్ లింగాల ఉషా రాణి అన్నారు. కెనడా దేశానికి చెందిన ఓటీఎఫ్/ఎఫ్ఈఓ సంస్థ వారి సహకారం తో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో పులివెందుల లోని బాలికోన్నత పాఠశాల లో చేపట్టిన క్రీడా సామగ్రి అందజేత కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా మంగళవారం పాల్గొని విద్యార్థినులకు సామాగ్రిని అందజేశారు. ప్రధానో పాధ్యాయులు ఏ. సి.గంగిరెడ్డి అధ్యక్షతన నిర్వ హించిన ఈ కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ బాలికలు అవకాశాలను అందిపుచ్చుకుని చదువు తో పాటు క్రీడల్లోనూ ముందంజ వేయాలని, ధైర్యంగా మాట్లాడడం నేర్చుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు , గురువుల కష్టాన్ని గుర్తెరిగి నడచుకోవాలని, చదువును నిర్లక్ష్యం చేయకుండా కోరుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని బాలికల్లో స్ఫూర్తిని నింపారు. బాలికోన్నత పాఠశాలకు రావడం సంతోషదాయకాయకమని, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సాయం తప్పక అందిస్తా మని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం క్రిష్ణారెడ్డి, శైలజ,సేవాసమితి అధ్యక్షులు రాజు,ప్రధాన కార్యదర్శి మస్తాన్ బాషా, సభ్యులు చాంద్ బాషా,వ్యాయామ ఉపాధ్యాయు లు ఫ్రాన్సిస్, రమేష్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మారుతీ నగర్‌లో తాగునీటి సమస్య

## - ట్యాంకర్ ద్వారా తాత్కాలిక పరిష్కారం



ప్రజాభూమి, వేంపల్లె

మండలంలోని ఇడుపులపాయ పంచాయతీ పరిధిలోని మారుతీ నగర్ ఎస్సీ కాలనీలో పైప్‌లైన్ పగిలిపోవడంతో కాలనీ వాసులు తీవ్రమైన తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. పలు రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను స్థానిక వైసీపీ నాయకుడు పోతిరెడ్డి మహేష్, వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సూచనల మేరకు మహేష్ తన స్వంత వ్యయంతో నీటి ట్యాంకర్ ద్వారా తాగునీటిని సరఫరా చేయించారు. అత్యవసర సమయంలో సహాయం అందించిన నాయకులకు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు

## సిద్ధవటం తహసీల్దార్ హెచ్చరిక



ప్రజాభూమి, సిద్ధవటం: ప్రభుత్వ రెవెన్యూ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సిద్ధవటం మండల తహసీల్దార్ ఆకుల తిరుమల బాబు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలోని జంగాలపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 207లో సుమారు 25 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. అందులో కొందరు వ్యక్తులు సుమారు 3 ఎకరాల్లో మామిడి మొక్కలు నాటి ఆక్రమణకు పాల్పడ్డారని, గతంలో వాటిని తొలగించినా మళ్లీ నాటడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత రెండు రోజులుగా సదరు భూమిలో సర్వే నిర్వహిస్తున్నామని, ఆక్రమణలను పూర్తిగా తొలగించి భూమిని స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. రైతులు కేవలం తమకు పట్టా ఉన్న భూముల్లోనే సాగు చేసుకోవాలని, ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

# సీతారాముల సేవలో పద్మశాలీయులు తరించండి

## ఈ నెల 31న పట్టువస్త్రాల సమర్పణ



ప్రజాభూమి, సిద్ధవటం: ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని, స్వామివారితో పాటు సీతమ్మ తల్లి, లక్ష్మణ స్వామికి పట్టువస్త్రాలు, సారె సమర్పించే వేడుకను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన, చేనేత విభాగం కార్యదర్శులు పిలుపునిచ్చారు. మాధవరం-1 గ్రామంలో సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్, చేనేత విభాగం కార్యదర్శి శ్రీరాందాసు వెంకట్ ఈ మేరకు ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. పద్మశాలి సేవాసమితి ఆధ్వర్యంలో గత ఆరేళ్లుగా ఈ పట్టువస్త్రాల సమర్పణ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతోందని. ఈ నెల 31వ తేదీ (మంగళవారం) గరుడ సేవ పర్వదినాన ఉదయం 11 గంటలకు భక్తులందరూ ఒంటిమిట్ట ఆలయానికి చేరుకోవాలి. మధ్యాహ్నం 01:00 గంటకు ఆలయ మర్యాదలతో, శాస్త్రోక్తంగా స్వామివారికి పట్టుచీరలు సమర్పిస్తారు. భక్తిశ్రద్ధలతో పద్మశాలీయులు అందజేసే ఈ వస్త్రాలు నేరుగా స్వామివారికే చెందుతాయని నేతలు పేర్కొన్నారు. ఈ పుణ్యకార్యంలో కుల బాంధవులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# కూటమి ప్రభుత్వ ధ్యేయం రైతుల సంక్షేమమే



ప్రజాభూమి, సిద్ధవటం: రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశాల మేరకు, కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని దూదేకుల సంఘం స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు పేర్కొన్నారు. మంగళవారం సిద్ధవటం మండలం, మాధవరం-1 గ్రామంలోని 32వ నంబర్ బూత్ పరిధిలో "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన నేరుగా రైతుల ఇళ్లకు వెళ్లి, వారికి 'అన్నదాత సుఖీభవ' నిధులు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలు, ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పెగడ హరిప్రసాద్, మావిళ్ళ మురళి, భాష, శంకర్ రెడ్డి, నర్సింలు, కమాల్ బి మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్ మౌనిక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వంతాటిపల్లిలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ



ప్రజాభూమి, సిద్ధవటం: మండల పరిధిలోని వంచాటిపల్లి గ్రామ సచివాలయంలో మంగళవారం ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) నిర్వహించినట్లు ఏపీఓ నరసింహులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలోని కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పథకంలో భాగంగా గ్రామంలో గతంలో చేపట్టిన వివిధ పనులను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించామన్నారు. సామాజిక తనిఖీల్లో భాగంగా గ్రామసభ ఏర్పాటు చేసి, పనులకు సంబంధించిన రికార్డులు, కూలీల మస్టర్లను క్షుణ్ణంగా తనిఖీ చేశామని తెలిపారు. పనుల నాణ్యత, నిధుల వినియోగంపై కూలీలతో చర్చించామని, పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి లక్ష్మిరెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది, ఇతర గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే 'క్షయ' నిర్మూలన:

## భాకరాపేట జెడ్పీ పాఠశాలలో సదస్సు



ప్రజాభూమి, సిద్ధవటం: ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా భాకరాపేట (11వ బెటాలియన్) జెడ్పీ హైస్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. టీబీ పట్ల భయం అవసరం లేదని, సరైన సమయంలో చికిత్స తీసుకుంటే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సమీర్ బాష మాట్లాడుతూ, విద్యార్థులు రోగాలపై అపోహలు వీడి శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని సూచించారు. హెడ్మాస్టర్ పోతులూరయ్య, సైన్స్ టీచర్ రవికుమార్ ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మాజీ చైర్ పర్సన్ ఉషారాణి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికో న్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మంగళ వారం జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని వారికి సూచించారు. కూరగాయలు ఏరోజుకారోజు కొనుగోలు చేయాలన్నారు. గుడ్లు నాణ్యతగా ఉన్నాయా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె వంటశాలలో వండిన భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అమృత హస్తం సేవాసమితి అధ్యక్షుడు రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 8
బుధవారం 25 మార్చి 2025

# చంద్రగిరి కోట వద్ద క్షుద్రపూజల కలకలం



ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి కోట.

కోట పడమర రాజగోపురం ప్రవేశ ద్వారం వద్ద పూజలు. అర్థరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తుల ఆగడాలు. ఘటనా స్థలంలో పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, వింత ఆకృతులు. కోట పరిసరాల్లో భయాందోళనలో స్థానిక ప్రజలు. పురావస్తు శాఖ అధికారుల దృష్టికి వెళ్లిన వ్యవహారం. క్షుద్రపూజల విషయంపై ఆరా తీస్తున్న పోలీసులు. చారిత్రక కట్టడం వద్ద ఇలాంటి ఘటన జరగడంపై అక్కడకు విచ్చేసినటువంటి పర్యాటకులు సైతం పూర్తిగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దయచేసి ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని పోలీస్ యంత్రాంగాన్ని కోరుకుంటున్నారు.

# పేదల ఇంటి స్థలాల పై రేణిగుంట తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ధర్నా

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.




కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు మంజూరు చెయ్యాలి,ఇంటి నిర్మాణంకై ఐదు లక్షల రూపాయలు రుణాలు ఇవ్వాలని లేని పక్షంలో ఇంటి స్థలం ఇచ్చేంతవరకు బాడుగదారులకు ఇంటి బాడుగ ప్రభుత్వమే చెల్లించాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా రేణిగుంట తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం పేదలకు ఇంటి స్థలాలు అందేలా చూడాలని డిప్యూటీ తాసిల్దార్,కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వై యస్ మణి అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు డి రజాక్, వి కార్తీక్, మరియు భాను, తరుణ్, దాము, ఇంటిస్థలం లేని బాధితులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# దశాబ్దాలుగా కొనసాగుతున్న చొరబాట్లకు పరిష్కారం ఎక్కడ --పార్లమెంటులో ఎంపీ గురుమూర్తి ప్రశ్న

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.




తిరుపతి పార్లమెంట్ పరిధిలోని పులికాట్ సరస్సులో సుమారు 20 వేల మంది సంప్రదాయ మత్స్యకారులు గత రెండు దశాబ్దాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి లోక్‌సభలో ప్రస్తావించారు. రిజర్వ్ చేసిన మత్స్యకార ప్రాంతాల్లో పెద్ద యాంత్రిక పడవలతో పొరుగు రాష్ట్రాల మత్స్యకారులు అక్రమంగా చొరబడి వలలు, పడవలకు నష్టం కలిగించడమే కాకుండా, దాడులకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్య ఇప్పటికీ పరిష్కారం కాకపోవడంతో మత్స్యకారుల జీవనోపాధికి, శాంతి భద్రతలకు తీవ్రమైన ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రశ్నకు కేంద్ర మత్స్య శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సమాధానం ఇస్తూ, తీరప్రాంత జలాల్లో మత్స్యకార కార్యకలాపాల నియంత్రణ రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోనే ఉంటుందని తెలిపారు. మెరైన్ ఫిషింగ్ రెగ్యులేషన్ చట్టాల ద్వారా సంప్రదాయ మత్స్యకారులకు ప్రత్యేక జోన్‌లు కేటాయించి యాంత్రిక పడవల ప్రవేశాన్ని నిషేధించామని వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నివేదిక ప్రకారం తమిళనాడు, పుదుచ్చేరి ప్రాంతాలకు చెందిన యాంత్రిక పడవలు పులికాట్ సరస్సు సహా ఆంధ్రప్రదేశ్ జలాల్లోకి అక్రమంగా ప్రవేశిస్తున్న ఘటనలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం 2023మార్చి 29న ప్రాంతీయ మత్స్యకార నిర్వహణ మండళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పులికాట్ ముఖ్య ద్వారాల పూడికతీత, మత్స్యకారుల చొరబాట్ల నిరోధంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిపై ఎంపీ గురుమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న అక్రమ చొరబాట్లు, దాడులు, మత్స్యకారుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశాలను తక్కువగా అంచనా వేయడం ఆందోళనకరమన్నారు. ప్రాంతీయ మత్స్యకార నిర్వహణ మండళ్ల ఏర్పాటు సరిపోదని, తక్షణమే సంయుక్త తీర గస్తీ, కఠిన నిబంధనల అమలు, అక్రమ యాంత్రిక పడవల స్వాధీనం వంటి కఠిన చర్యలు తీసుకోకపోతే సమస్య మరింత తీవ్రమవుతుందని హెచ్చరించారు. పులికాట్ సరస్సు మరియు తీరప్రాంతాల్లో మత్స్యకారుల భద్రతకు కేంద్రం ప్రత్యక్ష బాధ్యత తీసుకుని, శాశ్వత అంతర్రాష్ట్ర సమన్వయ వ్యవస్థను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# (టీ.బీ) వ్యాధిపై అవగాహన ర్యాలీ, నిర్వహించిన డాక్టర్ చక్రపాణి

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆధ్వర్యంలో రేణిగుంట లోని ఒడ్డిమిట్టలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా క్షయ వ్యాధి నివారణ పై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా వర్కర్స్,కలిసి ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ ఈ సంధర్భంగా మాట్లాడుతూ రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి సంవత్సరం మార్చి 24న తేదీన ప్రపంచ క్షయవ్యాధి (టి,బి) దినోత్సవం జరుపుతమని, వ్యాధిపై ప్రజలలో అవగాహన పెంచడం, వ్యాధిని నిర్మూలించడం , సరైన చికిత్స గురించి ప్రజల్లో చైతన్యం తీసుకు రావడం దీని ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. (టి,బి)వ్యాధిని సరైన సమయంలో గుర్తిస్తే(,టి,బి) వ్యాధికి ఉచితంగా,పూర్తిగా నయం చేయగల చికిత్స అందుబాటులో ఉందని, లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని తెలిపారు. క్షయ వ్యాధి (టి,బి) అనేది మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల కలిగే అంటువ్యాధి. ఇది ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతుంది, కానీ శరీరంలోని ఇతర భాగాలకు కూడా వ్యాపించవచ్చు. (టి,బి) వ్యాధి గాలి ద్వారా, తుమ్మినప్పుడు లేదా దగ్గినప్పుడు వ్యాపిస్తుంది. కానీ దీనికి భయపడాల్సిన అవసరం లేదు. (టి,బి) సోకిన వ్యక్తి ఇతరులకు వ్యాప్తి చెందకుండా మాస్క్ ధరించాలి. మన దేశంలో, "నిక్షయ్ పోషణ్ యోజన" వంటి పథకాల ద్వారా ప్రభుత్వం ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు (టెస్టులు)మందులను అందజేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చక్రపాణి, (డి, పి ,ఎం ఓ) మునిసుబ్బరామిరెడ్డి, (టి,బి) సూపర్వైజర్ సుమశ్రీ ,లక్ష్మీ, సూపర్వైజర్,లు కామరాజు, శివ శంకర్, బాబు, నాగరాజు, (ఎ,ఎన్,ఎం) లు,ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.



# మ్యుటేషన్, 22 ఏ, రీ--సర్వే, కోర్టు కేసులు, రెవెన్యూ, పిజిఆర్ఎస్ క్యాస్ట్ వెరిఫికేషన్ ఐ వి ఆర్ ఎస్ లపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరతగతిన పరిష్కారం చూపాలి

## రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్. డా ఎస్. వెంకటేశ్వర్ .

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.




. మ్యుటేషన్, రెవెన్యూ, 22 ఏ, రిసర్వే పి జి ఆర్ ఎస్ , ఐ వి ఆర్ ఎస్ , క్యాస్ట్ వెరిఫికేషన్, రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులు తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు లతో కలసి వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేసి త్వరతగతిన పరిష్కరం చూపాలని జిల్లా కలెక్టర్. డా ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ మిని కాన్ఫిరెన్స్ హాలు నందు వర్చువల్ గా జిల్లా లోని అందరూ ఆర్డీఓలు, తహసీల్దార్లు సంబంధిత అధికారులతో మ్యుటేషన్,22 ఏ, రీ--సర్వే, కోర్టు కేసులు, రెవెన్యూ, పీజీ ఆర్ ఎస్ ఐ వి ఆర్ ఎస్ , రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులు తదితర అంశాలపై దిశా నిర్దేశం చేస్తూ బాధ్యతాయుతంగా అందరూ కలసి సమన్వయముతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో లబ్ధిదారులకు సంబంధించిన మ్యుటేషన్,22 ఏ, రీ--సర్వే రెవెన్యూ, ఇతర రెవెన్యూ సేవలు, పి జి ఆర్ ఎస్ ఐ వి ఆర్ ఎస్ క్యాస్ట్ వెరిఫికేషన్ తదితర అంశాలపై ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో జిల్లాలోని అందరూ ఆర్డీఓలు, తహసీల్దార్లు పూర్తిస్థాయిలో బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్. మాట్లాడుతూ,ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలవ్వాలంటే రెవెన్యూ అధికారుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగితే అది ప్రభుత్వంపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.మ్యుటేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని భూముల మ్యుటేషన్, పట్టాదారు పాస్‌బుక్ సవరణ, రికార్డుల నవీకరణ అంశాల్లో నిర్లక్ష్యం వహించకుండా నిర్ణీత గడువు లోపల పరిష్కారం చూపాలన్నారు. అలాగే పెండింగ్ మ్యుటేషన్ దరఖాస్తులను మండల స్థాయిలో ప్రత్యేక సమీక్షల ద్వారా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రీ--సర్వే రెవెన్యూ అంశాలపై స్పష్టత - రీ--సర్వే కారణంగా ఏర్పడుతున్న భూసరిహద్దుల సమస్యలు, రికార్డుల వ్యత్యాసాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. రీ--సర్వే రెవెన్యూ కేసుల్లో ఫిర్యాదులు రాకుండా ముందస్తుగా పరిశీలన చేసి, రైతులు మరియు భూస్వాములకు న్యాయం చేయాలని ఆదేశించారు.పట్టాదారు పాస్‌పుస్తకాలను సంబంధిత పట్టాదారులకే మాత్రమే అందించాలని స్పష్టంగా ఆదేశించారు. పట్టాదారుల కుటుంబ సభ్యులకు గానీ, బంధువులకు గానీ లేదా ఇతర వ్యక్తులకు గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ పాస్‌పుస్తకాలు ఇవ్వరాదని తెలిపారు. పాస్‌పుస్తకాల పంపిణీ సమయంలో సంబంధిత వ్యక్తి స్వయంగా హాజరుకావడం, గుర్తింపు పత్రాలు పరిశీలించడం,రికార్డుల సరిపోలిక నిర్ధారించుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన జరిగినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. పాస్‌పుస్తకాల దుర్వినియోగం, అవకతవకలకు తావు లేకుండా పారదర్శకతతో పంపిణీ జరగాలని స్పష్టం చేశారు. (పిజిఆర్ఎస్) లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారశీ చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని, తప్పుడు ఎండార్స్మెంట్ ఇవ్వరాదని ఆదేశించారు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు ప్రతి ఫిర్యాదును గడువులో తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**క్యాస్ట్ వెరిఫికేషన్ ప్రక్రియలో నిబంధనలు తప్పనిసరి.**

క్యాస్ట్ వెరిఫికేషన్ (కుల ధృవీకరణ) ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో, ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నిర్వహించాలని ఆదేశించారు. అర్హత కలిగిన వ్యక్తులకు మాత్రమే ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని, అసంపూర్ణ పత్రాలు, తప్పుడు సమాచారం ఆధారంగా సర్టిఫికెట్లు జారీ చేయరాదని స్పష్టం చేశారు. క్యాస్ట్ వెరిఫికేషన్ సమయంలోదరఖాస్తుదారుడి మూల ధృవపత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలి, రెవెన్యూ రికార్డులు, పూర్వ సర్టిఫికెట్లు సరిపోల్చాలి, అవసరమైతే క్షేత్ర స్థాయి విచారణ నిర్వహించాలన్నారు. ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం, అక్రమాలు చోటు చేసుకుంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**ఐ వి ఆర్ ఎస్ ద్వారా వచ్చిన కాల్స్‌కు తక్షణ స్పందన**

ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజలు చేసిన కాల్స్‌కు సత్వర స్పందనతో పాటు సమస్య పరిష్కారం కనిపించాలన్నారు. కేవలం కాల్ నమోదు చేయడమే కాకుండా, సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆర్డీఓలు, తహసీల్దార్లకు సూచించారు. ప్రతి ఆర్డీఓ, తహసీల్దార్ తమ పరిధిలోని రెవెన్యూ కార్యాలయాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు మర్యాదపూర్వక సేవలు అందించాలని, పారదర్శకతతో పని చేయాలని ప్రభుత్వ ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. అర్జీదారులు సమర్పించే ప్రతి దరఖాస్తు, ప్రతి ఫిర్యాదు మన సమస్యగా భావించి పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదేనని జిల్లా కలెక్టర్ తెలిపారు. శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి - శ్రీకాళహస్తి, ఏర్పేడు - పూడి, గుమ్మడి పూండి-గూడూరు, గూడూరు-రేణిగుంట, తిరుపతి - కాట్పడి సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, , రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. ఈ సమావేశంలో తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, బానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్ మాండ్, అనురాధ,భరత్ నాయక్, డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి, ఏపీ ఐ ఐ సి జోనల్ మేనేజర్ శ్రీవిజయ్ భరత్ రెడ్డి, ల్యాండ్ అండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్. అరుణ్ కూమర్, శ్రీ సిటీ మేనేజర్ భగవాన్, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు, వర్చువల్ గా తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూర్బన్ పంచాయతీగా సత్యవేడు - ఏప్రిల్ 24 నుంచి కొత్త రూర్బన్ పాలనకు శ్రీకారం

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



గ్రామీణ పరిపాలనలో పెనుమార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది.ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్లో కొత్త రూర్బన్ పాలనకు ఏప్రిల్ 24 నుంచి శ్రీకారం చుట్టనున్నారు. ఇప్పటికే దీనిపై పెద్ద ఎత్తున కసరత్తు చేసి జనాభా ప్రాతిపదికతో పాటు వార్షికాదాయం అనుసరించి రూర్బన్, గ్రేడ్ వన్, గ్రేడ్ 2, గ్రేడ్ 3 పంచాయతీలుగా విభజించారు.ఈ క్రమంలో పదివేల కన్న జనాభా, ఒక కోటి రూపాయల్లోపు వార్షిక ఆదాయం పరిగణలోకి తీసుకొని రూర్బన్ పంచాయతీగా సత్యవేడు పట్టణాన్ని ఎంపిక చేశారు. అలాగే మండలంలో 3000 నుంచి 10000 లోపు జనాభాను ప్రాతిపదికన తీసుకొని గ్రేడ్ వన్ పంచాయతీలుగా మదనంబేడు,దాసుకుప్పం,గ్రేడ్ 2 పంచాయతీలుగా 2000 నుంచి 3000 జనాభా ప్రాతిపదికను తీసుకొని చెరివి,ఇరుగుళం పంచాయతీలు ఎంపికయ్యాయి. దీంతో పాటు గ్రేడ్ 3 పంచాయతీలుగా 2000 లోపు జనాభా ప్రాతిపదికన అంబాకం,అలిమేలు మంగాపురం,ఆరూరు, చిన్నఈటిపాకం,జడేరి,కాదిర్వేడు,కాలమనాయుడు పేట,కన్నావరం,కొల్లడం,మల్లవారిపాలెం తూర్పు, పడమర,నరసరాజ అగ్రహారం,పెద్దఈటిపాకము, పుదుకుప్పం,రాజగోపాలపురం,రేపల్లెవాడ, శరణంబుదురు,వానెల్లూరు,వెంకటరాజుల కండ్రిగ పంచాయతీలు ఎంపికయ్యాయి. ప్రధానంగా రూర్బన్ పంచాయతీగా సత్యవేడు అప్గ్రేడ్ కావడం వల్ల నగర తరహాలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు కావడంతో పాటు పౌర సేవలు కూడా త్వరితగతిన అందనున్నాయి.దీంతో పాటు నగర పరిపాలన తరహాలో ఇంజనీరింగ్,ప్రణాళిక విభాగం,ప్రజారోగ్యం,రెవెన్యూ విభాగము ఏర్పాటు అవుతాయి. ఇందులో ఇంజనీరింగ్ విభాగం సిమెంటు రోడ్లు,డ్రైనేజీ,భవనాల నిర్మాణం వాటి పర్యవేక్షణ చూడనుండగా, ఇంటి అనుమతులు,మాస్టర్ ప్లాన్ వంటివి ప్రణాళిక విభాగం చూడనుంది.ఇక ప్రజారోగ్యం విభాగం చెత్త సేకరణ,దోమల నివారణ,పరిశుభ్రత, రెవెన్యూ విభాగం నుంచి పన్నులు వసూలు,ఆదాయ మార్గాలు పర్యవేక్షణ చేయనున్నారు. ఇందుకోసం రూర్బన్ పంచాయతీలలో గెజిటెడ్ హోదా ఉన్న అధికారులను ప్రభుత్వం నియమించనుంది.ఈ నేపథ్యంలోనే పంచాయతీ సెక్రెటరీ హోదాను పంచాయతీ డెవలప్మెంట్ అధికారులుగా మార్చారు.తద్వారా ఫైల్స్ క్లియరెన్స్,అభివృద్ధి పనులు వేగవంతం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.దీన్ని దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్ 24వ తేదీన జాతీయ పంచాయతీ దినోత్సవం పురస్కరించుకొని రూర్బన్ పరిపాలనకు శ్రీకారం చుట్ట నున్నట్టు సమాచారం.రాష్ట్రవ్యాప్తంగా 359 రూర్బన్ పంచాయతీ పరిపాలనకు తెర తీయనున్నారు.

# ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు

ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చిత్తూరు నగరంలోని జడ్పీ మీటింగ్ హాల్‌లో విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అతిథిగా చిత్తూరు 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ మహేశ్వర్ హాజరై విద్యార్థులు, వైద్య సిబ్బందికి అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మహేశ్వర్ మాట్లాడుతూ... సమాజంలో పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం యువతపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని తెలిపారు. మాదక ద్రవ్యాల బారిన పడితే వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబం మరియు సమాజం మొత్తం దెబ్బతింటుందని హెచ్చరించారు. యువత ఈ విషయంలో అప్రమత్తంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంబించాలని సూచించారు.అలాగే మహిళలు మరియు పిల్లలపై జరుగుతున్న నేరాల గురించి అవగాహన కల్పిస్తూ, ఇటువంటి ఘటనలను అరికట్టడానికి చట్టపరమైన చర్యలు కఠినంగా అమలు అవుతున్నాయని వివరించారు. ఎవరైనా ఇలాంటి నేరాలకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, భయపడకుండా ముందుకు రావాలని సూచించారు.- సైబర్ నేరాలపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఇన్‌స్పెక్టర్ గారు, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. తెలియని లింకులు, సందేశాలు లేదా కాల్స్ ద్వారా వచ్చే మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోకూడదని, అనుమానాస్పద సంఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు తెలియజేయాలని చెప్పారు.- ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించిన ఆయన, రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ వంటి నియమాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.- జిల్లా ఎస్పీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "ధైర్య స్పర్శ" కార్యక్రమం ద్వారా ప్రజలు భయపడే ప్రాంతాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, అవి ప్రజలు నిర్భయంగా సంచరించే సురక్షిత ప్రాంతాలుగా మార్చడమే లక్ష్యమని వివరించారు. మీ ప్రాంతంలో ఇలాంటి ప్రదేశాలు ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని, అలా చేస్తే వాటిని "ధైర్య స్పర్శ -- భయానికి ముగింపు, భద్రతకు ఆరంభం" ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వైద్యులు, నర్సులు మరియు సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రతి రైతు పాడిద్వారా ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు

## లేగ దూడల ప్రదర్శన కార్యక్రమంలో జడ్పిటిసి విజయలక్ష్మి.

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



ప్రతి రైతు పాడి ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందవచ్చునని తిరుపతి జిల్లా సత్యవేడు జడ్పిటిసి విజయలక్ష్మి చెప్పారు.మంగళవారం మండల పరిధిలోని పాలగుంట గ్రామంలో సర్పంచులు గోవిందస్వామి,రూబెన్ అధ్యక్షతన పశుసంవర్ధక శాఖ ఏడి మాదం అప్సర్ సయ్యద్ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్పిటిసి విజయలక్ష్మి మాట్లాడుతూ లేగదూడలు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె రైతులకు సూచించారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు గుర్తు చేశారు.ఇప్పటికే పాడిపశువులు ఉన్న రైతులందరికీ గోకుల షెడ్లను మంజూరు చేసిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు. ఇందులో పేయి దూడల పుట్టుక కోసం రాయితీ ధరలతో ఇంజక్షన్ల వేస్తున్నట్టు చెప్పారు. పాడి రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తదనంతరం చిన్నఈటిపాకం,పెద్దఈటిపాకం,ఎన్ఆర్ అగ్రహారం,కొత్తమారికుప్పం తదితర ప్రాంతాల నుంచి పలు రైతులు లేక దూడలను తీసుకొచ్చి ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో ఆరోగ్యకరంగా,ఉత్తమంగా ఉన్న నాలుగు లేగ దూడలను పశుసంవర్ధక శాఖ అధికారులు ఎంపిక చేశారు.ఈ నేపథ్యంలో ఉత్తమ లేగ దూడలను ప్రదర్శించిన వాటిలో మొదటి బహుమతి వానెల్లూరు సుబ్రమణ్యం,పాలగుంట జలంధర్ రెండవ బహుమతి,మూడవ బహుమతి నీల,నాలుగవ బహుమతి వానెల్లూరు రాజేష్కు స్థానిక ప్రజాప్రతినిధులు అందించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ దయాకర్,రేఖ,ఎంఎవిసి డాక్టర్ దేవదర్శిని,పశుసంవర్ధక శాఖ సిబ్బంది చెల్లయ్య,సుందరం,నూతన్,పవన్,కోదండ పుష్పరాజు,టిడిపి నాయకులు గోవింద్ స్వామి,శ్యాంప్రసాద్ రెడ్డి పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.

# స్విమ్స్‌లో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం -- అవగాహనతోనే టిబి నిర్మూలన సాధ్యం

## ఉచిత పరీక్షలు, మందులతో క్షయ వ్యాధి పూర్తిగా నయం -- వైద్యుల పిలుపు




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్), తిరుపతి మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పద్మావతి హాస్పిటల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని క్షయ వ్యాధిపై అవగాహన పెంపొందించారు. కార్యక్రమాన్ని స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా॥ ఆర్.వి. కుమార్, మెడిసిన్ విభాగాధిపతి డా॥ అల్లాడి మోహన్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥ ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం (ఎన్ టి ఈ పి) ద్వారా ఉచితంగా పరీక్షలు, మందులు అందిస్తున్నామని తెలిపారు. క్రమం తప్పకుండా చికిత్స తీసుకుంటే క్షయ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని చెప్పారు. మెడిసిన్ విభాగాధిపతి డా॥ అల్లాడి మోహన్ మాట్లాడుతూ, 1882లో రాబర్ట్ కాక్ టిబి కారకమైన బ్యాక్టీరియాను గుర్తించిన రోజును గుర్తుచేసుకుంటూ ప్రతి సంవత్సరం మార్చి 24న ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. టిబి ఒక అంటువ్యాధి అని, దగ్గు, తుమ్ము ద్వారా సులభంగా వ్యాప్తి చెందుతుందని హెచ్చరించారు. ప్రొఫెసర్ డా॥ హరికృష్ణ .మాట్లాడుతూ, రెండు వారాలకంటే ఎక్కువగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, నీరసం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. గర్భిణీలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిబి రోగులకు సేవలందిస్తున్న ఆరోగ్య సిబ్బందిని సత్కరించారు. అలాగే నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలైన ఎంబిబిఎస్ విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రజల సహకారం అత్యవసరమని, అవగాహనతో పాటు సమయానికి చికిత్స తీసుకోవడం ద్వారా టిబిని పూర్తిగా అంతం చేయవచ్చని వైద్యులు పిలుపునిచ్చారు.



# జిల్లా విద్యాశాఖాధికారిచే స్టెమ్ ల్యాబ్ ప్రారంభోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు

క్రై సంస్థ బెంగళూరు వారి సహకారంతో ప్రగతి సంస్థ తిరుపతి వారి ఆధ్వర్యంలో ఏర్పేడు మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-మునగలపాలెంలో స్టెమ్ ల్యాబ్ ను ప్రారంభించడం జరిగింది. పిల్లలలో సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మరియు మ్యాథమెటిక్స్ పట్ల ఆసక్తి పెంచడమే లక్ష్యంగా వీటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ .మాట్లాడుతూ ప్రగతి సంస్థ పనిచేస్తున్న రేణిగుంట, ఏర్పేడు మరియు శ్రీకాళహస్తి మండలాలలోని గ్రామీణ ప్రాంతాలలో ఎస్సీ మరియు ఎస్టీ జనాభా అధికంగా ఉంది. ఈ పిల్లలు విద్యలో వెనకబడి ఉన్నారు. వీరిలో విద్య పట్ల ఆసక్తి పెంచడం కోసం ఒక్కొక స్కూల్ కి సుమారుగా 7 లక్షలు రూపాయలు విలువ చేసే స్టెమ్ సెంటర్ ను ఏర్పాటు చేయడమైనది. వీటిని ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతాలలో ఉత్తీర్ణత శాతం పెరిగి డ్రాప్ అవుట్లు, బాల కార్మికులు మరియు బాల్యవివాహాలు తగ్గుతాయని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఎక్కువమంది పిల్లలు సైన్స్ కోర్సుల పట్ల ఆసక్తి పెంపొందించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యా శాఖాధికారి కె.వి.ఎన్.కుమార్ మాట్లాడుతూ స్టెమ్ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బడిబయటి పిల్లలు, బాలకార్మికులు, బాల్య వివాహాలను నిర్మూలించడానికి ప్రగతి సంస్థ కృషి చేస్తోందని, ఏర్పేడు మండలంలోని అనేక పాఠశాలలు, అంగన్వాడీ లకు విలువైన సేవలు అందిస్తున్నారని ప్రగతి సంస్థ సేవలను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు- వెంకటరమణయ్య .మాట్లాడుతూ పిల్లలు మామూలుగా చదివి నేర్చుకోవడం కంటే ప్రయోగాత్మకంగా కళ్ళతో చూసి నేర్చుకున్న వాటిని ఎక్కువ కాలం గుర్తుంచుకుంటారు, అలాగే ఎక్కువ ప్రభావం పిల్లల మీద ఉంటుంది, ఇటువంటి ప్రయోగాత్మక బోధనకు ఉపయోగకరమైన స్టెమ్ ల్యాబ్ ను అందించిన మా పాఠశాలకు అందించినందుకు క్రై - బెంగుళూరు మరియు ప్రగతి సంస్థలకు ధన్యవాదాలు అని అన్నారు. తిరుపతి డివిజన్ డీవైఈఓ- ఇందిరా దేవి .మాట్లాడుతూ ప్రగతి సంస్థ వారు మన జిల్లాలో ఏర్పాటు చేసిన ఏడవ ల్యాబ్ ఇది అని అన్నారు. వారి సేవలు మరువలేనివి అని ఈ సందర్భంగా తెలియజేశారు. పాఠశాల సైన్స్, మ్యాథ్స్ ఉపాధ్యాయులు స్మార్ట్ సర్క్యూట్స్ ఇన్నోవేషన్, న్యూటన్ నియమాలు, శరీర భాగాలు మొదలగు ప్రయోగాలను పిల్లలకు వివరించారు. ఎంఈవో ప్రేమలత మాట్లాడుతూ ఏర్పేడు మండలంలో ప్రగతి సంస్థ సిబ్బంది చేస్తున్న సేవలను, సిబ్బందిని ప్రత్యేకించి కొనియాడారు. అనంతరం సైన్స్ ఎగ్జిబిషన్లో ప్రతిభ కనబరిచిన పిల్లలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమములో ప్రగతి సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కె.నారాయణ, స్థానిక సర్పంచ్ సతీష్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్ చౌదరి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఖాసీంభీ, ప్రగతి సంస్థ కోఆర్డినేటర్లు సుభాష్ చంద్రయ్య, జయలక్ష్మి, సిబ్బంది వెంకటేష్, మురగయ్య, రామచంద్ర, సురేష్, రాజేశ్వరి, సుమలత, పిల్లలు, ఎస్.ఎం.సి సభ్యులు, తల్లిదండ్రులు,గ్రామస్తులు పాల్గొన్నారు.





# రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యు ఎఫ్ ఎస్) ను పక్కాగా నిర్వహించాలి

- ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను గడువులోగా సంతృప్తి స్థాయిలో పరిష్కరించాలి
- అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి ఇవ్వాలి, తప్పుడు ఎండార్స్మెంట్ ఇవ్వరాదు
- అక్షర ఆంధ్ర"అక్షరాస్యతను ప్రోత్సహించి ప్రతి పౌరుడిని చదువుకునే సామర్థ్యం కలిగినవారిగా తీర్చిదిద్దాలి
- : జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

తిరుపతి, మార్చి 24: పి జి ఆర్ ఎస్, పి 3, యు ఎఫ్ ఎస్, అక్షర ఆంధ్ర, మరియు ఇతర అంశాల పై ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా,మునిసిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజన్, మండల, తదితర అధికారులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) అర్జీలు పరిష్కారంపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్ మాండ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యు ఎఫ్ ఎస్) ను జిల్లాలో పూర్తి ఖచ్చితత్వంతో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు కావడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరుతాయని తెలిపారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే సందర్భంగా కుటుంబ సభ్యుల వివరాలు, ఆదాయ సమాచారం, సామాజిక--ఆర్థిక స్థితిగతులు పూర్తిగా పరిశీలించి నమోదు చేయాలి,డూప్లికేట్ ఎంట్రీలు, తప్పు సమాచారం నమోదు కాకుండా క్రాస్ వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయాలి,ప్రజలకు సర్వే ఉద్దేశ్యం, ప్రయోజనాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలి అని సూచించారు. సర్వే ప్రక్రియలో నిర్లక్ష్యం, తప్పుడు నమోదు జరిగితే సంబంధిత సిబ్బంది, అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రభుత్వ విధానాలకు పునాది లాంటిదని, దీన్ని అత్యంత బాధ్యతగా చేపట్టాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అక్షర ఆంధ్ర"అక్షరాస్యతను ప్రోత్సహించి ప్రతి పౌరుడిని చదువుకునే సామర్థ్యం కలిగినవారిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అక్షర ఆంధ్ర" కార్యక్రమం సమర్థవంతంగా అమలవుతుందని ఈ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యత నిర్మూలనతో పాటు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం పెద్దలలో అక్షరాస్యత పెంపొందించడం, వారికి చదవడం--రాయడం-సాధారణ గణిత నైపుణ్యాలు నేర్పించడం మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం. గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి స్వచ్ఛంద సేవకులు, ఉపాధ్యాయుల సహకారంతో తరగతులు నిర్వహించాలని తెలిపారు. అక్షరాస్యత ఒక వ్యక్తి జీవితాన్ని మాత్రమే కాక సమాజాన్ని కూడా అభివృద్ధి పథంలో నడిపించే కీలక సాధనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువత, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు చురుకుగా పాల్గొని సహకరించాలని పిలుపునిచ్చారు. "అక్షర ఆంధ్ర" ద్వారా విద్యా చైతన్యం పెంపొందించి రాష్ట్రాన్ని పూర్తిస్థాయి అక్షరాస్య రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమం భారతదేశం లోని సాక్షరత ఉద్యమాలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ద్వారా ప్రతి పౌరుడికి చదువు హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ కార్యక్రమాన్ని సామూహిక బాధ్యతగా భావించి విజయవంతం చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి 3 (పబ్లిక్--ప్రైవేట్--పీపుల్ పార్ట్నర్షిప్ ) విధానాన్ని జిల్లాలో ప్రజల భాగస్వామ్యంతో మరింత బలంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు, ప్రజలు కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. పి 3 అమలులో గ్రామ, మండల స్థాయిలో ప్రజల చురుకైన భాగస్వామ్యం ఉండాలి,స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలి, పారదర్శకత, బాధ్యతతో సమన్వయముతో నిర్వహించాలి అని తెలిపారు. పి 3 ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతాయని, ప్రజల నమ్మకం పెరుగుతుందని పేర్కొంటూ, అందరూ ఆర్డీఓలు, తహసీల్దార్లు ఈ విధానాన్ని ప్రాధాన్యతగా తీసుకొని అమలు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని (పీజీఆర్ఎస్) లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారశీ చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని, తప్పుడు ఎండార్స్మెంట్ ఇవ్వరాదని ఆదేశించారు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు. ప్రతి సోమవారం అన్ని మండల పరిధిలో, డివిజన్ పరిధిలో తప్పని సరిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాలని, ఈ కార్యక్రమం నిర్వహించు ప్రదేశం, సమయం అర్జిదారులకు తెలిసేలా సమాచారం ఇవ్వాలి అని అన్నారు. అర్జీదారులు వారి సమస్యకు పరిష్కారం కొరకు పీజీఆర్ఎస్ కు రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు అర్జీ దారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధానశీగా విని సంతృప్త స్థాయిలో పరిష్కారశీ చూపాలని అన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఎ కు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను రిఓపెన్ చేసి చూసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తప్పుడు ఎండార్స్ మెంటు లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ జగదీష్, డిఎంఅండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, డి సి హెచ్ ఎస్ ఆనందమూర్తి, డి ఎస్ ఓ రాజు, సంబందిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు పేద ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి :సిపిఐ డిమాండ్



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈరోజు శ్రీ కాళహస్తి స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ మరియు రూరల్ కార్యదర్శి మాట్లాడుతూ ఎన్నికల్లోకి రాకముందు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాదయాత్రలో సందర్భంగా పేద ప్రజలకు పట్టణంలో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు మేము అధికారంలోకి వస్తే ఇస్తామని అదేవిధంగా హౌసింగ్ లోన్లు ప్రతి ఇంటికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని ఆరోజు ప్రకటన చేశారు మీరు ఏదైతే ప్రకటన చేశారు అదేవిధంగా ఈరోజు పేద మధ్య తరగతి ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని 5 లక్షల రూపాయలు గృహాలకు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి స్థానిక డిటి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కత్తి రవి మండల నాయకులు రాజయ్య పట్టణ నాయకులు మున్నెమ్మ గంగమ్మ మునిరాజా మస్తాను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన నీరు అందించడమే ప్రభుత్వ రాజ్య జల్ ఉత్సవ్ లక్ష్యం



ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం

ప్రజలకు స్వచ్ఛమైన మరియు నాణ్యమైన తాగునీరు అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం నిర్వహిస్తున్న రాజ్య జల్ ఉత్సవ్ కార్యక్రమం ప్రాముఖ్యతను అధికారులు వివరించారు. ఈ కార్యక్రమం భాగంగా మండలం స్థాయి ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయడం, నీటి నాణ్యతను కాపాడడం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై అవగాహన కల్పించడం ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ బసిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నీలిమ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొని, తాగునీటి సరఫరా వ్యవస్థలో తలెత్తే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు. అధికారులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు నిరంతరంగా నాణ్యమైన తాగునీరు అందించడంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఇంజనీరింగ్ సిబ్బంది పనితీరులో మరింత మెరుగుదల వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

## - తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి

తిరుపతిలోని తెలుగుదేశం పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి గారు ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. 2019 నుండి 2024 వరకు గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఎంతో వెనకబడిందని, అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా, వారు స్వార్థ రాజకీయాలకు పాల్పడ్డారని తెలిపారు. మన యువనేత నారా లోకేష్ నిరుద్యోగ యువత కోసం ఉగాది కానుకగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం, వేలాది ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రకటించడం శుభపరిణామమన్నారు. తిరుమల పవిత్రతను కాపాడటంలో మరియు భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో గత ప్రభుత్వం విఫలమైందని ఎద్దేవా చేశారు.కూటమి ప్రభుత్వంలో తిరుమలను ప్రపంచస్థాయి పుణ్యక్షేత్రంగా మరింతగా తీర్చిదిద్దుతుందని ధీమా వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వ హయాంలో అనేక కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయని, తద్వారా నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలంతా కూటమి ప్రభుత్వం వైపు ఉన్నారని, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, సీనియర్ నాయకులు దేవనారాయణ రెడ్డి, ఊట్ల సురేంద్ర ,పుష్పవతి, బి జీ కె యాదవ్, పార్లమెంట్ కమిటీ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నారా భువనేశ్వరి కుప్పం పర్యటనలో తొలి రోజు



ప్రజా భూమి ప్రతినిధి, కుప్పం

కుప్పం నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ ట్రష్టి నారా భువనేశ్వరి తొలి రోజు పర్యటన విజయవంతంగా ప్రారంభం అయ్యింది. శాంతిపురం మండలం శివపురం గ్రామ పరిధిలోని వారి స్వగృహంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించడంతో ప్రారంభమైన కార్యక్రమం కుప్పం మండల పరిధిలోని ములకలదొడ్డి, టీ.చదుమురు, సింగారపురం, మోట్లచేను, కూసూరు గ్రామాల పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో మహిళలతో ముఖాముఖి కార్యక్రమాలు, బహిరంగ సభలు నిర్వహించారు.ప్రతి గ్రామంలోనూ తెలుగు మహిళలు, స్థానిక ప్రజలు మంగళ వాయిద్యాలతో, పూర్ణకుంభాలతో సాదర స్వాగతం పలికారు. ఈ సభ సమావేశాలలో ప్రసంగించిన భువనమ్మ రాష్ట్రంలో అధికార పార్టీ మహిళా సాధికారతకు చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. టిడిపి అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరిస్తూ... రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న పరిశ్రమలు, వాటి వల్ల రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులను వివరించారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడానికి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. వీటన్నింటినీ మహిళలు సద్వినియోగం చేసుకుని, స్వయంకృషితో ఎదగాలని సూచించారు.

# ఉద్యోగులు, పెన్షనర్ల బకాయిల చెల్లింపు కోసం రూట్ మ్యాప్ ప్రకటించాలి

## నిరాహార దీక్షలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

ఉద్యోగులు,పెన్షనర్ల బకాయిల చెల్లింపు కోసం ప్రభుత్వం వెంటనే రూట్ మ్యాప్ ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు కోరారు.సమస్యల సాధన కోసం రణభేరి 3.0 ఆందోళనలో భాగంగా మంగళవారం సత్యవేడు తహసిల్దార్ కార్యాలయం ఎదుట నియోజకవర్గస్థాయిలో యుటిఎఫ్ సంఘం ఉపాధ్యాయులు నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడాలన్నారు. 29 శాతం ఐఆర్ వెంటనే ప్రకటించడంతోపాటు పెండింగ్ డీఏ లను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మెమో 57 ప్రకారం 2004 కు ముందు నియామకం అయిన వారందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు.కోవిడ్ సమయంలో మరణించిన 953 మంది పంచాయతీ రాజ్ ఉపాధ్యాయ కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించాలన్నారు. హెల్త్ కార్డులు, మెడికల్ బిల్స్ వంటి సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. సమస్యల పరిష్కారం కోసం దసలవారీగా ఆందోళనలు నిర్వహిస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు.ఇప్పటికైనా ఉపాధ్యాయుల సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని లేదంటే ఉపాధ్యాయుల పవర్ ఏమిటో చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ తిరుపతి జిల్లా కార్యదర్శి, సత్యవేడు ఇన్చార్జి వెంకట కృష్ణయ్య, రాష్ట్ర కౌన్సిలర్ ప్రభావతి,సత్యవేడు మండల యూటీఎఫ్ అధ్యక్షుడు త్యాగరాజు,గౌరవ అధ్యక్షులు గురునాథం పలువురు యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక బకాయిలను తక్షణం మంజూరు చేయాలి - యూటీఎఫ్




ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల కు ఆర్థిక బకాయిలను తక్షణమే మంజూరు చేయాలని యూటీఎఫ్ జిల్లా కోశాధికారి మోహన్ బాబు డిమాండ్ చేశారు. స్థానిక శ్రీకాళహస్తి ఎమ్మార్వో కార్యాలయం వద్ద యూటీఎఫ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రణభేరి 3.0 పేరిట ఒక్కరోజు నిరాహారదీక్ష కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా మోహన్ బాబు మాట్లాడుతూ 11, 12 పీఆర్సీ బకాయిల బకాయిల మంజూరుకు తక్షణం కమిషనర్ ఏర్పాటు చేయాలని కోరారు. 29 శాతం ఐఆర్ ను ప్రకటించాలన్నారు. సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను ప్రవేశపెట్టాలని తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి వై విజయశ్రీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి మధు, జిల్లా మాజీ సహ అధ్యక్షులు కేవస్బీ సూర్యప్రకాష్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, దీపిక, భక్తవత్సలం, గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యదక్షతకు మారుపేరుగా నారా లోకేష్

### -డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన వంటి కీలకమైన నిర్ణయాలు వేగంగా తీసుకుంటూనే, సియం చంద్రబాబు నాయుడు మార్గనిర్దేశంలో పెట్టుబడులను ఆకర్షించడంలో కూడా ఏపీని అగ్రస్థానంలో నిలుపుతున్న రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కార్యదక్షతకు మారుపేరుగా నిలిచారని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు. సిబియన్ విజన్, మంత్రి నారా లోకేష్ కార్యదక్షత ద్వారా అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌కు నిన్నటి రోజు భూమి పూజ జరగడం శుభ పరిణామం అని, ఉక్కు పరిశ్రమ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయడానికి అన్ని రకాల అండదండలు అందించి, ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి ఆశీస్సులు అందించమని భగవంతుని ప్రార్థించారు.



నమ్మకాన్ని నిలబెట్టిన సిబియన్! : ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధిలో నిన్నటి రోజు మరో చారిత్రాత్మక ముందడుగు వేయించి, తనకొక్కడికే సాధ్యమైన గొప్ప దార్శనికతతో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకొచ్చి లక్షలాది మందికి ఉపాధి కల్పించేలా కృషి చేసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువత తనపై పెట్టుకున్న నమ్మకాన్ని సిబియన్ నిలుపుకున్నారని కొనియాడారు. రూ.1.50 లక్షల కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగావకాశాలు కలగనున్నాయి. ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ రానున్నదని తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం కేవలం ఉద్యోగాలు ఇవ్వడమే కాకుండా,యువతకు మంచి కెరీర్, జీవనోపాధి, భవిష్యత్తును అందించేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు. ఇంత పెద్ద ప్రాజెక్టు రాష్ట్రంలో నెలకొల్పడానికి అవసరమైన భూములిచ్చిన రైతులకు శిరస్సు వంచి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ,ఇది కేవలం స్టీల్ ప్రాజెక్ట్ కాదని భవిష్యత్తులో చరిత్రను తిరగరాసే స్టీల్ సిటీ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి,వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,గిరిజన సలహా మండలి సభ్యులు యం.సుబ్బయ్య, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,తిరుపతి పార్లమెంటు నాయకుడు గంగనపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుండోడు కణంకు తారు రోడ్డు నిర్మాణం పనులు పూర్తి

### ఎన్నికల హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే పులివర్తి నాని - 30 గ్రామాల ప్రజల నెరవేరిన రోడ్డు కల







ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండలంలోని తాటి తోపు కండ్రిగ- నెన్నూరు గ్రామ పంచాయతీలకు అటవీ ప్రాంతం మధ్యలో ఉన్న గుండోడు కణం రహదారిని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ. 3 కోట్ల రూపాయలతో నిర్మించి, తారు రోడ్డు పనులను పూర్తి చేశారు. స్వాతంత్ర్యం రాకముందు రహదారి సౌకర్యాలు లేక ప్రజలు గుండోడు కణం కాలినడక దారిలో రాకపోకలు సాగించేవారు. తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లేందుకు తమిళనాడు, ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే శ్రీవారి భక్తులు పూర్వం గుండోడు కణం కాలినడక మార్గంలోనే నడిచి వెళ్లేవారు. తర్వాత శ్రీకృష్ణదేవరాయలు రాయల చెరువు నిర్మాణం చేపట్టిన తర్వాత రాయల చెరువు మార్గంలో తిరుపతికి రహదారిని ఏర్పాటు చేశారు. వర్షాకాలంలో రాయలచెరువు వరద నీటితో నిండిపోతే రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడేది. దీంతో తాటిమాకుల కండ్రిగ, కుప్పం బాదూరు, మిట్ట కండ్రిగ గ్రామస్తులు 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రచారానికి వచ్చిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి వెంకటమణి ప్రసాద్ ( నాని) ని గుండోడు కణం రోడ్డు నిర్మాణం చేయించాలని కోరగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గుండోడు కణం రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్ల రూపాయల నరేగా నిధులు మంజూరు చేయించారు. 2025 జనవరిలో గుండోడు కణం నూతన రోడ్డు పనులకు ఎమ్మెల్యే పులివర్తి నాని భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ రోడ్డు పనులను గుత్తేదారులు లెక్కల దినేష్ చౌదరి, కోరా హరిప్రసాదులు శరవేగంగా కంకర్ రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. గుండోడు కణం రోడ్డుకు తారు రోడ్డు నిర్మాణ పనులను మంగవారం పూర్తి చేశారు. ఈ గుండోడు కణం రోడ్డు నిర్మాణం వల్ల చిత్తూరు జిల్లా నుండి వచ్చే ప్రయాణికులకు, వాహన చోదకులకు గుండోడు కణం రోడ్డు మీదుగా తిరుపతికి వెళ్లేందుకు సుమారు 10 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ఈ సందర్భంగా గుత్తేదారు కోరా హరి ప్రసాద్ మాట్లాడుతూ మూడు రోజులలో తారు రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేస్తామని చెప్పారు. గుండోడు కణం నూతన రహదారిలో వాహనాల రాకపోకలు సాగించటానికి సిద్ధంగా ఉందన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవ తీసుకొని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గుండోడు కణం రోడ్డు నిర్మాణం చేపట్టినందుకు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి సుమారు ఏడాది కాలం పట్టినప్పటికీ ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో నాణ్యత ప్రమాణాలతో కూడిన రహదారి నిర్మాణం పూర్తవుతున్నందుకు తాటితోపుకండ్రిగ, నెన్నూరు, కుప్పం బాదూరు, పరమాల, మిట్ట కండ్రిగ, రాయల చెరువు పేట గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అందరూ అన్ని అంశాలపై అప్రమత్తంగా ఉండాలి - టి.ధనంజయ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

సమాజ స్థాపనకు ఆర్థికంగానూ, సామాజికం గానూ,నాయకత్వపరం గానూ, కుటుంబాభివృద్ధికి సహకారం అందిస్తూ అప్రమత్తతతో ఉండాలని సెర్ప్ సహాయ ప్రాజెక్టు అధికారి టి. ధనంజయ రెడ్డి సూచించారు. నారాయణవనం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళ వారం మండల సమైక్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ కుటుంబశీ ఆర్థికంగా, సామజికంగా అభివృద్ధి కి వివిధ రకాల జీవనోపాదులు చేపట్టాలని తెలిపారు. ఆదర్శ సంఘాలు తయారు చేసుకొని కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగుపరుచుకునేందుకు ఆహారపు అలవాట్లలో మార్పు తీసుకురావాలన్నారు. వీటిపై తరచుగా సంఘాల్లో చర్చించేందుకు లీడర్లు, జెండర్, హెల్త్ పాయింట్ పర్సన్స్,ఈ నారీ, సి ఆర్ పి ల సేవలు ఉపయోగించుకోవాలని తెలిపారు. వారు మహిళాభి వృద్ధికి మహిళా సంఘాలు, గ్రామ, మండల సమాఖ్యలతో అనుసంధానమై పని చేయాలన్నారు. వివిధ శాఖలకు సమన్వయంతో ఆరోగ్యం, విద్య, వైద్యం,నీరు,పారిశుధ్యం, పరిశుభ్రత అంశాలలో అవగాహన కల్పించాలని సూచించారు. స్త్రీలకు పురుషులకు మధ్య ఉన్న అసమానతలను తెలియజేసి సమానత్వం తీసుకురావాలని సూచించారు. నిస్సహాయ మహిళలకు ఆసరాగా నిలిచి ధైర్యం కల్పించాలని కోరారు. వి ఓ స్థాయి లో బాల్య, యవ్వన, మధ్య, వృద్ధాప్య వయసులో మహిళలు ఎదుర్కొంటున్న అసమానతలను తెలిపి వాటి నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. ఇతర శాఖల సమన్వయంతో ఆర్థిక అక్షరాస్యత, దురలవాట్లు రూపుమాపడంపై చైతన్యం కలిగిస్తూ, పౌష్టికాహారం పొందుటకు పెరటి తోటల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, చిరుధాన్యాల ఉత్పత్తులను భుజించడం, అలవాటుల్లో మార్పు తీసుకొచ్చే కార్యక్రమాలను చేపట్టవలెనన్నారు. ఈ సందర్భంగా మహిళలకు శక్తి యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, చిన్నారులపై జరుగుతున్న దాడులు, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, తెలియని లింకులు ఓపెన్ చేయడం, ఆర్థిక అక్షరాస్యత, మొబైల్ ఫోన్లు సోషల్ మీడియా వినియోగం వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలు, గృహ హింస, మహిళలపై జరిగే నేరాలు, మహిళల అక్రమ రవాణా, ఆన్లైన్ మోసాలు, డ్రగ్స్ వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో మహిళలు, చిన్నారులపై జరుగుతున్న వివిధ ఘటనలను ఉదాహరణలతో వివరిస్తూ, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన టోల్ ఫ్రీ నంబర్లను కూడా తెలియజేశారు. ఎం ఎస్ అధ్యక్షురాలు పి. రామతులసి గ్రామసమైఖ్యల పనితీరు పై సమీక్షించి ప్రజల ఆరోగ్యం పోషణ, రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై తెలియజేశారు. మానవ అభివృద్ధి సూచికలను మెరుగుపరిచేందుకు అన్ని అంశాలపై, అనునిత్యం సంఘాలలో అజెండాలు పెట్టి చర్చించాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక కుటుంబానికి ఒక వ్యాపారవేత్తను తయారు చేసే దానిలో భాగంగా ఐఐఎం విశాఖపట్నం వారి సహకారంతో ఇంకు బేటర్ సెంటర్ ఏర్పాటు చేసి సంపన్నకారిగా మహిళలను తీర్చిదిద్దేందుకు నెలకు లక్షపైన ఆదాయం పొందే వారిని ఆన్లైన్లో నమోదు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. వారికి వివిధ రకాల సహకారాలను అందిస్తుందన్నారు. సంఘాల సమావేశంలో సంపన్నకారి కావడానికి మహిళల వ్యాపారాలపై అవగాహణ పొందే విధంగాను, ఇతర అన్ని అంశాలను తెలిపేందుకు వి ఓ సబ్ కమిటీలు,వి ఓ ఓ బి, వి ఓ ఏ లు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జెండర్ మరియు డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమశీలో ఏపిఎంలు టి.ధనంజయ రెడ్డి, బి. సుదర్శన్ రాజు,,సి సి లు అరుణ్ కుమార్, నిమ్మి,నాగేంద్ర రావు, రాజేశ్వరి, ఎం ఎస్ అధ్యక్షులు పి.రామ తులసి, కార్యదర్శి శాంతి, కోశాధికారి జ్యోతి, అకౌంటెంట్ మల్లిక,ఎమ్ ఎస్,వి ఓ అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.





# టీబీ ముక్త్ భారత్ లక్ష్యంగా అవగాహన ర్యాలీ

### బి.ఎన్ కండ్రిగలో ఘనంగా క్షయ నివారణ దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ మండలంలో మార్చి 24న ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్ర మాలు ఘనం గా నిర్వహించబడ్డాయి. అవును, టీబీని మనం అంతం చేయవచ్చు అనే నినాదంతో పాటు టీబీ హారేగా భారత్ జీతేగా అనే ప్రధానమంత్రి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా టీబీ ముక్త్ భారత్ నూరు రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ ఉదయ్ కుమార్, ఆరోగ్య అధికారి డి.ఎన్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యం వహించారు. ఆరోగ్య సిబ్బంది, విద్యార్థుల పాల్గొనడంతో అవగాహన సదస్సు, ర్యాలీ, మానవహారం నిర్వహించి, టీబీ నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, క్షయ వ్యాధి మైకోబ్యాక్టీరియల్ ట్యూబర్క్యులోసిస్ అనే సూక్ష్మజీవి వల్ల గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని తెలిపారు. పది రోజులకు పైగా తగ్గని జ్వరం, ఛాతినొప్పి, దీర్ఘకాలిక దగ్గు, దగ్గుతో పాటు కఫం లేదా రక్తం రావడం, బరువు తగ్గడం, అలసట వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ రోగులతో సంబంధం ఉన్నవారు, పరిశ్రమల్లో పనిచేసేవారు, మురికివాడల్లో నివసించేవారు, ధూమపానం, మద్యపానం చేసే వారు ఎక్కువ ప్రమాదంలో ఉంటారని తెలిపారు. ఈ వర్గాల వారు తప్పనిసరిగా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలల పాటు ఉచితంగా మందులు అందించి పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. అదనంగా ప్రభుత్వం ద్వారా ప్రతి నెల రూ.1000 చొప్పున మొత్తం రూ.6000 ఆర్థిక సహాయం రోగుల ఖాతాల్లో జమ చేయబడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ర్యాలీగా బయలుదేరి నాలుగు కూడళ్ల వద్ద మానవహారం ఏర్పాటు చేసి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ప్రధాన పాఠశాల ఉపాధ్యాయురాలు చంద్రకళ, విద్యార్థులు పాల్గొన్నారు. మండల ప్రజలు ఈ టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కోరారు.

# రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి

### దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించిన వైఎస్ షర్మిల రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

సింహాద్రిపురం మండలం కసునూరు గ్రామంలో కురిసిన అకాల వర్షాలకు గాలులకు నేలకొరిగిన అరటి తోటలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షాలకు,ఈదురుగాలులకు, అరటి చెట్లు గెలలతో సహా నేలకొరగడం, పండించిన పంట చేతికి వచ్చి అప్పులు తీరుతాయిలే అన్న సమయానికి ఇలా జరగడం చాలా దారుణం అన్నారు. అధికారులు పంట నష్టం ఎంత జరిగిందో అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాలన్నారు. అనంతరం ఆమె రైతులతో ఎంత మేరకు పంటను నష్టపోయారు వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి రైతులను ఆదుకోవాలని అన్నారు. నష్టపోయిన అరటి రైతులకు పరిహారాన్ని ప్రభుత్వం వెంటనే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# దుర్గసముద్రంలో కబడ్డీ క్రీడా సమరం!

### -ఊరిబిండి మౌనిక ముని శేఖర్

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్



తిరుపతి గ్రామీణ మండల పరిధిలోని పిఎంఎవై దుర్గసముద్రం లేఅవుట్‌లో ఈ నెల 29వ తేదీన ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయి అండర్-14 మరియు అండర్-19 బాలబాలికల కబడ్డీ పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఊరిబిండి మౌనిక మునిశేఖర్ వెల్లడించారు. క్రీడా భారతి తిరుపతి జిల్లా, హెచ్.ఎన్.ఆర్ ప్రాజెక్ట్స్, పిఎంఎవై దుర్గసముద్రం లేఅవుట్ యూత్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఈ పోటీలకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడంతో పాటు, వారికి సరైన వేదికను కల్పించడమే ఈ క్రీడా పోటీల ప్రధాన ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని, క్రీడలు శారీరక ధృఢత్వానికే కాకుండా క్రమశిక్షణకు మార్గాలని ఆమె వివరించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ఆకర్షణీయమైన బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని, అదేవిధంగా ఒంగోలు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే క్రీడల పోటీలు పాల్గొనున్నారని తెలిపారు క్రీడాకారుల సౌకర్యార్థం లేఅవుట్ పరిధిలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహక ప్రతినిధులు కామసాని నరసింహా రెడ్డి తెలిపారు. ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ కామసాని నరసింహారెడ్డి 9059522299 జగదీష్.. 8121718152 మురగయ్య .. 9866704712 స్పోర్ట్స్ కమిటీ సభ్యులు 8309282917,7416831893 నెంబర్ లను సంప్రదించాలని కోరారు



# ప్రభుత్వ ఉద్యోగిపై దాడి హేయమైన చర్య: కఠినంగా శిక్షించాలని వీఆర్వో అసోసియేషన్ డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై జరిగిన భౌతిక దాడిని వీఆర్వో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు తిరుపతి డివిజన్ అధ్యక్షులు జి. చెంగల్రాయులు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు అత్యంత విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి మున్సిపల్ పరిధిలోని 25/1 వార్డు, ప్రకాశం రోడ్డు సచివాలయంలో అడ్మిన్ సెక్రటరీగా పనిచేస్తున్న నాగార్జున, తన విధి నిర్వహణలో భాగంగా పన్ను చెల్లించాలని కోరినందుకు ఆయనపై దాడి జరిగింది. సీఎన్ ప్రింటర్స్ యజమాని వసంత కుమార్ మరియు అతని నలుగురు మిత్రులు కలిసి నాగార్జునపై తీవ్రంగా దాడి చేసి, గాయపరిచారు. ప్రభుత్వ పనులు చేస్తున్న ఉద్యోగిపై దాడి చేయడం అంటే ప్రభుత్వంపై దాడి చేయడమేనని చెంగల్రాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు అధికారులకు ఈ క్రింది విజ్ఞప్తులు చేశారు. నిందితులైన వసంత కుమార్ మరియు అతని అనుచరులపై తక్షణమే కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలి. తిరుపతి మున్సిపల్ కమిషనర్, తిరుపతి ఎస్పీ మరియు జిల్లా కలెక్టర్ ఈ ఘటనపై ప్రత్యేక శ్రద్ధ వహించి బాధితుడికి న్యాయం చేయాలి. ప్రభుత్వ ఉద్యోగులు క్షేత్రస్థాయిలో ధైర్యంగా పనిచేసే వాతావరణం కల్పించాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ ఉద్యోగి ధైర్యంగా విధి నిర్వహణ చేసే రోజులు కరువయ్యాయి. పన్నులు వసూలు చేయడం ప్రభుత్వ బాధ్యత, దానిని నిర్వర్తిస్తున్న ఉద్యోగిపై దాడి చేయడం సమాజానికి చేటు. ఇలాంటి ఉన్మాద చర్యలను సహించేది లేదు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు,ఇతర ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# నాయుడుపేట పూతలపట్టు హైవేపై ప్రమాదం

ప్రజా భూమి ప్రతినిధి పెళ్ళకూరు



పెళ్లకూరు మండలం అక్కగారి పేట సమీపంలో నాయుడుపేట పూతలపట్టు నేషనల్ హైవే 71 పై బైకు డివైడర్ను ఢీకొట్టింది. శ్రీకాళహస్తి నుండి కొత్తపాలెం కు వినోద్ కుమార్ (27) బైక్ పై వెళుతుండగా డివైడర్ను ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి స్థానికులు సమాచారంతో స్పందించి 1033 ఎన్ హెచ్ ఐ అంబులెన్స్ ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుని శ్రీ కాళహస్తి ఏరియా హాస్పిటల్ కి తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# తిరుమల పవిత్రతను దెబ్బతీసిన వైసీపీ ముఠాను వదిలిపెట్టే ప్రసక్తి లేదు

### - ఎమ్మెల్యే బొజ్జల వేంకట సుధీర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి: ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు అన్యమత ప్రచారం, డిక్లరేషన్ వంటి అంశాలపై కనీసం నోరు మెదపని వైసీపీ ముఠా, ఇప్పుడు అధికారం కోల్పోగానే హిందూ ముసుగు వేసుకుని రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూడటం సిగ్గుచేటని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వేంకట సుధీర్ రెడ్డి ధ్వజమెత్తారు. దేవుడిపై నమ్మకం లేని, రాడికల్ భావజాలం ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి వంటి నాస్తికులను టీటీడీ చైర్మన్లుగా నియమించి, గత ఐదేళ్లలో తిరుమల ప్రతిష్టను జగన్మోహన్ రెడ్డి పూర్తిగా దిగజార్చారని ఆయన విమర్శించారు. శ్రీవేంకటేశ్వరుడిని “నల్లరాయి” అని సంబోధించిన నీచ చరిత్ర ఉన్న భూమనకు, అసలు హిందూమతంపై గౌరవం ఉందా అని ఆయన ప్రశ్నించారు. తిరుమలేశుడిపై వైసీపీకి నిజంగా భక్తి ఉంటే, కల్తీ నెయ్యితో స్వామివారి ప్రసాదాన్ని ఎందుకు అపవిత్రం చేశారో ఆ ముఠా సమాధానం చెప్పాలని బొజ్జల సుధీర్ రెడ్డి డిమాండ్ చేశారు. గత ఐదేళ్లుగా తిరుమల క్షేత్రాన్ని దోపిడీకి ఒక ‘ఏటీఎం’లా మార్చుకుని స్వామివారి సొమ్మును కాజేసిన ఈ దొంగల ముఠా, ఇప్పుడు కూటమి నేతలపై డీప్ ఫేక్ ఫోటోలు, వీడియోలు సృష్టించి తప్పుడు ప్రచారాలు చేయడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. వైసీపీ అబద్ధాలను, కుట్రలను ప్రజలు 2024లోనే గుర్తించి తగిన తీర్పు ఇచ్చారని.. 2029లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా దక్కకుండా చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని బొజ్జల సుధీర్ రెడ్డి హెచ్చరించారు. మా కూటమి నేతలకు దేవుడంటే భయం, భక్తి ఉన్నాయని, స్వామివారికి ద్రోహం చేసిన పాపులను వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం టిడిపి పట్టణ అధ్యక్షులు విజయకుమార్. తొట్టంబేడు మండల అధ్యక్షులు ముని రాజా నాయుడు. టిడిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వేసవిలో వడదెబ్బ లక్షణాలపై జాగ్రత్తలు పాటించండి తిరుపతి జిల్లా కలెక్టర్






ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్. వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు, వేడి తరంగాలు అండ్ హీట్ స్ట్రోక్ ప్రభావాన్ని తగ్గించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఏపీ హీట్ యాక్షన్ ప్లాన్ కింద జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ . మరియు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డి ఎం హెచ్ ఓ) తెలిపారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

కీలక శాఖల బాధ్యతలు.

ఇన్సిడెంట్ కంట్రోలర్ రాష్ట్ర/జిల్లా స్థాయిలో వ్యూహాత్మక పర్యవేక్షణ, ముందస్తు హెచ్చరికల అమలు మరియు శాఖల మధ్య సమన్వయం నిర్వహిస్తారు. కార్మిక శాఖ మధ్యాహ్నం 12 నుండి 4 గంటల వరకు పనివేళలను నియంత్రించి, పనిస్థలాల్లో తాగునీరు మరియు నీడ కల్పిస్తుంది. ఐటీ శాఖ రియల్ టైమ్ ఉష్ణోగ్రతల పర్యవేక్షణ, ఎస్ఎంఎస్ అలర్ట్‌ల ద్వారా ప్రజలకు సమాచారం అందిస్తుంది. సమాచార ఉ ప్రజా సంబంధాల శాఖ మీడియా ద్వారా విస్తృత ప్రచారం మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. గ్రామీణాభివృద్ధి శాఖ ఎం జి ఎన్ ఆర్ జి ఈ పనివేళలను సవరించి, గ్రామీణ ప్రాంతాల్లో నీరు మరియు విశ్రాంతి సదుపాయాలు కల్పిస్తుంది. విద్యా శాఖ పాఠశాల సమయాలను మార్పు చేసి, విద్యార్థులకు హైడ్రేషన్ పై అవగాహన కల్పిస్తుంది. వైద్య ఉ ఆరోగ్య శాఖ ఓ ఆర్ ఎస్ ఐ వి ఫ్లూయిడ్స్ నిల్వలు సిద్ధంగా ఉంచి, అత్యవసర వైద్య బృందాలను ఏర్పాటు చేస్తుంది. పశుసంవర్ధక శాఖ పశువులకు నీడ, తాగునీరు మరియు వైద్య సేవలు అందిస్తుంది. అగ్నిమాపక శాఖ అగ్ని ప్రమాదాల నివారణకు సిద్ధంగా ఉండి, అవసరమైతే నీటి ట్యాంకర్లను అందుబాటులో ఉంచుతుంది. మున్సిపల్ ఉ పట్టణాభివృద్ధి శాఖ తాగునీటి కేంద్రాలు, కూలింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి, పట్టణాల్లో పచ్చదనం పెంపు చర్యలు చేపడుతుంది. రవాణా శాఖ (ఏపీఎస్ ఆర్టీసీ) బస్సుల్లో ఓ ఆర్ ఎస్ అందుబాటులో ఉంచి, బస్ స్టేషన్లలో ఫ్యాన్లు ఏర్పాటు చేసి, హీట్ సేఫ్టీ సూచనలు ప్రదర్శిస్తుంది. సంఘాలు మరియు స్వచ్ఛంద సంస్థలు (ఎన్జీవో ఎస్) గ్రామ స్థాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, నీరు మరియు ూ=ూ పంపిణీ చేస్తాయి.

ప్రజలకు చేయవలసినవి .

పలుచని, లేత రంగు పత్తి దుస్తులు ధరించాలి

బయటకు వెళ్తే టోపీ / గొడుగు ఉపయోగించాలి

తరచుగా నీరు, ఓ ఆర్ ఎస్ , మజ్జిగ, నిమ్మరసం తీసుకోవాలి

పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం ఎక్కువగా ఉన్న పండ్లు తినాలి

ఉదయం / సాయంత్రం వేళల్లోనే బయట పనులు చేసుకోవాలి

వీలైనంత వరకు నీడలో లేదా చల్లని ప్రదేశాల్లో ఉండాలి

వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారిని ప్రత్యేకంగా జాగ్రత్తగా చూసుకోవాలి

చేయకూడనివి.

మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు బయటకు వెళ్లకండి

తీవ్ర శారీరక శ్రమ చేయకండి

వేడి నేలపై పాదరక్షలు లేకుండా నడవకండి

అధిక చక్కెర పానీయాలు తీసుకోవడం నివారించండి

ప్రమాదానికి గురయ్యే వర్గాలు.

చిన్న పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు, నిర్మాణ కార్మికులు, ఎన్.ఆర్.ఇ.జి.ఏ కార్మికులు, ట్రాఫిక్ పోలీసులు మొదలైన వారు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి.

హీట్ స్ట్రోక్ లక్షణాలు.

తల తిరగడం, మూర్ఛ, వాంతులు, తలనొప్పి, అధిక దాహం, మూత్రం తగ్గిపోవడం, శ్వాస వేగంగా పోవడం వంటి లక్షణాలు కనిపించవచ్చు.

అత్యవసర సూచన.

హీట్ స్ట్రోక్ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలి. ఓ ఆర్ ఎస్ ఇవ్వడం మరియు శరీరాన్ని చల్లగా ఉంచడం ద్వారా ప్రాథమిక చికిత్స అందించాలి. జిల్లా కలెక్టర్ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరగా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి గారు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, వేడి తరంగాల ప్రభావాన్ని తగ్గించేందుకు సహకరించాలని జిల్లా పరిపాలన విజ్ఞప్తి చేస్తోంది.

# నమ్మించి మోసం చేసిన లక్ష్మీసుకన్య పై చర్యలు తీసుకోవాలి

- రూ.70 లక్షలు ఎగ్గొట్టేందుకు డ్రామాలు
- అధికారులను, ప్రజలను, మీడియాను తప్పుదోవ పట్టిస్తున్న సుకన్య
- విలేకరుల సమావేశంలో బాధితులు రాజేశ్వరి, ప్రభావతి

మదనపల్లె, ప్రజాభూమి, మార్చి 24,




తమను నమ్మించి మోసం చేసిన లక్ష్మీసుకన్య మాకు ఇవ్వాల్సిన రూ.70 లక్షలను ఎగ్గొట్టేందుకు డ్రామాలు ఆడుతూ తమపైనే బురద జల్లే కార్యక్రమం చేపడుతూ అధికారులను, ప్రజలను, మీడియా ను తప్పుదోవ పట్టిస్తోందని బాధితులు రాజేశ్వరి, ప్రభావతి లు ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ లక్ష్మీసుకన్య తనకు చాలా సన్నిహితంగా ఉండేదని, బంగారు షాపులో జిఎస్టి తరుగు లేకుండా నగలు ఇప్పిస్తానని నమ్మించి తన వద్ద రెండు మూడు పర్యాయాలు చిన్న వస్తువులు కొనిచ్చిందన్నారు. ఆ తర్వాత నా కుమారుడి వివాహానికి అవసరమైన నగలను కొనిస్తానని తన వద్ద రూ. 30 లక్షలు తీసుకొని తీరా వివాహ సమయానికి నగలు లేకుండా మోసం చేసిందని ఆరోపించారు. ఆ డబ్బులు ఇవ్వకపోగా అంతకుముందే నా భర్త కృష్ణారెడ్డి వేరే వ్యక్తి వద్ద పూచీ పడి రూ.30 లక్షలు చీటీల తీసిచ్చాడని, ఆ డబ్బులను కట్టకుండా ఆపేస్తే నా భర్తే డబ్బులను నెల నెలా చెల్లిస్తున్నాడని తెలిపారు. తమకు రూ.60 లక్షలు ఇవ్వాల్సి ఉండగా వాటికి షూరిటీగా చెక్కు ఇచ్చిందని అయితే తన డబ్బులు ఎగ్గొట్టేందుకు రివర్స్ డ్రామా ఆడుతూ తనకు నేనే రూ. 1.20 కోట్లు ఇవ్వాలని అబద్దాలను ప్రచారం చేస్తూ అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేసిందన్నారు. తాము కూడా తమకు జరిగిన అన్యాయంపై పోలీసులకు ఫిర్యాదు చేశామని, సమగ్ర విచారణ జరిపి లక్ష్మీసుకన్య తమకు చేసిన అన్యాయంపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. మరో బాధితురాలు ప్రభావతి మాట్లాడుతూ తనకు రాజేశ్వరి అక్క ద్వారా లక్ష్మీసుకన్య పరిచయమైందని, తక్కువ ధరకు బంగారు కొనిస్తానని రూ. 10 లక్షలు తీసుకొని మోసం చేసిందని ఆరోపించింది. త్వరలోనే మీ డబ్బులు చెల్లిస్తానని డబ్బులు ఇవ్వకుండా కాలం గడుపుతూ ఇప్పుడు రివర్స్ డ్రామా ఆడుతోందని తమకు న్యాయం చేయాలని ప్రభావతి కోరారు. వీరికి మద్దతుగా సిఐటియు కోశాధికారి హరీష్ శర్మ మాట్లాడుతూ లక్ష్మి సుకన్య చీటీలు పేరు చెప్పి ఘరానా మోసానికి తెరలేపిందని చీటీలో 20 మంది సభ్యులు ఉంటారన్న ఇంకిత జ్ఞానాన్ని ఎలా మర్చిపోయిందో తెలపాలన్నారు. చీటీ వేస్తే ఆమెతో పాటు మరో 19 మంది కూడా మోసపోవాలి కదా వారందరినీ ఎందుకు తీసుకురాకుండా ఆమె ఒకటే ఆరోపణలు చేస్తుందో చెప్పాలన్నారు. రాజేశ్వరి సీఐటీయు లో జిల్లా కార్యదర్శి గా ఉంటూ కార్మికవర్గం పక్షాన పోరాటం చేసే మంచి మనిషి అన్నారు. ఆమె డబ్బులను ఎగ్గొట్టి, ఆమె గౌరవానికి భంగం కల్పించి బజారుపాలు చేసేందుకు లక్ష్మి సుకన్య కంకణం కట్టుకుందన్నారు. ఈ విషయం పై అధికారులు, పోలీసులు సమగ్ర విచారణ జరిపి బాధితులకు రూ. 70 లక్షల ఎగ్గొట్టేందుకు డ్రామాలాడుతున్న లక్ష్మీసుకన్య పై తగిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో సిఐటియు తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కన్వీనర్ భాగ్యమ్మ, అంగన్వాడి వర్కర్స్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సభ్యులు విజయ, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# సారు మా ఊరు గ్యాస్ కష్టాలను తీర్చండి

## రెక్కాడితే గాని డొక్కాడదు మా కష్టాన్ని దోచుకోవద్దు - అంబకపల్లె గ్రామ గ్యాస్ వినియోగదారుల ఆర్తనాదాలు

ప్రజాభూమి, పులివెందుల( లింగాల)



లింగాల మండలం అంబకపల్లె గ్రామంలో గత మూడు వారాలు నుండి గ్యాస్ బండి రావడం లేదని గ్యాస్ వినియోగదారులు వాపోతున్నా రు.అంబక పల్లెకు సంబంధించి ప్రతి మంగళవారం గ్యాస్ లారీ వచ్చేదని వారంటున్నారు. ఇప్పుడు దాదాపు మూడు వారాల నుండి గ్యాస్ రాకపోవ డంతో వినియోగదారులు చాలా ఇబ్బంది పడుతున్నామని వారు అంటున్నారు. అధికారులు ఏమో గ్యాస్ మీ ఇంటి వద్దకు వస్తుందని చెప్పి కళ్ళ నీళ్లు తుడుస్తున్నారే గాని ఇంతవరకు గ్యాస్ బండి వచ్చిన పాపాన పోలేదని వారు అంటున్నారు. హిందువులకు ఎంతో ముఖ్యమైన పండుగ ఉగాది పండుగ రోజు కూడా గ్యాస్ లేకపోవడంతో పండగ చేసుకునే పరిస్థితి కూడా లేదని వారు వాపోతు న్నారు. గ్యాస్ బండి రాలేదని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా ఈ విషయాన్ని వారు పట్టించుకోలేదని వారు అంటున్నారు. మూడు రోజుల కిందట ఒక గ్యాస్ బండి ఊర్లోకి వస్తే గ్యాస్ బండి వద్దకు వెళ్లి గ్యాస్ ఇవ్వమని అడిగితే గ్యాస్ బుక్ తీసుకొని గ్యాస్ నెంబర్ కొడితే మీ గ్యాస్ డెలివరీ అయినట్టు చూపిస్తుందని వారు చెప్పడం జరిగిందని వారు అంటున్నారు. మాకు గ్యాస్ ఇవ్వకుండానే మా గ్యాస్ డెలివరీ ఏవిధంగా కొట్టారో అర్థం కాలేదని వారంటున్నారు. మా గ్యాస్ బుక్కుపై డెలివరీ కొట్టింటే ఆ గ్యాస్ ఎక్కడ పోయినట్టని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై అధికారులను అడిగితే ఎవరూ సమాధానం చెప్పలేకుండారని వారు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా ఊరికి గ్యాస్ వచ్చే విధంగా చూడాలని అంబకపల్లి గ్యాస్ వినియోగదారులు రెవెన్యూ అధికారులను వేడుకుంటున్నారు.

**మా ఊరికి మూడు వారాలుగా గ్యాస్ రావడం లేదు**

అంబక పల్లె గ్రామానికి చెందిన క్రిష్టిపాటి గంగిరెడ్డి మాట్లాడుతూ గత మూడు వారాలుగా మా గ్రామానికి గ్యాస్ బండి రావడం లేదని వచ్చిన బండిని అడిగితే మీ గ్యాస్ ఇంటి వద్ద డెలివరీ చేసినట్టు చూపిస్తుందని వారు చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. మాకు గ్యాస్ ఇవ్వనిదే మా బుక్ నంబర్ పై గ్యాస్ ఎవరు తీసుకున్నారు అర్థం కావడం లేదని రెవెన్యూ అధికారులే స్పందించి మాకు న్యాయం చేయాలని ఆయన కోరారు. గత మూడు వారాలుగా గ్యాస్ బండి వస్తుందని చూపెట్టుకొని రోజు 300 రూపాయలు కూలి డబ్బులు పోగొట్టుకొని కొంతమంది ఇంటి దగ్గరే గ్యాస్ కోసం ఎదురుచూపులు చూస్తున్నారని ఆయన తెలిపారు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో కొంతమంది ఉన్నారని, వారికి రావలసిన గ్యాస్ ను వారికి అందజేసి న్యాయం చేయాలని ఆ గ్రామ వినియోగదారుల తరపున కోరుతున్నామన్నారు.

**రెండు రోజులలో గ్యాస్ అందిస్తాం : డిటి సుధీర్**

లింగాల మండలంలోని అంబకపల్లె తదితర గ్రామాలకు రెండు రోజులలో గ్యాస్ ను అందిస్తాం అని ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ సుధీర్ అన్నారు. వినియోగదారులు అధికంగా బుక్ చేయడం వల్ల గ్యాస్ ప్రతి ఒక్కరికి అందజేయలేకపోతున్నారని, మండలంలోని అన్ని గ్రామాలకు గ్యాస్ సరఫరా చేస్తామని ఆయన తెలిపారు.

# అనారోగ్య బాధితులకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

## 11 మందికి చెక్కులు పంపిణీ చేసిన భూమిరెడ్డి ఉమాదేవి

ప్రజాభూమి,పులివెందుల




వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 11 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.12.85 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం ఆర్ఎఫ్) చెక్కులను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమా దేవి, మోపూరి దేవస్థానం చైర్మన్ ఓబుళరెడ్డి రమణా రెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఆమె నివాస ప్రాంగ ణంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భూమిరెడ్డి ఉమా దేవి మాట్లాడుతూ ఎవరికి ఏ కష్టం వచ్చినా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆమె అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు రాష్ట్రంలో సుమారు 1,36,240 మందికి 1241 కోట్ల మేర ఆర్థిక, వైద్య సాయం సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించినట్లు ఆమె తెలిపారు. పేద ప్రజల సంక్షేమం, ముఖ్యంగా ఆరోగ్య పరిరక్షణ విషయంలో సీఎం సహాయనిధి కష్టకాలంలో ఆదుకునే ఆపన్నహస్తమని ఆమె పేర్కొన్నారు.అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం గొప్ప భరోసానిచ్చే చర్యగా ఆమె అభివర్ణించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి అందేలా కృషి కొనసాగి స్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో అంకిరెడ్డి , ముచ్చుమర్రి మహేష్ , చలామరెడ్డి, మహేశ్వర్ రెడ్డి , లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పులివెందుల మున్సిపాలిటీలో త్రాగునీటి సమస్య తనత్తకుండా చూడండి

- పట్టణంలో వీధిలైట్ల సమస్యను పరిష్కరించండి
- ప్రభుత్వ గెజిట్ ప్రకారమే గేటు వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి
- గుత్తేదారుల వద్ద గెజిట్ ప్రకారం డబ్బులు వసూలు చేయాలి స్పెషల్ ఆఫీసర్ కు వినతి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడే గాని తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, పట్టణంలో వీధిలైట్ల సమస్యను తొలగించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం గేటు వసూలు చేసే విధంగా చూడాలని, మార్కెట్ వేలం పాడిన గుత్తేదారుల వద్ద నుండి గెజిట్ లో ఉన్న ప్రకారం డబ్బులు వసూలు చేసే విధంగా చర్యలు తీసుకో వాలని స్పెషల్ ఆఫీసర్, ఆర్డిఓ చిన్నయ్యకు ఆయన కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పస్తుతం వేసవికాలం కావడంతో పులివెందుల మున్సిపాలిటీలో ఎక్కడే గాని తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు.పులివెందుల మున్సిపాలిటీకి సంబంధించి 15ఫైనాన్స్ కింద మంజూరు అయిన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయనను కోరారు.మున్సిపాలిట నందు బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ కు సంబంధించి నియమ నిబంధనల ప్రకారము రుసుము వసూలుకు తమ సహకారాలు అందించాలని అన్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిజీ గేటు వసూలు చేసే గుత్తేదారులు గేజిట్లో నిర్ణయించిన మేరికే వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవా లని ఆయనను కోరారు. డిజిట్ ప్రకారము వేలం పాడిన గుత్తేదారులతో డబ్బులు వసూలు చేయాలన్నారు.

# వారాంతపు సంతకు బహిరంగ వేలం పాట

## - పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించబడే వారాంతపు సంత (2025--26 ఆర్థిక సంవత్సరం)కు సంబంధించి బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఏమిరెడ్డి నాగభూషణం రెడ్డి తెలిపారు. ఈ నెల 28వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వేలం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వేలంలో పాల్గొనదలచిన వారు రూ.40 లక్షల డిమాండ్ డ్రాఫ్ట్‌ను గ్రామపంచాయతీ కార్యదర్శి పేరిట తీసి, వేలం తేదీకి రెండు రోజుల ముందుగానే కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. గ్రామపంచాయతీ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, సంత నిర్వహణకు అవసరమైన సదుపాయాలను గుత్తేదారు స్వయంగా ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని పంచాయతీ తీర్మానంలో పేర్కొన్నట్లు నాగభూషణం రెడ్డి తెలిపారు.

# ట్రాఫిక్ నిభందనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

## - ఎస్సై. తిరుపాల్ నాయక్

ప్రజాభూమి, వేంపల్లె



వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిభందనలు తప్పనిసరి పాటించాలని, ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై.తిరుపాల్ నాయక్ హెచ్చరించారు. మంగళవారం సీఐ టి.నరసింహులు సూచనల మేరకు స్థానిక పట్టణంలోనీ నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై. తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు పైన ఎక్కడ పడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేయరాదని సూచించారు. ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో వాహన పత్రాలు, లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరి కలిగి ఉండాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. ట్రాఫిక్ నిభందనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్యం తో బాధపడుతున్న వైఎస్సార్సీపీ మహిళా కార్యకర్త ను పరామర్శించిన

## మునిసిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి


ప్రజాభూమి,పులివెందుల



స్థానిక భాకరాపురం జయమ్మ కాలనీ లో నివాసం ఉంటున్న వైఎస్సార్సీపీ మహిళా కార్యకర్త సుబ్బమ్మ గత కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈవిషయం తెలుసుకున్న మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, సుబ్బమ్మను చికిత్స నిమిత్తం స్థానిక గంగిరెడ్డి ఆసుపత్రికిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతున్న సుబ్బమ్మ ను మంగళవారం వైయస్ మనోహర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి లు ఆస్పత్రి చేరుకొని ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా అధైర్యపడవద్దని పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు .కార్యక్రమం లో మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, మాజీ కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గమ్మకు రజతాభరణాలు సమర్పించిన భక్తుడు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని సాయినగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గమ్మ దేవస్థానంలో దుర్గమ్మకు రజతాభరణాలు భక్తుడు సమర్పించారని ఆలయ వ్యవస్థాపకుడు రవికుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం వేంపల్లెకు చెందిన మురికూటి వెంకటసుబ్బారెడ్డి (డాలర్ సుబ్బారెడ్డి) శ్రీ దుర్గమ్మ తల్లికి రూ.1,30,000/-లు విలువ చేసే రజతాభరణాలను కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ వ్యవస్థాపకులకు అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఇందీవర శ్యామ్ దుశ్శాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వాదం చేశారు. అనంతరం ఆలయ వ్యవస్థాపకులు రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ దాతల సహకారం మరువలేనిది అన్నారు.

# నిందితుడికి శిక్ష పడినప్పుడే బాధితుడికి నిజమైన న్యాయం

## -- కోర్టు మానిటరింగ్ సిస్టమ్

## అప్లికేషన్‌పై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

మదనపల్లె, ప్రజాభూమి,



బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చడంలో కోర్టు కానిస్టేబుళ్లు వారధిలా పనిచేయాలని, సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేసి నిందితులకు శిక్ష పడేలా చూడటమే ప్రథమ కర్తవ్యమని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం చేశారు. మంగళవారం మదనపల్లె లోని జిల్లా పోలీస్ కార్యాలయంలో డీసీఆర్బీ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు మానిటరింగ్ సిస్టమ్ సిబ్బందితో ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనిచేసే కోర్టు కానిస్టేబుళ్లు ప్రతి కేసుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా హత్యలు, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే అఘాయిత్యాలు (పోక్సో), మత్తు పదార్థాల రవాణా (ఎన్.డి.పి.ఎస్) వంటి తీవ్రమైన కేసుల్లో నిందితులకు కోర్టు ద్వారా కఠిన శిక్షలు పడేలా పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. “నిందితుడికి శిక్ష పడినప్పుడే బాధితుడికి నిజమైన న్యాయం జరిగినట్లు” అని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. కోర్టు విచారణ సమయంలో సాక్షులు భయం లేకుండా వాంగ్మూలం ఇచ్చేలా వారికి రక్షణ కల్పించి, విచారణ సమయానికి వారిని తప్పనిసరిగా కోర్టులో హాజరుపరచాలని ఎస్పీ ఆదేశించారు. న్యాయస్థానాలు జారీ చేసే సమన్లు, బెయిలబుల్, నాన్-బెయిలబుల్ వారెంట్లు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న వారెంట్లను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి, ఆ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదించాలన్నారు. దేశంలో నూతనంగా అమల్లోకి వచ్చిన బి.ఎన్.ఎస్.ఎస్ చట్టాల పట్ల ప్రతి కానిస్టేబుల్ పూర్తి అవగాహన కలిగి ఉండాలని, కొత్త నిబంధనల ప్రకారం కోర్టు ప్రొసీడింగ్స్ జరిగేలా చూడాలని సూచించారు. కోర్టులలో ఛార్జ్ షీట్ దాఖలు చేసిన అనంతరం సంబంధిత కేసులలో సీసీ నంబర్లను తీసుకునేందుకు వేగంగా చర్యలు తీసుకోవాలని, కేసు వివరాలను విధిగా సీసీటీఎన్ఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. కోర్టు మానిటరింగ్ సిస్టమ్ అప్లికేషన్ వినియోగంపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కోర్టు కానిస్టేబుళ్లు తమ పరిధిలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో నిరంతరం వృత్తిపరమైన సత్సంబంధాలు కొనసాగిస్తూ, కేసుల పురోగతిని పర్యవేక్షించాలని దిశానిర్దేశం చేశారు. విధుల పట్ల నిబద్ధతతో పనిచేసే సిబ్బందికి తగిన గుర్తింపు ఉంటుందని, విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ ఏ. ఆదినారాయణ రెడ్డి, సీఎంఎస్ ఇన్‌స్పెక్టర్ కె. దస్తగిరి, పలువురు ఎస్ఐ లు, కోర్టు లైజనింగ్ అధికారులు, జిల్లా వ్యాప్తంగా ఉన్న కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు పుస్తకాలు పంపిణీ చేసిన నవకాంతి సొసైటీ

మచిలీపట్నం/ ప్రజాభూమి



సమాజ సేవలో ముందుండే నవ కాంతి సొసైటీ పేద విద్యార్థులకు సహాయం అందించే కార్యక్రమం మంగళవారం మచిలీపట్నం నోబుల్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. సొసైటీ సభ్యు లు ఆర్థికంగా వెనుకబడిన 50 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అలాగే 90 మంది ఎవిలిన్ ప్రాజెక్ట్ హాస్టల్ పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు, నోట్‌బుక్స్, స్టేషనరీ సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని, పేద విద్యార్థులు చదువులో ముందుకు రావడానికి తమవంతు సహాయం కొనసాగిస్తామన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు నవ కాంతి సొసైటీ సేవలను ప్రశంసించారు. సమాజంలో ఉన్న దాతలు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలకు సహకరించాలని పిలుపునిచ్చారు. లబ్ధి పొందిన విద్యార్థులు సొసైటీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ సహా యం తమకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లపై పోలీస్ శాఖ స్పెషల్ ఫోకస్

– ఐ జి పి అశోక్ కుమార్

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి



మచిలీపట్నంలో వివిధ పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన ఐజీపీ అశోక్ కుమార్ మీడియాతో మాట్లాడారు జిల్లాలో గంజాయి, క్రైమ్, మహిళలపై దాడుల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టామని వెల్లడించారు. ఎస్పీ పి. విద్యాసాగర్ నేతృత్వంలో గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం క్రైమ్ రేటు గణనీయంగా తగ్గిందని తెలిపారు. రౌడీషీటర్లపై స్పెషల్ నిఘా కొనసాగుతోందని స్పష్టం చేశారు. కఠిన చర్యలు తప్పవు అనిపదే పదే నేరాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ అమలు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఐజీపీ హెచ్చరించారు.ఈ తనిఖీల్లో ఐజీపీతో పాటు ఎస్పీ పి. విద్యాసాగర్ మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వేసవిలో దాహార్తికి చల్లని సేవ



– అర్చకుడు నాగసాయి ఆదర్శం

మచిలీపట్నం/ ప్రజాభూమి

మచిలీపట్నం రామనాయుడుపేటలో సామాజిక సేవలో అర్చకుడు వేమూరి వెంకట నాగ సాయి తనదైన ముద్ర వేస్తున్నారు. స్థానిక సిద్ది బుద్ధి మహా గణపతి స్వామి దేవస్థానం నందు వేసవి కాలాన్ని పురస్కరించుకొని ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు ఆలయ దగ్గర బాటసారులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తూ వారి దాహాన్ని తీర్చుతున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది బాటసారులకు ఉపశమనం కలుగుతుండగా, స్థానికంగా మంచి స్పందన లభిస్తోంది.అర్చకుడు నాగసాయి మాట్లాడుతూ, ఇది స్వామి వారి సేవగా భావించి నిర్వహిస్తున్న కార్యక్రమమని ఈ సందర్భంగా తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న డిప్యూటీ కలెక్టర్ ను సత్కరించిన కలెక్టర్

మచిలీపట్నం ప్రజా భూమి



జిల్లా బ్యూరో బాపట్ల జిల్లా రేపల్లె ఆర్డిఓ గా బదిలీపై వెళ్తున్న డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవిని మంగళవారం కలెక్టరేట్లోని బి జి ఆర్ ఎస్ మీటింగ్ హాల్లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ నవీన్, డిఆర్ఓ చంద్రశేఖర రావు తదితరులు ఘనంగా సత్కరించారు.

## ప్రజలను ఎలా సురక్షితంగా బయటకు తీసుకురావాలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు మాక్ డ్రిల్

ప్రజాభూమి నందిగామ :




నందిగామ పట్టణం ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు అత్యవసర విపత్తుల సమయంలో మాక్ డ్రిల్ ద్వారా నందిగామ సచివాలయల సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.NDRF టీం కమాండర్ ఇనిస్పెక్టర్ ప్రదీప్ కుమార్ నేతృత్వంలో హెడ్ కానిస్టేబుల్ కే వెంకటేశ్వర్లు వారి యొక్క బృందం ద్వారా వరదలు, భూకంపాలు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా స్పందించాలో ప్రజలను ఎలా రక్షించాలో, ప్రజల్ని సురక్షితంగా బయటకు ఎలా తీసుకురావాలో మాక్ డీల్ ద్వారా వ్యక్తపరిచారు.భూకంపం సంబంధించినప్పుడు ఎలాంటి జాగ్రత్త తీసుకోవాలి, వరదల సమయంలో సురక్షితంగా ఏ విధంగా బయటపడాలో,ప్రాథమిక చికిత్స గుండెపోటు సంభవించినప్పుడు ప్రాణాన్ని కాపాడుటకై అత్యవసర వైద్య నిమిత్తం CPR ఏ విధంగా చేయాలో ఒక ప్లాస్టిక్ బొమ్మ ద్వారా చూయించారు. ప్రమాదాలు సంభవించినప్పుడు మరి అత్యవసర పరిస్థితుల్లో తక్షణ ప్రథమ చికిత్స అందించడం గోల్డెన్ అవర్స్ లో ప్రాణాల్ని కాపాడడం తెలుసుకోవాలని తెలిపారు.దీని ద్వారా విపత్తులు, అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి మరింత మెరుగ్గా సిద్ధంగా ఉండేలా తెలుస్తుందని పేర్కొన్నారు.వరదలు సంభవించినప్పుడు ప్రజలు సురక్షితమైన ప్రాంతాలకు ఏ విధంగా వెళ్లాలో ఇంట్లో పనికిరాని వస్తువుల ద్వారా ఎలా మెరుగుపరచుకోవాలో ప్రమాదం సంభవించే ముందు ఆ వస్తువుల్ని ఎలా సిద్ధంగా ఉంచుకోవాలో తెలియపరిచారు.NDRF బృందం టీం కమాండర్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ కే. వెంకటేశ్వర్లు,వారి బృందంతోపాటుఈ కార్యక్రమంలో ఆర్డిఓ, ఎమ్మార్వో సురేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ లోవరాజు, ఎస్సై మహతి,నందిగామ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



# బందరు తీరానికి చారిత్రక పూర్వవైభవం





### సముద్ర కెరటాలపై కాంతి రేఖ 'మచిలీపట్నం లైట్ హౌస్'
### నాడు ప్రపంచ దేశాలకు ముఖద్వారం..
### నేడు పోర్టు నిర్మాణంతో నూతన శోభ
### మంగినపూడి తీరంలో పర్యాటక ఆకర్షణగా నిలుస్తున్న లైట్ హౌస్ మరియు రాడార్ వ్యవస్థ



మచిలీపట్నం ప్రజాభూమి రూరల్

బ్రిటిష్ వారి పరిపాలన కాలంలో ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు పొందిన మచిలీపట్నం (బందరు) పోర్టు, స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం కాలక్రమేణా తన ప్రభావాన్ని కోల్పోయింది. ఒకప్పుడు విదేశీ నౌకలతో కళకళలాడిన ఈ తీరం, ఎగుమతి దిగుమతులు నిలిచిపోవడంతో అభివృద్ధికి దూరమైంది. తరచూ సంభవించే తుఫానుల తాకిడి కూడా ఈ ప్రాంతం మసకబారడానికి కారణమైంది. అయితే, దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ ఇప్పుడు బందరు పోర్టు పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి. వచ్చే ఏడాది నాటికి ఇక్కడి నుండి భారీ ఓడల రాకపోకలు మొదలవుతాయని ఆశిస్తున్న తరుణంలో, తీర ప్రాంత రక్షణకు మరియు నావికులకు దిక్సూచిగా నిలుస్తున్న 'లైట్ హౌస్' ప్రాధాన్యత సంతరించుకుంది.

**మంగినపూడి లైట్ హౌస్:**

ప్రత్యేకతలుమచిలీపట్నం శివారులోని మంగినపూడి బీచ్ సమీపంలో నిర్మించిన ఈ లైట్ హౌస్, నావికులకు దారి చూపడమే కాకుండా పర్యాటకులకు సైతం అద్భుత అనుభూ తిని అందిస్తోంది.నిర్మాణ విశేషాలు: మచిలీపట్నం తీరంలో ఆధునిక లైట్ హౌస్ నిర్మాణాన్ని 1982-1984 ప్రాంతంలో చేపట్టారు. ఇది సుమారు 50 మీటర్ల ఎత్తుతో నిర్మించబడింది. అంతకు ముందు 19వ శతాబ్దంలోనే ఇక్కడ ప్రాచీన లైట్ హౌస్ ఉండేది, దాని స్థానంలో ఆధునిక సాంకేతికతతో ప్రస్తుత భవనాన్ని నిర్మించారు.

**కాంతి సామర్థ్యం:**

ఈ లైట్ హౌస్ నుండి వెలువడే శక్తివంతమైన కాంతి కిరణాలు సముద్రంలో సుమారు 20 నుండి 25 నాటికల్ మైళ్ల (దాదాపు 40 కిలోమీటర్లు) దూరం వరకు కనిపిస్తుంది. చీకటిలో ప్రయాణించే నౌకలకు తీరం ఎక్కడ ఉందో గుర్తించడానికి ఇది ప్రధాన ఆధారంగా నిలుస్తోంది.రాడార్ కేంద్రం: లైట్ హౌస్ పైభాగంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక రాడార్ కేంద్రం ద్వారా ఇండియన్ కోస్ట్ గార్డ్ సముద్రంలో ఓడల కదలికలను పరిశీలిస్తూ, తీర ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ, భారతదేశ తీర ప్రాంత భద్రతలో కీలక పాత్ర పోషిస్తుంది.

**పర్యాటకులకు కనువిందు:**

కేవలం సాంకేతిక అవసరాలకే కాకుండా, ఈ లైట్ హౌస్ ఒక పర్యాటక కేంద్రంగా కూడా విరాజిల్లుతోంది. లోపలికి వెళ్లి పైవరకు చేరుకోవడానికి పర్యాటక శాఖ కేవలం 10 రూపాయల నామమాత్రపు రుసుమును వసూలు చేస్తోంది.

**అద్భుత దృశ్యం:**

లైట్ హౌస్ పైభాగం నుండి చూస్తే ఒకవైపు అనంతమైన బంగాళాఖాతం, మరోవైపు పచ్చని పొలాలు, నిర్మాణంలో ఉన్న బందరు పోర్టు దృశ్యాలు పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి.

**అభివృద్ధి బాట:**

బందరు పోర్టు అందుబాటులోకి వస్తే, ఈ ప్రాంతం మళ్లీ ప్రపంచ వాణిజ్య పటంలో చేరడమే కాకుండా, లైట్ హౌస్ మరియు మంగినపూడి బీచ్ పర్యాటక పరంగా మరింత అభివృద్ధి చెందుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గత వైభవాన్ని స్మరించుకుంటూ, భవిష్యత్తు అభివృద్ధిని కాంక్షిస్తూ నిలబడిన ఈ లైట్ హౌస్, మచిలీపట్నం పునర్నిర్మాణానికి ఒక సాక్ష్యంగా నిలుస్తోంది.

## విజయవాడలో ఉగ్రలింకులు.. అదుపులో ముగ్గురు యువకులు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

విజయవాడలో ఉగ్రవాద కార్యకలాపాలతో సంబంధాలున్నాయనే అనుమానం తో ముగ్గురు యువకులను ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ (సీఐ) పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వించిపేటకు చెందిన ఇద్దరు 21 ఏళ్ల యువ కులతో పాటు భవానీపురానికి చెందిన 20 ఏళ్ల యువకుడిని అధికారులు రహస్యంగా విచారిస్తున్నారు.

దేశవ్యాప్తంగా ఉగ్రమూలాలపై కేంద్ర నిఘా వర్గాలు హెచ్చరికలు జారీ చేయడంతో రాష్ట్ర సీఐ సెల్ అధికారులు నిరంతర నిఘా చేపట్టారు.ఈ నిఘాలో భాగంగా సోషల్ మీడియా కార్యకలాపాలపై దృష్టి సారించిన అధికారులకు, ఈ ముగ్గురు యువకులు ఉగ్రవాద సంస్థలకు అనుకూలంగా పోస్టులు పెడుతున్నట్లు తెలిసింది. దీంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, వారి నివాసాల్లో సోదాలు నిర్వహించి ముగ్గురినీ అదుపులోకి తీసుకున్నారు.

వారి వద్ద నుంచి సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.పోలీసుల ప్రాథమిక విచారణలో ఈ యువకులు విదేశాల్లోని ఉగ్రవాద చర్యలకు ఆకర్షితులై సోషల్ మీడియాలో ఆకర్షణీయమైన పోస్టులు పెట్టినట్లు అంగీకరించినట్లు తెలిసింది. ప్రస్తుతం వీరిని రహస్య ప్రదేశంలో విచారిస్తున్నారు. వీరికి ఏ ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్నాయి? వీరిని ఎవరు ప్రోత్సహిస్తున్నారు? సోషల్ మీడియా ఖాతాల్లోని లింకులు ఎక్కడివి? అనే కోణాల్లో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన విజయవాడలో కలకలం రేపింది.

## ఇండిగో విమానంలో సాంకేతిక లోపం

విజయవాడ సెంట్రల్ ప్రజాభూమి ప్రతినిధి :

హైదరాబాద్ నుంచి గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన ఇండిగో ఫ్లైట్. ల్యాండింగ్ సమయంలో రన్‌వేపై సడన్‌గా ఆగిన ఇండిగో ఫ్లైట్. విమానంలో మంత్రి పయ్యావుల ఉన్నట్లు సమాచారం

## రెవిన్యూ క్లినిక్ అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి:

జిల్లాలో పెండింగ్లో ఉన్న 430 రెవెన్యూ క్లినిక్ అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ తో కలసి నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో రెవెన్యూ అధికారుల సమావేశం నిర్వహించి రెవెన్యూ క్లినిక్లు, కోర్టు కేసులు, మీకోసం... పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం, కుటుంబ ధ్రువీకరణ పత్రం, ఈ... కార్యాలయం, ముటేషన్లు, పట్టాదారు పాసుపుస్తకాలు, 22 ఏ భూములు, రీసర్వే, ఇళ్ల స్థలాలు, సీనియర్ సిటిజన్, ఎన్నికలు తదితర అంశాలపై మండలాల వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ క్లినిక్ల సందర్భంగా 804 దరఖాస్తులు అందాయని, వాటిలో ఇప్పటివరకు 106 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందన్నారు. మరో 61 దరఖాస్తులు అంగీకరించి తదనుగున ప్రక్రియలో ఉండగా 207 దర ఖాస ్తులు తిరస్కరించగా 430 దరఖాస్తులు ఇంకను పెండింగ్లో ఉన్నాయన్నారు. దరఖాస్తుల పరిష్కా రంలో ఎందుకంత ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నిస్తూ వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పరిష్కరించాలన్నారు.ఎఫ్ఎల్ ఆర్ , ఆర్ ఎస్ ఆర్ రికార్డులు పరిశీలిస్తే చాలా వరకు దరఖాస్తులు పరిష్కరించవచ్చని సూచించారు. మీకోసం అర్జీలు 13,360 అందగా అందులో 11,468 అర్జీలు పరిష్కరించాలని, అందులో 348 అర్జీలు గడువు దాటి ఉన్నాయన్నారు. ఇకనైనా అర్జీలను నిర్ణీత గడువులోగానే పరిష్కరించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 22- ఏ నిషేధిత భూముల పై అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని, జిల్లాలో ఇప్పటివరకు ఆ జాబితా నుండి తొలగించాలని 446 దరఖాస్తులు వచ్చా యని, అందులో అత్యధికంగా బాపులపాడు మండ లంలో ఉన్నాయని, వాటన్నిటిని పరిశీలించి సజావుగా పరిష్కరించాలన్నారు.రి సర్వే చేసే సమయంలో గతంలో ఏమైనా తప్పులు దొర్లి ఉంటే వాటిని సరిదిద్దాలని సూచించారు.

జిల్లా లో 573 రిట్ పిటిషన్లకు కౌంటర్లు ఇంకను వేయాల్సి ఉందని, ఇకపై ఎలాంటి ఆలస్యం, అశ్రద్ధ చేయకుండా కౌంటర్ అఫిడవిట్లు 10 రోజుల్లో తయారు చేసి కోర్టుకు సమర్పించాలన్నారు.కౌంటర్లు సకాలంలో వేయక తాను వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యే పరిస్థితి తీసుకురావద్దని, అలా చేస్తే సంబంధిత అధికారులపై తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కోర్టులో కేసులు అనుమతించక ముందే అందు కు సంబంధించి న వివరాలు అందజేస్తే తొలి దశలోనే అవి అను మతించబడవని ఆ విధంగా చొరవ చూపాల న్నారు. జిల్లాలో హిట్ రన్ 21 కేసులు ఇంకా పెండింగ్లో ఉన్నాయని వాటిని త్వరగా పరిష్కరించాలన్నారు.అలాగే పెండింగ్ లో ఉన్న సీనియర్ సిటిజన్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలన్నారు.ఓటర్ల జాబితా ప్రత్యేక తీవ్రతర సవరణ( ఎస్ఐఆర్) కార్యక్రమం లో భాగంగా 4.5 లక్షల ఓటర్లను మ్యాపింగ్ ఇంకా చేయవలసి ఉంద న్నారు. ఈ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన బిఎల్ఓ ల ద్వారా పూర్తి చేసేందుకు తగిన చ ర్యలు తీసుకోవాలన్నారు. సరిగా పనితీరు కనపరచని బిఎల్ఓ లను సస్పెండ్ చేయుటకు ప్రతిపాదనలు పంపించాలని సూచిం చారు. ఈ... కార్యాల యం ద్వారానే దస్త్రాలను సర్కులేట్ చేయాల న్నారు. కుటుంబ ధ్రువీకరణ పత్రం సున్నిత మైన ఆస్తికి సంబంధించిన అంశం అని జారీ చేసే సమయంలో చాలా జాగ్రత్తలు పాటించా లని లేకపోతే కోర్టుకు పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ మాట్లాడుతూ రీ సర్వేలో ఎఫ్ లైన్ ప్రక్రియ సరి గా పరిశీ లన చేయడం లేదని ఇకనైనా సరిగా గమనించి చేయాలన్నారు.అడంగల్ సరిదిద్దడంలో గాని, ముటేషన్లు చేయడంలో గాని ఎందు కు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నిం చారు రెవెన్యూ క్లినిక్లు ఏర్పాటు చేసిన ఉద్దేశం ప్రజలకు త్వరగా మేలు జరగాలని కానీ ఆ ప్రయోజనం నెరవేరడం లేదన్నారు.దీంతో ప్రజల సానుకూల దృక్పథం లో రెవెన్యూ శాఖకు 59% మాత్రమే ఉందన్నారు రెవెన్యూ అధికారులు ప్రజలకు బాధ్యతాయుతంగానూ జవాబుదారీతనంతోను ఉండాలని స్పష్టం చేశారు.అర్జీదారులు రికార్డుల సరిదిద్దుటకు, ముటేషన్కు దరఖాస్తులు పంపినప్పుడు చాలామంది నోటీసులు ఇవ్వకపోవడం సరి కాదన్నారు. కోర్టు ధిక్కరణ కేసులు 31 పెండింగ్లో ఉన్నాయని వాటికి సంబంధించి వెంటనే కౌంటర్లు దాఖలు చేయాలన్నారు. కోర్టు ఆదేశా లను విధిగా పాటించాలని లేకుంటే అఫీలుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.పట్టాదారు పాసుపు స్తకం పొందుట గురించి ప్రజల్లో సరైన అవగా హన కలిగించి పద్ధతి ప్రకారం అనుసరించాలన్నారు మీకోసం అర్జీలలో ఎక్కువగా నాగాయ లంక, గుడ్లవల్లేరు మండలాల్లో పెండింగ్ లో ఉన్నాయని, గడువు వచ్చేంతవరకు ఆగకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోనే పరిష్కరించాల న్నారు. అలాగే ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే అర్జీలను కూడా అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు. మ్యుటేషన్లు, ఎఫ్ లైన్ సర్వేలకు సంబంధించి ప్రజల నుండి వచ్చిన అభ్యర్థనలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. తాజా ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రస్తుతం 22- ఏ భూముల జాబితాలో ఉన్న ఏపీఐఐసీ స్థలాలను తొలగించాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీవోలు సాంబశివరావు, బాలసుబ్రమణ్యం, శ్రీదేవి, విజిలెన్స్ అధికారి పీజిఆర్ఎస్ నోడల్ అధికారి పోతురాజు, ప్రొబేషనరీ ఉప కలెక్టర్ నిఖిల శ్రీ, సర్వే భూ రికార్డుల ఏ డీ లక్ష్మణ్ బాబు, ఏపీఐఐసీ జెడ్.ఎమ్. బాబ్జి, పలువురు మండల తహసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, సర్వేయర్లు, డీటీలు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

- ప్రజలకు సకాలంలో గ్యాస్ సరఫరా చేయాలి.
- సిపిఎం ఆధ్వర్యంలో కట్టెల పొయ్యి కార్యక్రమం.




**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ సకాలంలో సరఫరా చేసే విషయంలో తగు చర్యలు తీసుకోవాలని, పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పంపన రవికుమార్ డిమాండ్ చేశారు ఏలూరులోని స్థానిక సుందరయ్య కాలనీలో ఆ పార్టీ శాఖ ఆధ్వర్యంలో సుందరయ్య గ్రంథాలయం వద్ద కట్టెల పొయ్యితో వంటచేసి నిరసన కార్యక్రమం శాఖ కార్యదర్శి కే నాగమణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పంపన రవి కుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన నేడు ప్రజలు గ్యాస్ విషయంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన విమర్శించారు. ఒకపక్క గ్యాస్ ధరలను పెంచడమే కాకుండా, గ్యాస్ బుక్ చేసిన సకాలంలో గ్యాస్ సరఫరా చేయడంలో విఫలమయ్యారని ఆయన అన్నారు. ప్రజలు గ్యాస్ పై వంటలు చేయడానికి అలవాటు పడిన ఈ తరుణంలో తిరిగి పూర్వకాలానికి తీసుకువెళ్లి కట్టెల పొయ్యి పై వంట చేసే పరిస్థితిని తీసుకువచ్చారని తెలిపారు. ఈ సంక్షేపంతో కేవలం గృహ వినియోగదారులే కాకుండా చిన్ని చిన్ని వ్యాపారస్తులు, రోడ్డు పక్కన హోటల్స్ పెట్టుకుని జీవనాన్ని గడుపుతున్నటువంటి వారు తమ జీవనోపాధిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఒకపక్క గ్యాస్ కి ఏ విధమైన ఇబ్బంది లేదని చెబుతున్న క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పరిస్థితులు లేవని ఆయన స్పష్టం చేశారు. గ్యాస్ బుక్ చేసిన దాదాపు 20 నుంచి 25 రోజులు వరకు గ్యాస్ రావడం లేదని అన్నారు. యుద్ధం వలన నష్టం తప్ప ప్రపంచానికి ఒరిగేది ఏమీ లేదని సిపిఎం పార్టీగా మేము ఏనాడో తెలిపామని ఆయన అన్నారు. మేధావులు, స్వచ్ఛంద సంస్థలు, శాంతి కాముకులు ఈ విషయాన్ని పదేపదే చెబుతున్న సామ్రాజ్యవాద యుద్ధం మాధులు ప్రపంచ శాంతిని దెబ్బ కొట్టి అమెరికా, ఇజ్రాయేల్ యుద్ధోన్మాదంతో ప్రజల ప్రాణాలతో పాటు, ఆర్థిక పరిస్థితులను కూడా దెబ్బతీస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా వెంటనే ఈ సంక్షోభం నుండి ప్రజలను గట్టి ఎక్కించేందుకు తగు చర్యలు యుద్ధ ప్రాతిపదికను తీసుకోవాలని, గ్యాస్ ధరలను తక్షణమే ఉపసమరించాలని, గ్యాస్ సరఫరాను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు ఎం ఇస్సాకు, చల్లా బుజ్జి, నరసింహ మూర్తి గారు, ఎడ్ల నాగేంద్ర గారు, కరిముల్లా, అప్పయమ్మ, గౌరీ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ వానపల్లి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీల అమలు

- చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్రాభివృద్ధి జరుగుతుంది.
- రూ.10కోట్లతో వానపల్లిలో 72 అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

రాష్ట్రంలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుందని, చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం కొత్తపేట మండలం వానపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. రూ.10 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు ఆర్డీఎస్ స్కీం ద్వారా వానపల్లి గ్రామానికి 24 గంటలు నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించే రూ.3కోట్ల 50 లక్షల రూపాయలతో పనులను ప్రారంభించమన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లి భీమారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో కొత్తపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లి మంగాదేవి తదితరులతో కల్సి ఆయన పాల్గొని ప్రసంగించారు. అభివృద్ధికి అంతం లేదని, ఎంత అభివృద్ధి సాధించినా ఇంకా చేయాల్సిన కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని ఎమ్మెల్యే బండారు అన్నారు. వానపల్లిలో రూ.8.32కోట్లతో 45పనులు, 27 పనులు రూ.1.73కోట్లతో పనులకు ప్రారంభోత్సవం చేయడం ఆనందంగా ఉందన్నారు. వానపల్లి పంచాయతీకి ఒకనాడు కారు కూడా రాలేని విధంగా రహదారులు అధ్వాన్నంగా ఉన్న పరిస్థితి నుంచి స్వర్ణ వానపల్లిగా తీర్చిదిద్దామన్నారు. నాడు స్వర్ణ వానపల్లి సభ కోసం వానపల్లికి ముఖ్యమంత్రి వస్తారని ప్రోగ్రాం ఫిక్స్ అయిందని, అయితే వాతావరణం అననుకూలంగా ఉండటంతో ప్రోగ్రాం జరుగుతుందో లేదో అనుకున్నామని,



అయితే ముఖ్యమంత్రి నేను వానపల్లి వస్తాను, ప్రజలను కల్సుకుంటానని ధృడ దీక్షతో వచ్చారని, ఇక్కడ జరిగిన సభలో పాల్గొన్నారని నాటి సంగతులు ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. వానపల్లి అభివృద్ధికి వరాలు ఇచ్చి గ్రామాభివృద్ధికి కృషిచేయాలని ఆదేశించారన్నారు. ఆయన ఆదేశాల మేరకు అనేక పనులు చేపట్టామన్నారు. ఇప్పుడు ప్రారంభోత్సవం చేసుకుంటున్నామన్నారు. వానపల్లిలో ముఖ్యమంత్రి చెప్పిన పనులు ఇంకా ఉన్నాయని, వాటిని త్వరలో పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రహదారుల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉండేదని, కూటమి ప్రభుత్వంలో రహదారుల అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టి అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యాయన్నారు. విద్యాశాఖామంత్రి నారాలోకేష్ ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. తల్లికి వందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి కిట్లు మొదలైన పథకాలతో పేద విద్యార్థుల భవిష్యత్తును బంగారు మయం చేస్తున్నారన్నారు. స్త్రీశక్తి పథకంతో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. టెంపుల్ టూరిజం అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. చక్కటి ప్రాజెక్టులు, ఐటీ పరిశ్రమలు వస్తే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. రాజధాని అమరావతి అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రలో అతిపెద్ద ఉక్కు కర్మాగారం

## రాష్ట్రానికి గర్వకారణం - ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ఏర్పాటు కానున్న ఆర్సెలార్ మిట్టల్-నిప్పాన్ స్టీల్ ఇండియా సమగ్ర ఉక్కు కర్మాగారం రాష్ట్ర అభివృద్ధికి మైలురాయిగా నిలవనుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. సోమవారం కేంద్ర మంత్రి కుమారస్వామి సమక్షంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కలిసి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం గర్వకారణమని అన్నారు. మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సుమారు రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో నిర్మించబడనున్న ఈ ప్రాజెక్ట్ దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్టులలో ఒకటిగా నిలుస్తుందని తెలిపారు. సంవత్సరానికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మాణం జరగనుందని, రెండు దశల్లో పనులు పూర్తి కానున్నాయని వివరించారు.



మొదటి దశలో 7.3 మిలియన్ టన్నులు, రెండో దశలో 10.5 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. 2030 జూన్ నాటికి తొలి బ్లాస్ట్ ఫర్నేస్, అదే ఏడాది డిసెంబర్ నాటికి రెండో బ్లాస్ట్ ఫర్నేస్ ప్రారంభమవుతాయని చెప్పారు. సుమారు 5,465 ఎకరాల్లో ఏర్పాటవుతున్న ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్ష, పరోక్షంగా లక్ష మందికి పైగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా యువతకు స్కిల్ డెవలప్మెంట్, టెక్నికల్ ట్రైనింగ్, అనుబంధ పరిశ్రమలలో దీర్ఘకాలిక అవకాశాలు ఏర్పడతాయని ఎమ్మెల్యే వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారదర్శక విధానాలు, వేగవంతమైన అనుమతులు, "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" వంటి అంశాలు పెట్టుబడులను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. ప్రత్యేకంగా మంత్రి నారా లోకేష్ కృషిని ప్రశంసిస్తూ, పెట్టుబడిదారులతో సమన్వయం, తక్షణ నిర్ణయాలు, వేగవంతమైన క్లియరెన్సుల ద్వారా ఈ ప్రాజెక్ట్ రాష్ట్రానికి రావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ ప్రాజెక్ట్ రాకతో ఉత్తరాంధ్ర ప్రాంతం పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని, రహదారి, రైల్వే, పోర్ట్ కనెక్టివిటీ మెరుగుపడి లాజిస్టిక్స్ రంగం బలోపేతం అవుతుందని తెలిపారు. ఎంఎస్ఎంఈలు, చిన్న పరిశ్రమలు అభివృద్ధి చెందడంతో స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఈ ప్రాజెక్టుపై హర్షం వ్యక్తం చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. విశాఖపట్నాన్ని ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దడంలో ఈ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ముదునూరి వెంకటరాజు, కాయల జగన్నాధం, కంఠంశెట్టి శ్రీను, కొనంపూడి రామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

# సోనాక్షి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం,అయినాపురం గ్రామం, కోమటిచెరువు నెల క్రితం గుత్తాల సోనాక్షి (తల్లిదండ్రులు రాంబాబు, రమ్య) అనే నాలుగు సంవత్సరాల పాప ప్రమాదవశాత్తు ఆడుకుంటూ పొయ్యిలో పడి ముఖం మొత్తం కాలిపోయి చికిత్స నిమిత్తం ఆర్థిక భారం ఎక్కువగా ఉన్నందువలన వీళ్ళ కష్టాలు సాధనాల ఆనంద్ ద్వారా తెలుసుకున్న సూరపురెడ్డి సురేష్,,వానపల్లిపాలెం గ్రామ యువత సహకారంతో 40 వేలు అయినాపురం గ్రామ యువత సహకారంతో20, వేలు జనసేన నాయకులు గుద్దటి జమీ మరియు గోదసి పుండరీష్ సహకారంతో 5 వేలు మొత్తంగా 65 వేల రూపాయలు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు చేతుల మీదుగా ఇవ్వటం జరిగింది. దీనికి గాను పాప తల్లిదండ్రులు దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు వ తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే మరియు ఇతర నాయకులు భవిష్యత్తులో పాపకి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి, కూటమి ప్రభుత్వ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి

**ప్రజా భూమి ప్రతినిధి-చింతూరు.**

ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఖుఫీ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చింతూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఒక రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమానికి యూటీయఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి.కిష్టయ్య అధ్యక్షతన వహించారు.. రణ భేరి 3.గా రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి యూటీయఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి. కృష్ణయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వకాలంలో 11వ పిఆర్ సి అమలు తోబాటు, ఆర్థిక ప్రయోజనాలు అందించడంలో వ్యవహరించిన తీరు వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆర్థికంగా తీవ్రంగా నష్టాలకు గురి కావలిసిన వచ్చిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మారితే మా కష్టాలు తొలగుతాయని, కొత్త ప్రభుత్వం మాకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆశించి,నమ్మరాని తెలిపారు. ఉద్యోగులకు 12వ పి ఆర్ సి 01.07.2023 నుండి అమలు కావలసి ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినా ఇంత వరకు 12వ పి ఆర్ సి కమిటీకి చైర్మన్ ని నియమించలేదని వాపోయారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ ని రద్దు చేయాలనీ, 29% ఇంటిరిమ్ రిలీఫ్ ఫండ్ ఇవ్వాలని, హెల్త్ కార్డ్సు ఇవ్వాలని, బకాయి పడ్డ డీ. ఏ లు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.. ఉపాధ్యాయుల రణ భేరి 3.గా ఒక్క రోజు రిలే నిరాహార దీక్ష కు వైఎస్ఆర్ సీపీ నాయకులు, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు చిచ్చడి. మురళి, ఎం. పి. పి ఎస్



అమల, చట్టి, చిడుమూరు పంచాయతీ సర్పంచ్ లు, ఎస్. ఎఫ్. ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కూమర్, సీఐటీయు మండల కార్యదర్శి పి. లక్ష్మణ్ లు వారి సంపూర్ణ మద్దతు తెలిపారు. చింతూరు తహసీల్దార్ గారికి మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ ఒక రోజు జరిగిన నిరాహార దీక్షలో నాలుగు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. కన్నారావు, కె. శ్రీనివాస్, బి. ముత్తయ్య, సోమరాజు, జగదీష్, యన్. రామకృష్ణ, జిల్లా సహాధ్యక్షులు యస్. నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శి యు. వెంకటనారాయణ, వాసు, ప్రసాద్, ప్రభాకర్, బ్రాహ్మయ్య, లలిత, తులసి, గంగాదేవి, బాబు, రాజేంద్ర ప్రసాద్, సుజాత, సత్య, ప్రమీల, ధనలక్ష్మి, భీమయ్య, వివేక్, అరుణ్, చందుశ్రీనివాస్, గౌతమీ, రాంప్రసాద్, వీర్రాజు, పాపారావు, లచ్చి రెడ్డి, మహాతి, శాంతి కుమారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి జిపిడిపి ప్రణాళిక కీలకం

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక (జిపిడిపి) కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఎంపీడీవో బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, ప్రాధాన్యతల ఆధారంగా అభివృద్ధి పనులు చేపట్టడం జిపిడిపి ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ సభల ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించి, తాగు నీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, ఆరోగ్యం వంటి కీలక రంగాల్లో ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికలు రూపొందించడం వల్ల పారదర్శకత, బాధ్యత పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. గ్రామ స్థాయి సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు ఈ ప్రణాళిక ఉపయోగపడుతుందని వివరించారు. ఈ సమావేశంలో మండల పరిషత్




అధ్యక్షులు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వి.ఓ.ఏలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల భాగస్వామ్యం సమాజ బాధ్యత

-బడుగు మహిమరావు




**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

రావులపాలెం మండలంలోని పారా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో "నా భాగస్వామ్యం నా హక్కు" అనే నినాదంతో దివ్యాంగుల అవగాహన సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి పారా సిబిఆర్ కోఆర్డినేటర్ బడుగు మహిమరావు అధ్యక్షత వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి దివ్యాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సోమవారం నిర్వహించిన రావులపాలెం మండల పరిషత్ జనరల్ బాడీ సమావేశంలో ఈ కార్యక్రమం గురించి ప్రజాప్రతినిధులు, ఎంపీడీవోకు తెలియజేయగా వారు సహకారం అందిస్తామని హామీ ఇచ్చిన విషయం నిర్వాహకులు తెలిపారు. సమావేశంలో బడుగు మహిమరావు మాటాడుతూ, దివ్యాంగుల భాగస్వామ్యం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం, ప్రజలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో న్యూట్రిషన్, ఆరోగ్యం, కమిటీలలో దివ్యాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రిసోర్స్ పర్సన్, ల్యాంప్ అడ్వకేసి కోఆర్డినేటర్ బడుగు సుబ్బాయమ్మ 2016 దివ్యాంగుల హక్కుల చట్టం గురించి వివరించి, విద్య, ఆరోగ్యం, ఉపాధి, సామాజిక భద్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సమస్యలు ఎదురైనప్పుడు ఎక్కడ ఎలా పరిష్కారం పొందాలో కూడా వివరించారు. పారా డైరెక్టర్ థామస్ పల్లితనం కమిటీలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) ఏపీఓ కవిత మాట్లాడుతూ, దివ్యాంగులకు లభించే ఉపాధి అవకాశాలు, జాబ్ కార్డు పొందే విధానం వివరించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రత్యేక అజెండాగా దివ్యాంగుల ఉపాధిపై దృష్టి సారించి వారికి పనులు కల్పించడంలో నిర్లక్ష్యం వహించవద్దని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పారా సంస్థ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ సింహరాయులు, డీబీటెట్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల ఉచిత గ్యాస్ పంపిణీ ప్రారంభించిన జమాల్ ఖాన్.



**ప్రజా భూమి ప్రతినిధి-చింతూరు.**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉజ్వల ఉచిత గ్యాస్ పథకాన్ని మంగళవారం చింతూరు మండల టిడిపి అధ్యక్షులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ ప్రారంభించారు. మహిళల వెసులుబాటు కొరకు గృహిణులు ఎదుర్కొంటున్న వంట సమస్యలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఉజ్వల ఉచిత గ్యాస్ పథకాన్ని మహిళలకు అందుబాటులో తీసుకురావడం ఎంతో హర్షించదగిన విషయమని తెలిపారు. భారత్ గ్యాస్ పేరుతో ప్రారంభమైన ఉచిత ఉజ్వల గ్యాస్ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని దేశంలో చమురు ,గ్యాస్ కొరతలు ఉన్నప్పటికీ అనుకున్న విధంగా మహిళలకు ఉచిత గ్యాస్ అందుబాటులో తేవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పి. సాల్మన్ రాజు, నాయకులు ఎండి రియాజ్, పంచాయతీ కార్యదర్శి గుంపెనపల్లి మోహన్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-కాజులూరం ఎంపీడీవో రాంబాబు.



**ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు**

విద్య వైద్య సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే మౌలిక వసతులు కల్పనలో ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం గ్రామ పంచాయతీల డెవలప్మెంట్ ప్లాన్ ప్రత్యేక శిక్షణా కార్యక్రమం కాజులూరు మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్ నందు నిర్వహించారు మండల అభివృద్ధి అధికారి జె. రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షురాలు మాత భారతి, జెడ్.పి.టి.సి వనుం వెంకట సుబ్బారావు, మండల స్థాయి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు, మండల స్థాయి అధికారులు, పంచాయతి కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ లు, వెలుగు సిబ్బంది తో మండల పరిధిలో గల గ్రామాలపై అభివృద్ధిపై తదితర అంశాలు చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి విద్య, వైద్యం, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ముఖ్యంగా గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని వీటికోసం ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని అన్నారు . అనంతరం గ్రామపంచాయతి సర్పంచ్ లకు త్వరలో పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో మండల పరిధిలో గల సర్పంచులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు . దీంతో ఆయా అధికారుల సమక్షంలో గత ఐదు సంవత్సరాల పాటు తమ పదవి కాలంలో సహకరించిన అధికారులకు ప్రజలకు, ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజాభూమి

జనరల్ 14

బుధవారం 25, మార్చి 2026

## ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా




ప్రజాభూమి ప్రతినిధి–కుకునూరు

సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కుకునూరు మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట మంగళవారం కుక్కునూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కుక్కునూరు సిపిఐ కార్యదర్శి కొన్నే లక్ష్మయ్య ,ఏపీ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరక శ్యామల మాట్లాడుతు ప్రజా సమస్యలు పరిష్కరించాలని పెంచిన గ్యాస్ ధర తగ్గించాలని డిమాండ్ చేశారు. కుక్కునూరు మండలాన్ని ప్రాతిపదికన యూనిట్గా పరిగణించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. కుక్కునూరు మండలంలో ఇసుక ర్యాంపుల అక్రమాలపై రెవెన్యూ ,పోలీస్ అధికారులు ఉక్కు పాదం మోపాలని తెలంగాణకు అక్రమ రవాణా జరగకుండా అడ్డుకట్ట వేయాలని తెలిపారు .కాగా రాంపుల్లో లోడ్ చేసే యంత్రాలను తొలగించి గిరిజన ,గిరిజనేతర్లకు ఉపాధి అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు .గిరిజన గ్రామాల్లో తిష్ట వేసిన సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సోడే నాగేష్, రమేష్, ఉంగ, ఇరవయ్య ,సోము, భీమ, మడకం దేవి తదితరులు పాల్గొన్నారు.

## నీటి నాణ్యతపై కఠిన పర్యవేక్షణకు ఆదేశాలు

–జల మహోత్సవం సందర్భంగా అధికారుల దిశానిర్దేశం

ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి




ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల కార్యాలయంలో నిర్వహించిన జల మహోత్సవం కార్యక్రమంలో చిట్టిబాబు (డీఈఈ, ఆర్డబ్ల్యూఎస్ ఓ ఎస్), ఆగిరిపల్లి ఎంపీడీవో అబ్దుల్ సలాం, అయ్యప్ప స్వామి (ఏఈ, ఆర్డబ్ల్యూఎస్) పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటికి సరఫరా చేసే తాగునీటి శుభ్రత, నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజూ సమీప ప్రభు త్వ కళాశాలలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో ఫీల్డ్ టెస్ట్ కిట్లతో నీటి నమూనాలను పరీక్షించాలని సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సూచించడంతో పాటు, మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న చేతిపంపులు, పంచాయతీ మోటార్లను ఎలాంటి లోపాలు లేకుండా సక్రమంగా నిర్వహించి నిరంతరం పని చేసేలా జాగ్రత్తలు తీసుకోవాలని కూడా ఆదేశించారు. ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, నీటి నాణ్యతలో లోపాలు గుర్తించిన వెంటనే చర్యలు తీసుకోవాలని, అలాగే నీటి సంరక్షణపై గ్రామస్థుల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారు.

### శారదా కాలేజీ ప్రాంగణంలో మెగా జాబ్ మేళా

నూజివీడు



ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలోని శారదా కాలేజీ ప్రాంగణంలో బుధవారం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించబడనుంది. ఈ జాబ్ మేళాలో సుమారు 11 బహుళజాతి సంస్థలు పాల్గొని దాదాపు వెయ్యి మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు మంత్రి సారథి కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

### లక్ష్మీపురం, ముకునూరు గ్రామాల్లో రైతన్న మీకోసం ... అన్నదాత సుఖీభవ



ప్రజా భూమి ప్రతినిధి–చింతూరు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు. నారా చంద్రబాబునాయుడు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శినారా లోకేష్ బాబు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ సూచనల మేరకు రైతన్న మీకోసం కార్యక్రమం లక్ష్మీపురం, ముకునూరు గ్రామంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. రైతులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చింతూరు మండల తెలుగు దేశం అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ వివరించడం జరిగింది. అనంతరం డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు. ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన రైతన్న మీకోసం, అన్నదాత సుఖీభవ కార్యక్రమం లో భాగంగా సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మల్లెల్లి వెంకటేశ్వరరావు. వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పసుపులేటి సాల్మన్ రాజు, క్లస్టర్ ఇంచార్జి ఓబిళ్ళనేని నరసింహారావు చౌదరి ఎండి రియాజ్ సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

### వైయస్ జగన్ తో అమలాపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్

–డాక్టర్ పినిపే శ్రీకాంత్ భేటీ

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం



తాడేపల్లిలోని నివాసంలో మంగళవారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని అమలాపురం నియోజకవర్గ కో–ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. అమలాపురం నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలు మరియు క్షేత్రస్థాయిలో పార్టీ స్థితిగతులపై జగన్‌కి శ్రీకాంత్ వివరించి అనంతరం పార్టీ అధిష్టానం అప్పగించిన బాధ్యత మేరకు, నియోజకవర్గంలోని అన్ని కమిటీల డిజిటలైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశామని ఈ సందర్భంగా తెలియజేశారు.రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై పార్టీ అధ్యక్షుల నుంచి దిశానిర్దేశం పొందారు.అనంతరం వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అమలాపురం నియోజకవర్గం కో–ఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్ సమక్షంలో అమలాపురం పట్టణం కౌన్సిలర్స్ ను కలవడం జరుగుతుంది అని తెలిపారు.

## లైంగిక వేధింపులపై చట్టపరమైన అంశాలుపై శిక్షణ

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం



రామచంద్రపురం పట్టణంలో స్త్రీ శక్తి భవన్ నందు రామచంద్రపురం మండలస్థాయి మహిళ పోలీసులకు, అంగన్వాడి టీచర్లు ,ఏఎన్ఎం లకు పిల్లల పై జరుగుతున్న లైంగిక వేధింపులు, మానసిక ఆరోగ్యం చట్టపరమైన అంశాలను పరిచయం చేయడం వంటి అంశాలపై సామర్థ్య నిర్మాణ శిక్షణ కార్యక్రమం జిల్లా మానసిక ఆరోగ్య కౌన్సిలర్ ఎస్ అనూష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈమధ్యకాలంలో పిల్లలపై వేధింపులు, ఆకృత్యాలు , వింటూ చూస్తున్నామని, 18 సంవత్సరాలు కంటే తక్కువ ఉన్న బాలిక లేదా బాలుడులను లైంగిక గా వేధించరాదని పేర్కొన్నారు. బాల్యమంతా సంతోషంతో వారు గడపాలి కానీ కొంతమంది వారిని లైంగికంగా వేధిస్తున్నారని అన్నారు. వ్యక్తుల లైంగిక ప్రేరణకు పిల్లలను ఉపయోగించడం నేరమని, లైంగిక నేరముల నుండి పిల్లలను రక్షించడానికి ఫోక్సో చట్టం రక్షణ కల్పిస్తుందని అన్నారు. మీ మీ పరిధిలో ఉండే పిల్లలకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ గురించి వివరించి చెప్పాలని, బ్యాడ్ గా ఎవరన్నా టచ్ చేస్తే వెంటనే తల్లిదండ్రులకు లేదా టీచర్స్ కి చెప్పాలని వాళ్ళకి తెలియజేయాలన్నారు. పిల్లలందరూ మానసికంగా ఆరోగ్యంగా ఉండేటట్లు వారికి పర్సనల్ కౌన్సిలింగ్ ఇవ్వాలని తెలిపారు. డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు మాట్లాడుతూ పిల్లలలో వేధింపులు నాలుగు రకాలుగా జరుగుతూ ఉంటాయి అని అవి శారీరిక వేధింపులు, మానసిక వేధింపులు, లైంగిక వేధింపులు, నిర్లక్ష్యం వంటివి జరుగుతూ ఉంటాయని పిల్లలను గట్టిగా తిట్టడం, భయపెట్టడం, తక్కువగా చేసి మాట్లాడడం చేయరాదని తెలిపారు. ఆహారము, ఆరోగ్యము, విద్య వంటి కనీస అవసరములు అందాలని , బాల్యవివాహాలు జరగకుండా చూడాలని తెలిపారు. బాల్యంలో గర్భిణీ రావడం వలన ఆరోగ్యపరమైన సమస్యలు వస్తున్నాయని తెలిపారు. హెల్త్ అసిస్టెంట్ ప్రకాష్, రామచంద్రపురం మండల మహిళా పోలీసులు, అంగన్వాడి టీచర్లు తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ వినతులు సకాలంలో పరిష్కారం!

వినతులు స్వీకరించిన మంత్రి వాసంశెట్టి సుభాష్.





ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను నేరుగా మంత్రికి తెలియజేశారు. ఇళ్ల స్థలాలు, వృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగ పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు కోరుతూ మొత్తం 168 అర్జీలు అందాయని మంగళవారం మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రతి వినతిపత్రాన్ని శ్రద్ధగా స్వీకరించిన మంత్రి, సమస్యలను అర్థం చేసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యలపై పరిష్కారం దిశగా వేగంగా ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండటం తన ప్రాథమిక బాధ్యత అని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను దగ్గరగా తెలుసుకోవడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజలకు నమ్మకాన్ని కలిగించే వేదికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, కూటమి పార్టీ నాయకులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ వాడపల్లి వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలు

- భక్తుల సౌకర్యాలే ప్రథమ కర్తవ్యంగా చర్యలు.
- స్వామివారి దివ్య కళ్యాణోత్సవ కరపత్రాల ఆవిష్కరణ, సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవ ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ఉత్సవ కమిటీ సమీక్షా సమావేశంలో ఆయన ఆలయ పాలక మండలి చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర రావు పాలకమండలి సభ్యులు, వివిధ శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ స్వామివారి కళ్యాణోత్సవములు ఈనెల 28వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు ధ్వజారోహణంతో ప్రారంభమవుతాయని తెలిపారు. ఏప్రిల్ మూడో తేదీ వరకు ఏడు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరుగుతాయని వెల్లడించారు. భక్తుల సౌకర్యాలే ప్రథమ కర్తవ్యంగా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని భారీ స్థాయిలో కళ్యాణోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులకు ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా, ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేసామన్నారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, హెల్త్, ఫైర్, హెడ్ వర్క్స్ తదితర శాఖల అధికారులు ఈ క్రతువులో నిమగ్నులవుతారని తెలిపారు. ఇప్పటికే ఏడు వారాల వెంకన్న, ఏడు శనివారాలు, ఏడు ప్రదక్షిణలు, ఏడేడు జన్మల పుణ్యఫలంగా స్వామివారి ఘనకీర్తి ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తుందన్నారు. ఈ వైభవాన్ని ఇంకా ఇనుమడింప చేయడం కోసం అందరం బాధ్యతగా వ్యవహరిస్తున్నామన్నారు. మన స్వామి వారు, మన వాడపల్లి, మన స్వామివారి కల్యాణోత్సవం అనే భావనతో అందరూ కలిసి ఈ కళ్యాణోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కూనవరం గ్రామం టీబీ ముక్త అవార్డు కు ఎంపిక

ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం



ఉప్పలగుప్తం మండలం కూనవరం గ్రామానికి టీ బి ముక్త పంచాయితీ" అవార్డు – సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి సత్యనారాయణ ఆధ్వర్యంలో విశిష్ట విజయం.ఉప్పలగుప్తం మండలం. కూనవరం మంగళవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ఉప్పల గుప్తం మండలం కూనవరం గ్రామానికి టీబీ ముక్త పంచాయితీ అవార్డు లభించడం గ్రామానికి గర్వకారణ మూగా నిలిచింది అమలాపురం గోదావరి భవన్ లో జాయింట్ కలెక్టర్ నిశాంతి ఆధ్వ ర్యంలో నిర్వహించిన టీబీ ముక్తభారత్ అభియాన్ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి. ( డీఎం అండ్ హెచ్ ఓ) దుర్గారావు దొర చేతులు మీదుగా గ్రామ సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి సత్యనారాయణ ఈ అవార్డును స్వీక రించారు. గ్రామంలో క్షయ వ్యాధి నిర్మూల నకు సంబంధించి సర్పంచ్ మార్గదర్శక త్వంలో పలుఅవగాహన కార్యక్రమాలు ఆరోగ్య శిబిరాలు ప్రజల్లో జాగృతి కల్పించడం వంటి చర్యలు విజయవంతంగా అమలుపరచటంతో ఈ గౌరవం దక్కిందని అన్నారు. ,ఈ సందర్భంగా హెల్త్ ఏ యన్ యం. అప్ప ఎం యల్ హెచ్ పి నరసింహ మరియు జ్యోతి హెల్త్ సిబ్బంది ని సర్పంచ్ ఈశ్వరి సత్యనారాయణ అభినందించారు.

## పర్యాటక రంగం రాష్ట్ర ఆర్థిక ప్రగతికి గ్రోత్ ఇంజిన్

- మంత్రి కందుల దుర్గేష్
- బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో సమీక్షా సమావేశం నేపథ్యంలో సచివాలయంలో పర్యాటక శాఖపై మంత్రి దుర్గేష్ ముందస్తు సమీక్ష
- మంత్రి కందుల దుర్గేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మెసర్స్ మోడర్న్ మస్త్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు
- విశాఖలో రూ. 100 కోట్లతో అత్యాధునిక అమ్యూజ్‌మెంట్ పార్క్ – రిసార్ట్ ఏర్పాటుకు చర్యలు..ఇప్పటికే సైట్ సందర్శన.. పర్యాటక శాఖ అధికారుల స్పందనపై సంతృప్తి వ్యక్తం చేసిన ప్రతినిధులు

ప్రజా భూమి ప్రతినిధి-అమరావతి



రాష్ట్ర పర్యాటక రంగం ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి కీలకమైన 'గ్రోత్ ఇంజిన్'గా మారుతోందని, ఈ రంగంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించనున్న సమీక్షా సమావేశం నేపథ్యంలో మంగళవారం వెలగపూడి సచివాలయంలో మంత్రి దుర్గేష్ తన ఛాంబర్ లో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా రాబోయే 15 ఏళ్లకు ఏపీటీడీసీ ఆర్థిక ప్రణాళికపై సుదీర్ఘంగా చర్చించారు. గతంలో సీఎంతో జరిగిన మీటింగ్ వివరాలు, దిశానిర్దేశం చేసిన అంశాలు, నూతన పెట్టుబడులు, హోటల్స్, హాస్పిటాలిటీ, ఎస్ఐపీబీ లో ఆమోదం పొందిన ప్రాజెక్టు వివరాలు, హోమ్‌స్టేల పురోగతి, కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన ప్రాజెక్టుల పురోగతి, పర్యాటక ప్రాంతాలకు కల్పిస్తున్న ప్రచారంపై చర్చించారు. గోదావరి పుష్కరాల లోపే 'అఖండ గోదావరి' ప్రాజెక్టును పూర్తి చేయాలని మంత్రి దుర్గేష్ అధికారులను ఆదేశించారు.పర్యాటకుల సంఖ్యను పెంచేలా వినూత్న నిర్ణయాలు తీసుకోవాలని, బాధ్యతాయుత పర్యాటకానికి పెద్దపీట వేయాలని, క్రియేటివ్ ఎకానమీ డెవలప్ మెంట్ దిశగా చర్యలుండాలని అధికారులకు మంత్రి దుర్గేష్ దిశానిర్దేశం చేశారు.సమీక్షా సమావేశానికి ముందు ఇటీవల ముంబయిలో జరిగిన ఐ ఏ ఏ పి ఐ (ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్) ఎక్స్‌పో–2026 వేదికగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, మెసర్స్ మోడర్న్ మస్త్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిన నేపథ్యంలో సంబంధిత ప్రతినిధులు రామ్ ప్రకాష్ మహేశ్వరి, అంకుర్ మహేశ్వరిలు మంత్రి దుర్గేష్ ను ఛాంబర్ లో కలిశారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ అధికారులతో కలిసి విశాఖ వీఎంఆర్డీఏ పరిధిలో దాదాపు రూ.100 కోట్లతో ఏర్పాటు చేయబోయే అత్యాధునిక అమ్యూజ్‌మెంట్ పార్క్ మరియు రిసార్ట్ కు అనువైన స్థలాలు గుర్తించామని మంత్రికి వారు వివరించారు. అనతి కాలం లోనే తమకు పర్యాటక శాఖ అధికారులు అందించిన మార్గదర్శకత్వంపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించారని, త్వరితగతిన అను మతులు మంజూరు చేసేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధమని మంత్రి దుర్గేష్ కు వారి భరోసానిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047'లో భాగంగా వినోద రంగాన్ని రాష్ట్ర పర్యాటక వృద్ధికి ప్రధాన చిహ్నంగా మలిచే లక్ష్యంతో తాము పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, పర్యాటక శాఖ ఈడీలు పద్మావతి, శేషగిరిరావు, ఏపీటీడీసీ డిప్యూటీ సీఈవో శ్రీనివాస్, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పద్మా రాణి సీలా, ఇన్వెస్ట్‌మెంట్స్ హెడ్ సత్యప్రభ, పర్యాటక శాఖ అధికారులు లెజ్యాతి, నాంచారయ్య, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి నందు మెడికల్ విద్యార్థులతో ర్యాలీ.

-టిబి వ్యాధిపై అవగాహన జాగ్రత్తలు.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

ప్రపంచ టి.బి దినోత్సవ సందర్భంగా రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా:ప్రవీణ్ , ఆర్ ఎం ఓ డా: చక్రధర్ ,పి.పి యూనిట్ సం యుక్త ఆధ్వర్యంలో మెడికల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా టీబి ఎలా వస్తుంది , ఎలా రాదు ,వస్తే ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి, తదితర అంశాలపై జాగ్రత్తలు, అవగాహన,స్లోగన్స్ తో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో పి పి యూనిట్ హెచ్. వి. బేబీ రాణి , మెడికల్ నర్సింగ్ సూపరింటెండెంట్ జయప్రద , హెడ్ నర్స్ లీలా,నళిని ,సుఖ వ్యాధుల కౌన్సిలర్ నాగు, హెచ్ ఐ వి డిపార్ట్మెంట్ కౌన్సిలర్ శిరీష్ , అం జలి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నార్ఐ ఇన్స్టిట్యూట్‌కు విశ్వవిద్యాలయ హోదా

సీఎం చేతుల మీదగా ఆజ్ఞాపత్రం స్వీకరణ



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలంలోని డాక్టర్ ఆర్.వి.ఆర్. ఎన్.ఆర్.ఐ. ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి డీమ్డ్ టు బి యూనివర్సిటీ హోదా లభించిన సందర్భంగా, ఎన్ఆర్ఐ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రావి వెంకట్రావు ముఖ్యమంత్రి చేతుల మీదగా ఆజ్ఞాపత్రాన్ని స్వీకరించారు. ఈ హోదా రావడం ద్వారా ఉన్నత విద్యా అవకాశాలు మరింత విస్తరించడంతో పాటు ప్రాంతీయ విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందుబాటులోకి రానుంది. పరిశోధన, నవీన ఆవిష్కరణలకు ఈ సంస్థ మరింత ప్రోత్సాహం అందించే దిశగా ముందుకు సాగనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ పరిణామంపై ఆగిరిపల్లి మండలంలోని పాటు సమీప గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### వాడపల్లి దివ్య కళ్యాణోత్సవ కరపత్రాల ఆవిష్కరణ



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి వార్షిక దివ్య కళ్యాణోత్సవాల సందర్భంగా కరపత్రాలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వామివారి కళ్యాణోత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తాయని, భారీ స్థాయిలో నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.